అడవిపై హక్కు ఆదివాసీలదే

- కేంద్ర చట్ట సవరణను వ్యతిరేకించండి
- వి శ్రీనివాసరావు పిలుపు

లోపలి పేజీలో..

PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 10 | విజయవాడ, గురువారం 10 ఆగస్టు 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 10 August 2023 | Rs

సామూహిక అత్యాచారం కేసులో

దోషులకు 20 ఏళ్ల జైలు

ప్రజాశక్తి- గుంటూరు లీగల్ : గతేడాది ఏప్రిల్ 30న రేపల్లె రైల్వే స్టేషన్‌లో భర్తపై దాడి చేసి గర్భిణిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటనలో ఇద్దరు దోషులకు 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ గుంటూరు నాల్గో అదనపు సెషన్స్ న్యాయమూర్తి ఆర్.శరత్‌బాబు బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం... ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలానికి చెందిన గర్భవతి అయిన బాధిత మహిళ తన భర్త, పిల్లలతో కలసి కూలి పనుల నిమిత్తం కృష్ణా జిల్లా నాగాయలంక వెళ్లేందుకు గతేడాది ఏప్రిల్ 30న రాత్రి 11.30 గంటలకు రేపల్లె రైల్వే స్టేషన్‌కు వచ్చారు. ఆ సమయంలో నాగాయలంకకు వెళ్లలేక రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారం చివర నిద్రించారు. వారిని అర్ధరాత్రి సుమారు ఒంటి గంట సమయంలో నిందితులు పాలుబోయిన విజయకృష్ణ, పాలుచురి నిఖిల్ నిద్రలేపారు. బాధితురాలి భర్తతో గొడవ పెట్టుకుని ఆయన వద్ద ఉన్న రూ.750ను బలవంతంగా లాక్కోని కొడుతుండడంతో బాధితురాలు అడ్డుపడ్డారు. ఆమెను కూడా వారు కొట్టి దూరంగా లాక్కెళ్లి అత్యాచారం చేశారు. రేపల్లె టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వి.సూర్యనారాయణ కేసు దర్యాప్తు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు నిందితులు ఇద్దరికీ 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఈ కేసులో మరో నిందితుడు మైనర్ కావడంతో అతనిపై కోర్టులో విచారణ కొనసాగుతోంది.

మణిపూర్‌లో భరతమాత హత్య

- అందుకే ప్రధాని మోడీ మణిపూర్ వెళ్లలేదు
- కేంద్రంపై రాహుల్ గాంధీ విమర్శ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మణిపూర్‌లో మహిళలను హత్య చేయడమంటే, భరత మాతను హత్య చేయడమేనని కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. అందుకే ప్రధాని నరేంద్ర మోడీ మణిపూర్ వెళ్లలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్ష కూటమి 'ఇండియా' ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై బుధవారం రెండోరోజు కూడా చర్చ కొనసాగింది. ఈ సందర్భంగా చర్చలో పాల్గొన్న రాహుల్ గాంధీ బిజెపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. 'భారత్ అంటేనే ఓ గొంతు. భారత్ మన ప్రజల గొంతుక. అది ప్రజల హృదయ స్పందన. అలాంటి గొంతుకను మీరు (బిజెపి ప్రభుత్వం) మణిపూర్‌లో హత్య చేశారు. అంటే భరత మాతను మీరు మణిపూర్‌లో హత్య చేశారు. మణిపూర్ ప్రజలను హత్య చేయడంతో దేశాన్ని హత్య చేశారు. అందుకే మీ ప్రధాని మణిపూర్ వెళ్లడం లేదు. మీరు దేశ

లోక్‌సభలో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ

ప్రేమికులు కారు.. దేశ ద్రోహులు' అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

మణిపూర్ రెండుగా విభజన

ఇటీవల తన మణిపూర్ పర్యటన అంశాలను, అక్కడ తనకు ఎదురైన అనుభవాలను రాహుల్ సభ దృష్టికి తీసుకెళ్లారు. 'కొన్ని రోజుల క్రితం మణిపూర్ వెళ్లాను. అక్కడికి ప్రధాని మాత్రం వెళ్లలేదు. ప్రధాని దృష్టిలో మణిపూర్ లేదు. నేను 'మణిపూర్' అనే పదాన్ని వాడాను. కాని ఇకపై మణిపూర్ ఉండదు. దానిని రెండుగా విభజించారు. బిజెపి ప్రభుత్వం దానిని రెండుగా విభజించి విచ్ఛిన్నం చేసింది' అని ధ్వజమెత్తారు. 'నేను మణిపూర్‌లోని సహాయ శిబిరాలకు వెళ్లాను. అక్కడున్న మహిళలు, పిల్లలతో మాట్లాడాను. ఇది మన ప్రధాని ఇంతవరకు చేయలేదు. నేను అక్కడ ఓ మహిళను అక్కా..

మిగతా 7లో

మణిపూర్ సిఎంను మార్చం

- సంఘటన అవమానకరం

మణిపూర్‌లో హింసను అరికట్టడంలో పూర్తిగా విఫలమైన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమర్థించారు. బుధవారం లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేంద్రానికి సహకరించారని అన్నారు. హింసను విస్మరించాలని మెయితీలు, కుకీలకు విజ్ఞప్తి చేశారు. 150 మందికి పైగా మరణించడానికి కారణమైన జాతి కలహాలు చర్చల ద్వారా మాత్రమే పరిష్కరించబడతాయని అన్నారు. మణిపూర్ సంఘటనను 'అవమాన కరం' అని పేర్కొన్నారు. దానిపై రాజకీయాలు 'మరింత సిగ్గుచేటు' అని అన్నారు. ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు ఒక్క సరైన అంశం కూడా లేదని, ఇంతవరకూ జరిగిన చర్చతో రుజువైందని అమిత్ షా అన్నారు. ప్రధానిపై కానీ ప్రభుత్వంపై కానీ అసలు అవిశ్వాసమన్నదే లేదని, లేనిదాన్ని ఉన్నట్టు చూపించే ఒక భ్రమను సృష్టించేందుకే అవిశ్వాస తీర్మానం తెచ్చారని ఆరోపించారు.

'శ్రామిక మహా ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మిక, కర్షక సంఘాల నాయకులు

విద్వేష రాజకీయాలపై

ఐక్య పోరాటం

- వడ్డే శోభనాద్రీశ్వరరావు పిలుపు
- జాతీయోద్యమ స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ ఉద్యమం : గఫూర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్వేష రాజకీయాలపై ఐక్యం పోరాటం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు కార్మిక, కర్షక సంఘాల ఆధ్వర్యాన బుధవారం 'శ్రామిక గర్జన' సభ జరిగింది. అంతకుముందు విజయవాడలో రైల్వే స్టేషన్ నుండి అలంకార్ సెంటర్‌లోని ధర్నా చౌక్ వరకు కార్మికులు, కర్షకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ధర్నా చౌక్‌లో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావుల రవీంద్రనాథ్, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు రవిచంద్ర అధ్యక్షతన శ్రామిక గర్జన బహిరంగసభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న

మిగతా 2లో

విద్యుత్ ఉద్యోగులకు 8% ఫిట్‌మెంట్

- చర్చలు సఫలం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ ఉద్యోగుల జెఎసితో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఉద్యోగులు సమ్మె యోచనను విరమించారు. విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సచివాలయంలో జెఎసి నేతలతో బుధవారం సాయంత్రం చర్చలు జరిపారు. చర్చల్లో ప్రధానంగా పిఆర్‌సి ఫిట్మెంటు, ఉద్యోగుల మాస్టర్ స్కేల్‌పై ప్రధానంగా చర్చ జరిగింది. ఫిట్మెంటు 8 శాతం ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించింది. మాస్టర్ స్కేల్ రూ.2.6 లక్షలు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఉద్యోగులు ప్రతిపాదించిన 12 డిమాండ్లలో 8 డిమాండ్లను నెరవేరుస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని విద్యుత్ ఉద్యోగుల జెఎసి ఛైర్మన్, కన్వీరు చంద్రశేఖర్, సాయికృష్ణ చర్చలు అనంతరం మీడియాతో చెప్పారు. జిపిఎస్ అమలు, కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణ, కొత్త జిల్లాలకు అనుగుణంగా సర్కిళ్ల ఏర్పాటు డిమాండ్లు పెండింగులో ఉన్నాయని తెలిపారు. తాము ప్రతిపాదించిన డిమాండ్లపై ప్రభుత్వం నుంచి సంతృప్తికరమైన హామీ లేకపోయినా, విద్యుత్ సంస్థల ఆర్థిక పరిస్థితిని, వినియోగదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అంగీకారం చెప్పామన్నారు. ఇంజినీరింగ్ విభాగం ప్రతినిధులు అసంతృప్తితో ఉన్నారని మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తెగేదాకా లాగడం సరికాదని, అన్ని కోణాల్లో ఆలోచించే సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఎపి ఇంజినీరింగ్ అసోసియేషన్ నాయకులు, జెఎసి సెక్రటరీ జనరల్ ప్రతాప్‌రెడ్డి ఒప్పంద పత్రాలపై సంతకం చేయకుండానే ప్రభుత్వంపై విభేదించి బయటకు వచ్చారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగ జెఎసి నాయకులతో వివిధ అంశాలపై ఒప్పందం కుదిరిందన్నారు. శుక్రవారం అగ్రిమెంటు కుదుర్చుకుంటామన్నారు. ఈ చర్చల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి, ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధరబాబు, ఇంధనశాఖ డిప్యూటీ సెక్రటరీ కుమార్ రెడ్డి, ఎపిసిపిడిసిఎల్ సిఎమ్‌డి జె పద్మజనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

కళ్యాణమస్తు నమూనా చెక్కును విడుదల చేస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

పేదల జీవితాల్లో వెలుగులు

- సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పేదల జీవితాల్లో వెలుగులు నింపడంతోపాటు, ఆ కుటుంబాలు ఆర్థికంగా నిలబడేందుకు వైఎస్‌ఆర్ కళ్యాణ మస్తు, వైఎస్‌ఆర్ షాదీ తోఫా దోహదపడతాయని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. క్యాంపు కార్యాలయంలో బుధవారంఆ పథకాల కింద ఆర్థికసాయాన్ని విడుదల చేశారు. ఏప్రిల్-జూన్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 18,883 జంటలకు రూ.141.60 కోట్ల ఆర్థిక సహాయాన్ని సిఎం బటన్ నొక్కి వారి లబ్ధిదారుల ఖాతాలో జమచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంలో ఉన్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, వికలాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లల కోసం ఈ పథకం తెచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇప్పటి వరకు 35,551 జంటలకు మేలు జరిగిందన్నారు. ప్రతి ఏడాదీ మూడు నెలలకోసారి నాలుగు విడతల్లో కళ్యాణమస్తు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఒక నెలపాటు వెరిఫికేషన్ పూర్తి చేసి మూడు నెలలకు సంబంధించిన ఆర్థికసాయం అందజేస్తున్నామన్నారు. పేద సామాజిక వర్గాల్లో పిల్లలు గొప్పగా చదివే పరిస్థితి రావాలన్నారు. షాదీ తోఫా కింద ఏకంగా రూ.లక్ష ఇస్తున్నట్లు తెలిపారు. వికలాంగులకు గత ప్రభుత్వంలో రూ.లక్ష ఇస్తామని ప్రకటించి ఇవ్వలేదని, తాము వారికి ఏకంగా రూ.1.50 లక్షలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నామన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు గత ప్రభుత్వంలో రూ.20 వేలు ప్రకటించి ఇవ్వకుండా వదిలేశారని, తమ ప్రభుత్వం రూ.40 వేలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నట్లు సిఎం వెల్లడించారు. బాలికా విద్యను ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం ప్రతి మండలంలో ఒక హైస్కూలు, ప్రత్యేకంగా బాలికల జూనియర్ కళాశాల ఉండేటట్లు మార్పు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మేరుగ నాగార్జున, ధర్మాన ప్రసాదరావు, కెవి ఉషశ్రీ చరణ్, సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి, మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి ఎఎమ్‌డి ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై హత్యాయత్నం కేసు

- ఆయనతో పాటు 19 మంది టిడిపి నేతలపై కూడా
- అంగళ్లులో పథకం ప్రకారమే అల్లర్లు : అన్నమయ్య జిల్లా ఎస్‌పి గంగాధర్‌రావు
- ఆ ఘటనలపై సిబిఐ విచారణ జరిపించాలి : చంద్రబాబు

ప్రజాశక్తి- కురబలకోట/రాయచోటి టౌన్ (అన్నమయ్య జిల్లా), విజయనగరం ప్రతినిధి

అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం ముదివేడు పోలీస్ స్టేషన్‌లో మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సహా 19 మందిపై పోలీసులు హత్యాయత్నంతోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ బి.ఆర్.ఉమాపతిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు అన్నమయ్య జిల్లా ఎస్‌పి ఆర్.గంగాధర్‌రావు తెలిపారు. దీనిపై విజయనగరంలో చంద్రబాబు స్పందించారు. నాపై హత్యాయత్నం చేసి, నాపైనే కేసులు పెడతారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగళ్లు, పుంగనూరు ఘటనలపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబుపై కేసు ముఖ్యమంత్రి జగన్ ఆత్మనూన్యతకు అద్దం పడుతోందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె.అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో విమర్శించారు. అక్రమ కేసులపై కేంద్ర హోం శాఖకు లేఖ రాసినట్లు టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు.

మరికొంతమంది నిందితులను జాబితాలో చేరుస్తాం : ఎస్‌పి

అన్నమయ్య జిల్లా రాయచోటిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎస్‌పి ఆర్.గంగాధర్‌రావు బుధవారం మాట్లాడారు. ఈ నెల 4న కురబలకోట మండలం అంగళ్లుకు వచ్చిన చంద్రబాబునాయుడు టిడిపి కార్యకర్తలను రెచ్చగొట్టేలా ప్రసంగించారంటూ కురబలకోట మండలం దాదంవారిపల్లికి చెందిన మార్కెట్ కమిటీ ఛైర్మన్ బి.ఆర్.ఉమాపతిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కట్టెలు, రాడ్లు, కొడవళ్లు వంటి మారణాయుధాలతో అల్లర్లకు పథకం పన్నారని, ఈ అల్లర్ల ఘటనలో కొంతమంది పోలీసులకు, వైసిపి నాయకులకు గాయాలయ్యాయని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు. దీంతో, చంద్రబాబుతోపాటు మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ బి.రామ్‌గోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు షాజహాన్ బాషా, దొమ్మలపాటి రమేష్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి

మిగతా 2లో

సూపరింటెండెంట్ సహా ఏడుగురు ఇంజనీర్ల సస్పెన్షన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

నీటిపారుదల శాఖలో చోటుచేసుకున్న అవినీతిపై శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఒక సూపరింటెండెంట్, ఏడుగురు ఇంజనీర్లను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ మేరకు బుధవారం జిఒ నంబరు 358ను విడుదల చేసింది. సస్పెండ్ అయిన వారిలో ఒక ఇఇ, ముగ్గురు డిఇలు, ముగ్గురు ఎఇలు ఉన్నారు. పొందూరు మండలం కొల్లిపేట నుంచి ఆమదాలవలస మండలం నెల్లిమెట్ట వరకు ప్రవహించే రెల్లిగెడ్డ పనుల్లో అవినీతి చోటుచేసుకుందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం 2019లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన అధికారులు అక్రమాలపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. దీని ఆధారంగా ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. సస్పెండ్ అయిన వారిలో సూపరింటెండెంట్ బి.గోమతిలక్ష్మి, ఇఇ బి.రవీంద్ర, డిఇలు కెవి.క్రాంతికుమార్, ఎం.శ్రీరంగనాయకులు, టి.హరిప్రసాద్, ఎఇ కె.సాంబమూర్తి, డివి.రమణ, క్వాలిటీ కంట్రోల్ ఎఇ జి.మోషేస్ ఉన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన భూమన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని టిటిడి నూతన ఛైర్మన్‌గా నియమితులైన తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో కలిశారు. టిటిడి ఛైర్మన్‌గా అవకాశం కల్పించటం పట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపేందుకు కలిసినట్లు తెలిసింది. గురువారం టిటిడి ఛైర్మన్‌గా భూమన బాధ్యతలు చేపట్టనున్నారు. 2004 నుంచి 2006 వరకూ తుడా ఛైర్మన్‌గా, 2006 నుంచి 2008 వరకూ ఆయన టిటిడి ఛైర్మన్‌గా పనిచేశారు.

పక్కా ప్రణాళికతోనే టిడిపి దాడులు : సజ్జల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు పక్కా ప్రణాళికతో పోలీసులు, వైసిపి శ్రేణులపై టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు దాడులు చేయించారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. చంద్రబాబు రెచ్చగొట్టే ప్రసంగాలు, టిడిపి కార్యకర్తలు కర్రలు, రాళ్లతో దాడులు చేస్తున్న ఘటనలు కళ్లెదుట కనిపిస్తున్నా సిబిఐ విచారణ కోరడం కేవలం సమస్యను పక్కదారి పట్టించేందుకేనని అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన పుంగనూరు, అంగళ్లలో జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి వీడియోలను బుధవారం ప్రదర్శించి మాట్లాడారు. ఈ దాడుల్లో ఒక కానిస్టేబుల్ చూపును కోల్పోయారని అన్నారు. రాష్ట్రం అంతటా ఇలాంటి అల్లర్లకు కుట్రలు పన్నారని తెలిపారు. చంద్రబాబు కుట్రలను సాగనీయబోమని పేర్కొన్నారు.

బురద జల్లడం మానుకోవాలి

- మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాలను టిడిపి మానుకోవాలని జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ప్రాజెక్టులపై యుద్ధం పేరుతో చంద్రబాబు, యువగళం పేరుతో నారా లోకేష్, వారాహి పేరుతో పవన్‌కల్యాణ్ అబద్ధాలతో ప్రభుత్వంపై దుష్ప్రచారానికి పూనుకుంటున్నారని విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రాజెక్టుల పేరుతో ఎన్‌టిఆర్ కన్నా చంద్రబాబు గొప్పగా నటిస్తున్నారని అన్నారు. సెల్‌ఫోన్ కనిపెట్టిన చంద్రబాబుకు పోలవరం వద్ద సెల్ఫీ తీసుకోవడం రాలేదని ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టు పనులను చంద్రబాబు 1995 నుంచి 2004 వరకు ముఖ్యమంత్రిగా వుండి ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. చంద్రబాబు బినామీ కంపెనీ నవయుగకు కాంట్రాక్టు లేదని దుష్ప్రచారానికి దిగుతున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో రివర్స్ టెండరింగ్ విధానంతో ప్రజా ధనం ఆదా చేశామని తెలిపారు.

వరుసగా ఆరు రోజులు ఓడీలోనే

- వచ్చిన ఆదాయం ఆర్‌బిఐ మినహాయింపు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ఖజానా ఓవర్‌డ్రాఫ్ట్‌లో కొనసాగుతోంది. ఈ నెలలో వరుసగా ఆరు రోజులపాటు ఓడీలోనే ఉండడం గమనార్హం. రెండో తేదీన ప్రారంభమైన ఓడి ఏడో తేదీ వరకు నిరంతరాయంగా కొనసాగింది.

ప్రస్తుతం 883 కోట్ల రూపాయల ఓడిలో ఖజానాఉంది. ఇప్పటి వరకు ప్రస్తుత త్రైమాసికంలో 11 రోజులపాటు ఓడి నమోదైందని తేలింది. అలాగే ఆరు రోజులుగా ఖజానాకు వస్తున్న ఆదాయం ఓవర్‌డ్రాఫ్ట్‌కే జమ సరిపోతోంది.

జ్ఞానవాపీ మసీదు సర్వే మీడియా బైట్స్‌పై కోర్టు నిషేధం

వారణాసి : జ్ఞానవాపీ మసీదు ప్రాంగణంలో ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) సర్వే కొనసాగుతున్న నేపథ్యంలో వారణాసి కోర్టు బుధవారం కీలకమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ సర్వేపై అన్ని రకాల మీడియా బైట్లను నిషేధించింది. ఎఎస్ఐ సర్వేలో హిందూ మతపరమైన నిర్మాణాలు, చిత్రాలు, డిజైన్లు కనుగొనబడినట్లు వస్తున్న నకిలీ వార్తలను నిలిపివేయాలని కోరుతూ మసీదు కమిటీ పిటీషన్ వేసిన నేపథ్యంలో కోర్టు ఈ నిషేధం విధించింది. మసీదు ప్రాంగణంలో భారీ బందోబస్తు నడుమ బుధవారం ఆరోరోజున కూడా ఎఎస్ఐ బృందం సర్వే నిర్వహించింది. అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వుల మేరకు గత శుక్రవారం ఈ శాస్త్రీయ సర్వే ప్రారంభమైంది.

ఎన్ఇపితో భవిష్యత్ నాశనం

- ప్రభుత్వ విద్యను కాపాడుకునేందుకు విద్యార్థులంతా ఉద్యమించాలి
- ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మయూక్ బిశ్వాస్

విజయనగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు, (ఇన్‌సెట్‌లో) సభలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మయూక్ బిశ్వాస్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నూతన విద్యా విధానం (ఎన్ఇపి) అమలుతో విద్యార్థుల భవిష్యత్ సర్వనాశనం అవుతుందని ఎస్ఎఫ్ఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి మయూక్ బిశ్వాస్ ఆందోళన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్య అందకుండా చేసే ఎన్ఇపికి వ్యతిరేకంగా విద్యార్థులంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లాలో ఎస్ఎఫ్ఐ చేపట్టిన విద్యార్థి సంగ్రామ సైకిల్‌యాత్ర ముగింపు సందర్భంగా బుధవారం విజయనగరంలో భారీ ప్రదర్శన, సభ నిర్వహించారు. స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి బాలాజీ జంక్షన్ వరకు వేలాదిమంది విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. సైకిల్ యాత్రలో మయూక్ బిశ్వాస్, రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ పాల్గొన్నారు.

బాలాజీ జంక్షన్ వద్ద ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సభలో మయూక్ బిశ్వాస్ మాట్లాడుతూ... పేద విద్యార్థులకు ఏ మాత్రం ఉపయోగం లేని ఎన్ఇపిని మోడీ అమలు చేస్తుంటే దాన్ని తూచ తప్పకుండా వైసిపి ప్రభుత్వం అమలు చేస్తోందని దుయ్యబట్టారు. ప్రభుత్వ విద్యా రంగానికి నిధులు కేటాయించకుండా ప్రభుత్వ విద్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. ఎన్ఇపి అమలు చేయడమంటే మన భవిష్యత్‌ను నాశనం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. సంక్షేమ హాస్టళ్లలో మరుగుదొడ్లు లేవని విజయనగరంలో చేపట్టిన సైకిల్ యాత్రలో గుర్తించామని తెలిపారు. విద్యార్థులకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించని మోడీ ప్రభుత్వం డిజిటల్ ఇండియా సాధిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విద్య వ్యాపారానికి వ్యతిరేకంగా, విద్య కేంద్రీకరణకు వ్యతిరేకంగా పోరాటాల పురిటిగడ్డ విజయనగరం నుంచి నాంది కావాలని కోరారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడుతూ... సంక్షేమ వసతి గృహాల్లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, మెస్ ఛార్జీలను రూ.2500కు పెంచాలని, జూనియర్, డిగ్రీ కాలేజీల్లో అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, పాఠ్యపుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు. సైకిల్ యాత్రలో గుర్తించిన సమస్యలు పరిష్కారం కోసం భవిష్యత్‌లో జరిగే పోరాటంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని కోరారు. సభలో కేంద్ర కమిటీ సభ్యులు పావని, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రామ్మోహన్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

పోలవరంపై జగన్ అబద్ధాలు

- నాలుగేళ్లలో ఐదు తేదీలు మార్చారు
- నిర్వాసితులను మోసం చేస్తున్నారు : లోకేష్

పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం చౌటపాపాయపాలెంలో మాట్లాడుతున్న లోకేష్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించే విషయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అబద్ధాలు చెబుతూ సినీనటుల కంటే గొప్పగా నటిస్తున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర పల్నాడు జిల్లా రాజుపాలెం, బెల్లంకొండ మండలాల్లో బుధవారం సాగింది.

రాజుపాలెంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ పోలవరం విషయంలో జగన్ చెప్పిన అబద్ధాలు ప్రపంచంలో ఏ రాజకీయ నాయకుడు చెప్పలేదన్నారు. ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వకపోతే రాష్ట్ర ప్రభుత్వమే పోలవరం ప్రాజెక్ట్ నిర్మిస్తుందని చెప్పారని, ఇప్పుడు కేంద్రం డబ్బులు ఇస్తేనే పోలవరం అంటున్నాడని విమర్శించారు. పోలవరం నిర్మిస్తామని నాలుగేళ్లలో ఐదు తేదీలు మార్చారని ఎద్దేవా చేశారు. నిర్వాసితులను నిండా ముంచేశారని అన్నారు. భూమికి అదనంగా ఇస్తానన్న రూ.3.85 లక్షలు, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజ్ కింద ఇస్తానన్న రూ.10 లక్షలు గాల్లో కలిసిపోయాయని విమర్శించారు. టిడిపి హయాంలో పోలవరం ప్రాజెక్టును 72 శాతం పూర్తి చేశామని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో 7 శాతం కూడా పనులు చేయలేదని విమర్శించారు. విద్యుత్ ఉద్యోగులు కూడా జగన్ బాధితులేనని అన్నారు. టిడిపి హయాంలో విద్యుత్ ఉద్యోగులకు 25 శాతం ఫిట్మెంట్ ఇస్తే.. జగన్ కేవలం 7 శాతం ఫిట్మెంట్ ఇచ్చారని చెప్పారు. విద్యుత్ ఉద్యోగుల సమ్మెకు టిడిపి పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. పాదయాత్రలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మార్గదర్శి చిట్స్ కేసుల్లో తీర్పు వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

చట్ట ఉల్లంఘనలకు పాల్పడుతూ చందాదారులను మోసం చేస్తున్నారంటూ ప్రభుత్వ వెబ్‌సైట్‌లోని కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల చిట్‌గ్రూపుల విషయంలో అభ్యంతరాలు తెలపాలని చందాదారులను కోరుతూ చిట్స్ రిజిస్ట్రార్ జారీ చేసిన పబ్లిక్ నోటీసులను సవాల్ చేసిన మార్గదర్శి చిట్ ఫండ్స్ వ్యాజ్యాలపై హైకోర్టు తీర్పును రిజర్వులో పెట్టింది. ఇరుపక్షాల వాదనలు పూర్తి కావడంతో తీర్పును తర్వాత వెలువరిస్తామని న్యాయమూర్తి జస్టిస్ ఎన్ జయసూర్య బుధవారం ప్రకటించారు. ప్రకాశం జిల్లాకు సంబంధించిన పిటిషన్‌లో చిట్ గ్రూపుల నిలుపుదలకు ముందుగానే ఉత్తర్వులిచ్చి, ఆ తరువాత బహిరంగ నోటీసు ఇవ్వడం పొరపాటేనని ప్రభుత్వం తరపున ఎజి ఎస్ శ్రీరామ్ చెప్పారు.

చంద్రబాబు, నారాయణ పిటిషన్లపై విచారణ

రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తారని తెలిసి చట్ట వ్యతిరేకంగా అసైన్డ్ భూములు కొన్నారంటూ మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి పి నారాయణపై సిఐడి నమోదు చేసిన కేసుల్లో హైకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. ఇరుపక్షాలు రాతపూర్వక వాదనలు కూడా అందజేయాలని జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ ప్రతివాదుల్ని ఆదేశించారు. అసైన్డ్ భూముల బాగోతంపై 2021 ఫిబ్రవరి 21న మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చంద్రబాబు, నారాయణపై సిఐడి కేసులు నమోదు చేసింది. నారాయణపై ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం కింద కూడా కేసు నమోదు చేసింది. వీటిని కొట్టేయాలని వారిద్దరూ వేర్వేరుగా వ్యాజ్యాలు దాఖలు చేశారు.

ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

- ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

కెఆర్‌పురంలో నిర్వహించిన సభలో విల్లంబులను ఎక్కుపెట్టిన ఎమ్మెల్యే, ఐటిడిఎ పిఒ

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, ఏలూరు జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జెండాను ఆవిష్కరించారు. ఎపి ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన బుధవారం ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఆదివాసీ చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేయాలని, స్వయం పరిపాలన హక్కులు కల్పించాలని, 1/70, పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, జిఒ 3ను పునరుద్ధరించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు.

పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో నిర్వహించిన వేడుకలను డిప్యూటీ సిఎం, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పి.రాజన్నదొర ప్రారంభించారు. మంత్రులు రాజన్నదొర, అమర్‌నాథ్, జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు ఆదివాసీ సంప్రదాయ నృత్యాలతో గిరిజన మహిళలు స్వాగతం పలికారు. డిప్యూటీ సిఎం రాజన్నదొర మాట్లాడుతూ... వైసిపి ప్రభుత్వ హయాంలో 1.5 లక్షల మంది గిరిజనులకు 2.6 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసినట్లు తెలిపారు. జిఒ 3 రద్దుకు వ్యతిరేకంగా ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేసిందని, గిరిజన సలహామండలిలో తీర్మానం చేశామన్నారు. ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ డివిజి శంకరరావు, జిసిసి ఛైర్‌పర్సన్ స్వాతిరాణి, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ మురళి, తదితరులు పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా విఆర్.పురం మండల కేంద్రంలోని రేఖపల్లి జంక్షన్‌లో గిరిజన సంఘం జెండాను రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని ఆవిష్కరించారు. ఎపి ఆదివాసీ గిరిజన సంఘం రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పులి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు. పాడేరులో ఆదివాసీ గిరిజన సంఘం జెండాను సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మన్న పడాల్ ఆవిష్కరించారు. అనంతగిరి, డుంబ్రిగుడలో ర్యాలీ నిర్వహించారు. అరకులోయ మండలంలోని చొంపి పంచాయతీ పప్పుడువలస, హుకుంపేటలో జెండాను ఎగురవేశారు. ముంచంగిపుట్టులో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

ఏలూరు జిల్లా పోలవరంలో ప్రజాసంఘాల కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు. సిపిఎం మండల కార్యదర్శి బొరగం భూచంద్రరావు మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్, గంటన్నదొర, మల్లుదొర తదితర యోధుల పోరాట ఫలితంగా గిరిజనులకు అనేక రక్షణ చట్టాలు వచ్చాయన్నారు. ఎల్‌ఎన్‌డిపేట సమీపంలోని కోండ్రుకోట పునరావాస కాలనీలో గిరిజన సాంప్రదాయ నృత్య ప్రదర్శన నిర్వహించారు. చింతలపూడి యర్రగుంటపల్లి, కెఆర్‌పురం ఐడిడిఎలో ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు. పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, ఐటిడిఎ పిఒ ఎం.సూర్యతేజ, ఐటిడిఎ పరిధిలోని ఉన్నతాధికారులు, గిరిజన నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను పిఒ ఎం.సూర్యతేజ ఎగురవేశారు.

విజయవాడ రైల్వే డిఆర్ఎంకు వినతిపత్రం అందజేస్తున్న రమేష్‌బాబు, వివిఎల్ నరసింహులు

రైల్వే కాంట్రాక్టు కార్మికులను వెంటనే పనుల్లోకి తీసుకోవాలి

- డిఆర్ఎం కార్యాలయం వద్ద నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడ రైల్వే స్టేషన్‌లో క్లీనింగ్ పనులు చేస్తున్న 100 మంది రైల్వే కాంట్రాక్టు కార్మికులను రక్షక్ సర్వీసెస్ అనే సంస్థ, పద్మావతి హాస్పిటల్ ఫెసిలిటీస్ కాంట్రాక్టర్లు జులై 15 నుంచి తొలగించిందని, తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆలిండియా కన్వీనరు డి రమేష్‌బాబు, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు, రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి వివిఎల్ నరసింహులు డిమాండ్ చేశారు. ఎపి రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యాన కార్మికులు విజయవాడ డిఆర్ఎం కార్యాలయం వద్ద బుధవారం చేపట్టిన నిరాహారదీక్ష శిబిరాన్ని వారు ప్రారంభించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని విజయవాడ డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్‌కు అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి పనిచేస్తున్న సీనియర్లను తొలగించకూడదని, 58 ఏళ్ల వరకు వయసున్న వారిని పనుల్లో కొనసాగించాలని లేబర్ యాక్ట్ చట్టాల్లో ఉన్నప్పటికీ రైల్వే యాజమాన్యం, కాంట్రాక్టర్స్‌పై ఇష్టారాజ్యంగా వదిలేయడం తగదన్నారు. రైల్వే యాజమాన్యం ఈ విషయంలో జోక్యం చేసుకుని కార్మికులందరినీ తిరిగి పనిలో తీసుకునేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

చంద్రబాబుపై హత్యాయత్నం కేసు

మొదటి పేజీ తరువాయి

అభ్యర్థి గంటా నరహరి (ఇక్కడి అభ్యర్థిని టిడిపి ఇప్పటికే ప్రకటించింది), టిడిపి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పులివర్తి నాని తదితరులపై కేసు నమోదు చేశామని తెలిపారు. క్రైమ్ నెంబర్ 79/2023తో 307, 120 బి, 147, 145, 153, 115, 109, 323, 324, 506, ఆర్/డబ్ల్యు 149 ఐపిసి సెక్షన్ల కింద కేసు పెట్టామని చెప్పారు. ప్రధాన నిందితుడిగా చంద్రబాబును పేర్కొన్నారని తెలిపారు.. విచారణ అనంతరం మరికొంతమంది నిందితులను జాబితాలో చేర్చుతామని ఎస్‌పి చెప్పారు. విలేకర్ల సమావేశంలో అదనపు ఎస్‌పి వి.బి.రాజ్ కమల్, మదనపల్లి డిఎస్‌పి కేసప్ప పాల్గొన్నారు.

నాపై హత్యాయత్నం చేసి... నాపైనే కేసులా? : చంద్రబాబు

అంగళ్లు, పుంగనూరు పర్యటనల్లో పథకం ప్రకారమే తనపై దాడి చేశారని, ఈ ఘటనలపై సిబిఐ విచారణ జరిపించాలని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా తోటపల్లి ప్రాజెక్టు పరిశీలనలో భాగంగా బుధవారం విజయనగరం వచ్చిన ఆయన అశోక్ బంగ్లాలో విలేకర్లతో మాట్లాడారు. ప్రాజెక్టుల విధ్వంసం పేరిట రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టులను సందర్శన చేస్తున్న తనపై అంగళ్లులో హత్యాయత్నం కేసు పెట్టడాన్నిబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎంత దుర్మార్గపు ఆలోచనలు చేస్తుందో ప్రజలు తెలుసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎవ్వరూ ఎదిరించి మాట్లాడకూడదని, ఎవరైనా మాట్లాడితే వారిపై కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తప్పు చేస్తే ప్రతిపక్ష నేతగా ప్రశ్నించాల్సిన బాధ్యత తనదని అన్నారు. వైసిపి వారు తనను చంపడానికి ప్రయత్నిస్తే తనకు రక్షణగా ఉన్న ఎన్‌ఎస్‌జి అధికారులు ప్రొటెక్టర్‌ను అడ్డుపెట్టి కాపాడారని తెలిపారు. వైసిపి వారు పుంగనూరులో రోడ్డుపైకి వచ్చి తనపై దాడి చేశారన్నారు. 375 మందిపై కేసులు పెట్టారని, మా అందర్నీ చంపి రాజకీయాలు చేయాలని చూస్తున్నారా? అని ప్రశ్నించారు. ఇటువంటి దుర్మార్గాలను సహించబోమని, ప్రజాక్షేత్రంలో జగన్‌ను దోషిగా నిలబెడతానని హెచ్చరించారు.

సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం
బహిరంగ సభలో చంద్రబాబునాయుడు

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై వైసిపి ప్రభుత్వం శీతకన్ను వేసిందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు విమర్శించారు. ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లాలోని తోటపల్లి ప్రాజెక్టును బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఉల్లిభద్ర ఎర్రన్నగుడి ప్రాంతంలో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర కరువు నివారణకు నదుల అనుసంధానమే సరైన మార్గమని అన్నారు. పార్వతీపురం మన్యంలో జిల్లాలో ఉన్న జంఝావతి నదిని తోటపల్లితో అనుసంధానం చేస్తామని హామీ ఇచ్చారు. వంశధార, నాగావళి నదులకు చిన్న చిన్న నదులను అనుసంధానం చేస్తామని తెలిపారు. పార్వతీపురం పాత బస్టాండ్ సెంటర్‌లో జరిగిన సభలో మాట్లాడుతూ.. తన హయాంలో తోటపల్లి ప్రాజెక్టును పరుగులు పెట్టించానని, జగన్ వచ్చి పడకేయించారని దుయ్యబట్టారు. మూడు రాజధానులంటూ మూడుముక్కలాట ఆడుతూ రాజధాని లేకుండా చేశారన్నారు. విశాఖను ఆర్థిక రాజధాని, అమరావతిని రాష్ట్ర రాజధాని చేస్తానని ఆనాడే తాను చెప్పానని, దానికే కట్టుబడి ఉన్నానని తెలిపారు. జిఒ మూడును రద్దు చేశారని, తాను అధికారంలోకి వస్తే పేద గిరిజనులందరికీ న్యాయం చేస్తానని, చెత్త పన్నును రద్దు చేస్తానని హామీ ఇచ్చారు. వలంటీర్లకు తాను వ్యతిరేకం కాదని, కానీ తప్పుడు పనులు చేస్తే విడిచిపెట్టనని హెచ్చరించారు. టిడిపి అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు రూ.మూడు వేలు భృతి ఇస్తానని, రేపటి నుంచే ఎన్యుమరేషన్ ప్రారంభిస్తానని తెలిపారు. ప్రతిసబ్‌స్టేషన్‌లోను సోలార్ ఉత్పత్తి చేసి రూ.2, 3లకే యూనిట్ విద్యుత్‌ను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మాజీమంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, పొలిట్‌బ్యూరో సభ్యులు పి.అశోక్‌గజరాజు, పలువురు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

పాలిసెట్ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

- 11 నుంచి 14 వరకు ఆప్షన్లు ఎంపిక
- 18న సీట్ల కేటాయింపు, 23 నుంచి క్లాసులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పాలనా పరమైన కారణాలతో వాయిదా పడిన పాలిసెట్ అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 10న ప్రారంభం కానుందని సాంకేతిక విద్యాశాఖ కమిషనరు చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ నెల 10న ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆగస్టు 11 నుంచి 14 వరకు నాలుగు రోజుల్లోపు ఆప్షన్ల మార్పునకు అవకాశం ఉంటుందని, 18న సీట్ల కేటాయింపు జరుగుతుందని అన్నారు. 19 నుంచి 23 వరకు ఐదురోజుల వ్యవధిలో విద్యార్థులు ఆయా కళాశాలల్లో రిపోర్టు చేయాలని ఆమె పేర్కొన్నారు. మొత్తం 88 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో 18,411 సీట్లు, 182 ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో 64,933 సీట్లు అందుబాటులో ఉన్నాయని, మొత్తంగా 270 కళాశాలల్లో 83,074 సీట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

మోడల్ స్కూల్ సిబ్బంది అభ్యంతరాల స్వీకరణ

ఉమ్మడి రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాలల్లో నోటిఫికేషన్ 01/ఆర్ఎంఎస్ఎ/ మోడల్ స్కూల్స్/2012 తేదీ 06.02.2012 ప్రకారం 15.06.2013 నుంచి 2014.06.01 వరకు పనిచేసిన ప్రిన్సిపల్స్, పిజిటి, టిజిటి (తెలుగు, ఇంగ్లీషు మీడియం) వివరాలను తాత్కాలిక మెరిట్ ప్రాతిపదికన తయారుచేసి సీనియార్టీ జాబితాను పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్ https//cse.ap.gov.inలో పొందుపరిచినట్లు ఎపి మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టరు ఎంవి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందుకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలుంటే సరైన ఆధారాలతో విద్యాసంచాలకుల కార్యాలయం, ఇబ్రహీంపట్నం, విజయవాడ వారికి apms.cse@apschooledu.in ఇ-మెయిల్ ద్వారా ఈ నెల 11లోపు పంపాలని కోరారు. 12, 13 తేదీల్లో అభ్యంతరాలు పరిష్కరించి, సీనియార్టీ మెరిట్ లిస్ట్ ఈ నెల 14న విడుదల చేస్తామని పేర్కొన్నారు.

ఆత్మన్యూనత వల్లే చంద్రబాబుపై కేసు : అచ్చెన్న

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పుంగనూరు, అంగళ్లలో రచ్చచేసి దాడులకు ఉసిగొల్పిన జగన్.. చంద్రబాబుపై కేసు నమోదు చేయించడం అతని ఆత్మన్యూనతకు అద్దం పడుతోందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై చంద్రబాబు చేపట్టిన యుద్ధభేరితో జగన్ వెన్నులో వణుకు మొదలైందని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో చంద్రబాబు సంధించే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, రోడ్‌షోలకు వస్తున్న జనాదరణ చూసి అసహనం, తప్పుడు కేసులతో భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. టిడిపి పర్యటన షెడ్యూల్ ఇచ్చిన తర్వాత ఆ ప్రాంతంలో వైసిపి కార్యకర్తల ర్యాలీలు, ధర్నాలకు అధికారులు ఎలా అనుమతి ఇస్తున్నారని ప్రశ్నించారు. దాడులు చేసిన వారిని వదిలేసి, బాధితులపై కేసులు పెట్టడం జగన్‌కే చెల్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్తకూ టిడిపి అండగా నిలిచి న్యాయం చేస్తుందని పేర్కొన్నారు.

అక్రమ కేసులపై కేంద్ర హోంశాఖకు లేఖ

చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో టిడిపి కార్యకర్తలు, నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ కార్యదర్శికి బుధవారం లేఖ రాశారు. చిత్తూరు జిల్లా అంగళ్లులో టిడిపి కార్యకర్తలపై 400 మంది వైసిపి గూండాలు రాళ్లదాడికి పాల్పడ్డారని తెలిపారు. ఎన్‌ఎస్‌జి రక్షణ వలయంలోని ప్రతిపక్ష నేత చంద్రబాబుపై దాడి జరుగుతుంటే పోలీసులు విగ్రహాల్లా చూస్తూ ఉండిపోయారని పేర్కొన్నారు. ఈ ఘటనపై జ్యుడీషియల్ విచారణ చేయించాలని కోరారు.

న్యూస్‌క్లిక్ ఎడిటర్-ఇన్-చీఫ్ ఫ్లాటు జప్తు

- మనీలాండరింగ్ కింద ఇడి చర్య

న్యూఢిల్లీ : మనీ లాండరింగ్ ఆరోపణలపై విచారణ జరుపుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) న్యూస్‌క్లిక్ పోర్టల్ ఎడిటర్-ఇన్-చీఫ్ ప్రబీర్ పుర్కాయస్థకు చెందిన ఫ్లాటును జప్తు చేసింది. పోర్టల్‌పై వచ్చిన ఆరోపణలకు సంబంధించి ఇడి త్వరలోనే ఛార్జిషీటు దాఖలు చేసే అవకాశం ఉంది. పుర్కాయస్థ నివాసంపై ఇడి 2021 సెప్టెంబర్‌లో దాడి చేసింది. చైనా ప్రభుత్వానికి సన్నిహితంగా ఉన్న అమెరికా కోటీశ్వరుడు నెవిల్లే రాయ్ సింఘమ్ నుంచి న్యూస్‌క్లిక్‌కి నిధులు అందుతున్నాయని న్యూయార్క్ టైమ్స్‌లో ఈ వారం ఓ వార్త వచ్చింది. అయితే దీనిని న్యూస్‌క్లిక్ తోసిపుచ్చింది. ఈ ఆరోపణలు నిరాధారమని, వాటికి ఎలాంటి ప్రాతిపదిక లేదని తెలిపింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద రూ.4.52 కోట్ల విలువ కలిగిన ఆస్తిని ఈడీ జప్తు చేసింది. పోర్టల్‌ను నడుపుతున్న కంపెనీలో రూ.86 కోట్ల విదేశీ సొమ్ము చేరిందంటూ వచ్చిన ఆరోపణపై ఇడి దర్యాప్తు జరుపుతోంది. వివిధ సంస్థలకు సేవలు అందించినందుకు తమ సంస్థలో ఈ సొమ్ము జమ అయిందని న్యూస్‌క్లిక్ పోర్టల్ తెలిపింది.

'క్విట్ ఇండియా'లో పాల్గొనకుండా తుషార్‌గాంధీ అరెస్టు

ముంబయి : 'క్విట్ ఇండియా' డే నిరసనల్లో పాల్గొనకుండా మహాత్మాగాంధీ మునిమనవడు తుషార్ గాంధీ, ఉద్యమకారిణి తీస్తా సెతల్వాదను మహారాష్ట్ర పోలీసులు బుధవారం నిర్బంధించారు. శాంత క్రూజ్ పోలీస్ స్టేషన్‌లో తనను నిర్బంధించినట్లు తుషార్ గాంధీ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. 'ఆగస్టు 9న క్విట్ ఇండియా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇంటి నుంచి బయలుదేరిన నన్ను స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారిగా శాంతక్రూజ్ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. తాతయ్యను బ్రిటీష్ పోలీసులు అరెస్టు చేసిన చారిత్రాత్మక తేదీనే నన్ను కూడా అరెస్టు చేసినందుకు గర్వపడుతున్నాను' అని తుషార్ గాంధీ ట్వీట్ చేశారు. 'పోలీస్ స్టేషన్ నుంచి బయలుదేరడానికి నాకు అనుమతి లభించిన వెంటనే నేను ఆగస్టు క్రాంతి మైదాన్‌కు వెళ్తాను. ఆగస్టు కాంత్రి దిన్‌ను, అమరవీరులను స్మరించుకుంటాను' అని కూడా మరో ట్వీట్ చేశారు. మరికొద్ది సేపటి తరువాత తనకు అనుమతి లభించిందని, ఆగస్టు క్రాంతి మైదాన్‌కు వెళుతున్నట్లు తుషార్ గాంధీ ట్వీట్ చేశారు.

తీస్తా కేసు అత్యవసర విచారణకు గుజరాత్ హైకోర్టు తిరస్కరణ

2002 గుజరాత్ అల్లర్ల కేసులో సుప్రీంకోర్టు గత నెల 19న బెయిల్ మంజూరు చేయడంతో తీస్తా సెతల్వాద ప్రస్తుతం బయట ఉన్నారు. నకిలీ సాక్ష్యాలు రూపొందించారంటూ తనపై నమోదైన కేసును కొట్టివేయాలని తీస్తా సెతల్వాద దాఖలు చేసిన పిటీషన్‌ను అత్యవసరంగా విచారించడానికి గుజరాత్ హైకోర్టు బుధవారం తిరస్కరించింది.

విద్వేష రాజకీయాలపై ఐక్య పోరాటం

మొదటి పేజీ తరువాయి

ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ విచ్ఛిన్న రాజకీయాలను ఎదుర్కొనేందుకు కార్మికులు, రైతులనే కాకుండా ఉద్యోగులు, వ్యవసాయ కూలీలను కూడా సంఘటితం చేయాలన్నారు. ఇప్పుడున్న కార్పొరేట్ కంపెనీలు బ్రిటీష్‌కు చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీని మించి లూటీ చేస్తున్నాయన్నారు. కోవిడ్ సమయంలో ప్రజల నుంచి ప్రతిఘటన వుండదని అంబానీ, అదానీల లాభాల కోసం అనేక చట్టాలను తీసుకొచ్చారన్నారు. అబద్ధాలకు నోబుల్ ప్రైజ్ ఇస్తే మోడీకి తప్ప మరొకరికి రాదని విమర్శించారు. కేంద్రంలో నరేంద్ర మోడీని, రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించకపోతే దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బతకదని అన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎ గఫూర్ మాట్లాడుతూ జాతీయోద్యమంతో ఏ మాత్రం సంబంధంలేని సంఘ్‌పరివార్ శక్తులు ప్రస్తుతం అధికారంలోకి వచ్చి ప్రజల మధ్య మతం పేరుతో సదస్సు నినాదమైన క్విట్ మోడీ.. సేవ్ ఇండియా నినాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. ఈస్టిండియా కంపెనీ దోపిడీకి వ్యతిరేకంగా నాడు జాతీయోద్యమం ప్రారంభమైతే నేడు సంఘ్ పరివార్ శక్తులు ప్రజల సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నాయన్నారు. ఈ దోపిడికి వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులను పారద్రోలేందుకు జాతీయోద్యమ స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ ఉద్యమాన్ని చేపట్టాలన్నారు. కాశ్మీర్, మణిపూర్‌లలో సృష్టించిన మతచాందస వాదాన్ని ఇప్పుడు హర్యానాకు తీసుకొచ్చారని, ఈ జాడ్యాన్ని దేశమంతా పాకేలా కుట్ర చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే విమానాశ్రయాలు, ఎయిర్ ఇండియా, ఓడరేవులను, రోడ్లను అమ్మేసిన నరేంద్ర మోడీ ప్రజల త్యాగాలతో ఏర్పడిన విశాఖ స్టీల్‌ను ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర చేస్తున్నారని దీనిని ప్రతిఘటించాలన్నారు. బిజెపి రాష్ట్రానికి ద్రోహం చేస్తుంటే టిడిపి, వైసిపి, జనసేన నిలదీయాల్సిందిపోయి లొంగిపోవడం దివాళా కోరుతనమని అన్నారు. మోడీని గద్దె దించేందుకు ఐక్యపోరాటాలను ఉధృతం చేయాలని కోరారు. ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేసు మాట్లాడుతూ.. దేశంలోని కార్మికవర్గం రైతాంగాన్ని కలుపుకుని నరేంద్ర మోడీ విచ్ఛిన్నకర విధానాలను ప్రతిఘటించాలని కోరారు. దేశంలో 14 మంది ప్రధాన మంత్రులు స్థాపించిన ప్రభుత్వరంగ సంస్థలను నరేంద్ర మోడీ అమ్మేస్తున్నారని విమర్శించారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ పోరాటాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు సుబ్బరావమ్మ, కె ధనలక్ష్మి, రమాదేవి, ఎఐటియుసి నాయకులు లలితమ్మ, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు, రాజమోహన్, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అడవిపై హక్కు ఆదివాసీలదే

- కేంద్ర చట్ట సవరణను వ్యతిరేకించండి
- వి శ్రీనివాసరావు పిలుపు

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

అడవిపై అన్ని హక్కులు ఆదివాసీలవేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బుధవారం సాయంత్రం సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సభ నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కులను హరించేందుకు కేంద్రం అటవీ హక్కుల చట్టాన్ని సవరించి కార్పొరేట్లకు దోచిపెడుతోందని, సహజ వనరులను దోచుకునేందుకు వారికి అవకాశం కల్పిస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్ట సవరణను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ లక్ష్య సాధన కోసం మరిన్ని పోరాటాలు నిర్వహించాలని కోరారు. షెడ్యూలు గ్రామాల్లో ఏమి చేయాలన్నా గ్రామ సభల అనుమతి తప్పనిసరన్నారు. చట్టాల సవరణ ద్వారా అటువంటి అవసరం లేకుండా చేస్తున్నారన్నారు. మణిపూర్‌లో ఘర్షణలు సృష్టించడం వెనుక గిరిజన ప్రాంతాల్లో సహజ వనరులను దోచుకోవడం కూడా ఒక కారణమని చెప్పారు. గిరిజనుల హక్కుల విషయంలో వైసిపి, టిడిపి రాష్ట్రంలో మాట్లాడేది ఒకటని, ఢిల్లీలో చేసేది మరొకటని విమర్శించారు. గిరిజన విశ్వవిద్యాలయానికి రూ.434 కోట్లు అవసరం ఉంటే పదేళ్లలో ఇచ్చింది రూ.54 కోట్లు మాత్రమేనని తెలిపారు. పాడేరు మెడికల్ కళాశాల ఇప్పటికీ కడుతూనే ఉన్నారని, కానీ అక్కడ సీట్లు బయట వ్యక్తులకు అమ్ముకునే విధంగా జిఓలు ఇచ్చారని అన్నారు. ఆ మెడికల్ కళాశాలలో గిరిజన పిల్లలకే 75 శాతం సీట్లు కేటాయించాలని, అప్పుడు దానికి సార్థకత ఉంటుందని పేర్కొన్నారు. గిరిజన పిల్లల్లో క్రీడాకారులు ఎక్కువమంది వస్తున్నారని, వారికి సరైన ప్రోత్సాహకాలు లేకుండా పోతున్నాయని వివరించారు. ప్రభుత్వాలు ఆ దిశగా సదుపాయాలు కల్పించడం లేదన్నారు. 2.50 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిల్లో గిరిజనులకు ఏడుశాతం అంటే 17 వేల ఉద్యోగాలు వస్తాయని, వాటిని భర్తీ చేయడం లేదన్నారు. గిరిజన ఉత్పత్తులకు సరైన ధర లభించడం లేదని, అరకు కాఫీ, పసుపు, శ్రీకాకుళం, పార్వతీపురం జిల్లాల్లో జీడి గింజలకు మార్కెట్లో సరైన ధర ఇవ్వడం లేదన్నారు. రోడ్డు సదుపాయాలు లేకపోవడంతో ఇప్పటికీ డోలీల్లోనే ఆస్పత్రులకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి గిరిజన ప్రాంతాల్లో ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి తులసీదాసు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఉన్న 50 కోట్ల మంది ఆదివాసీల్లో పదికోట్ల మంది మన దేశంలోనే ఉన్నారన్నారు. ఇప్పటికీ ఆదివాసీలు నాగరికతకు దూరంగా ఉంటున్నారని, కానీ అక్కడి సహజ సంపద దేశానికి ఎంతో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. ప్రధాని మోడీ అడవిని కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్రతో గిరిజనులను అడివికి దూరం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు.

దీనికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి గిరిజనులపై నిరంతరం దాడులకు పాల్పడుతోందని చెప్పారు. తొలుత సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జె జయరాం వక్తలను వేదిక మీదకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వర రావు, కె సుబ్బరావమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ సభలో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు, చిత్రంలో వైవి, ఆంధ్రు మాల్యాద్రి, తులసీదాస్, సుబ్బరావమ్మ

IN THE COURT OF THE HON'BLE IInd JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD

O. S. No: **1600** of **2020**

Between :
State Bank of India, RACPC-III Branch. ...Plaintiff
AND
V Lalitha Sarankumar ...Defendant

To
V Lalitha Sarankumar S/o V Srinivas Rao, Aged 25 Years, Occ: Employee, R/o. H. No.33-4-22/ , Boyapati Building Road, Opp Good Mring Hotel, Suryaraopet, Vijayawada-520002.

NOTICE

Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on 31.08.2023. Hence your are hereby directed to appear before the said court on 31.08.2023 at 10.30 AM personally or through an advocate failing which the matter will be heard in your absence.

//By order of the Court//

B. Sriram Kartik,
S Kishore,
Advocates,
Plot No.22,
Sri Sai Nagar Colony,
Road No.4, GSI Post,
Hyderabad-500068.

FORM N0.14
[See regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL (DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam - 530 020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTTONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

R.P. No. 176 of 2020 in OA No.879 of 2017
Union Bank of India(e-Andhra Bank), SME Branch, Guntur District
Versus
M/s. Ranjith Cottons & Others

To
(CD 1) M/s Ranjith Cottons, Rep. by its prop. Mannava Hima Bindu,Flat No. 5, Akurathi Towers, 4th Line, Rajendra Nagar, Guntur
(CD 2) Sri Mannava Srinivasa Rao, S/o. Srinivas Chowdary,Flat No. 5, Akurathi Towers, 4th Line, Rajendra Nagar, Guntur
(CD 3) Sri Pavuluri Hanumantha Rao, S/o. Tirupathaiah,Flat No .S - 5, Akurathi Towers, 4th Line. Rajendra Nagar, Guntur
(CD 4) Sri Nelakuditi Koteswara Rao, S/o Bullaiah,Flat No. 109, VNR Towers, 1st Line, Rajendra Nagar, Guntur

This is to notify that as per the Recovery certificate issued in pursuance orders passed by the the Presiding- Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA /879/2017** an amount of **Rs. 4,46,10,693/-** (Rupees Four crore Forty six Lakhs Ten Thousand Six Hundred Ninety Three only) along with pendentellite and future interest **@ 16.50% p.a.** with compounded quarterly rests w.e.f.**10/10/2017** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **26-09-2023 at 10:30 a.m**.for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay, _(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: **06/06/2023**

(B. N.S. V. S.K.BANGARRAJU)
Recovery Officer

అపరిష్కృతంగా పంటల బీమా క్లెయిమ్‌లు

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) పథకం కింద 2021-22 వరకూ రూ.2,761.10 కోట్ల విలువ కలిగిన పంటల బీమా క్లెయిములు అపరిష్కృతంగా ఉన్నాయని ప్రభుత్వం పార్లమెంటుకు తెలిపింది. రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో ఎక్కువ కేసులు పెండింగులో ఉన్నాయని వివరించింది. పంట దిగుబడి సమాచారాన్ని అందజేయడంలో జాప్యం, ప్రీమియం సబ్సిడీకి సంబంధించి ఆలస్యంగా వాటాను విడుదల చేయడం, బీమా కంపెనీలు-రాష్ట్రాల మధ్య దిగుబడికి సంబంధించిన వివాదాలు వంటి కారణాల వల్ల క్లెయిముల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో వ్యవసాయ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ తెలియజేశారు.

పంట దిగుబడి, నష్టానికి సంబంధించిన అంచనాల తయారీ పని కొనసాగుతోందని ఆయన చెప్పారు. బీమా కంపెనీల పనితీరుపై గతంలో అనేక ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో చాలా వాటిని పరిష్కరించడం జరిగిందని తెలిపారు. క్లెయిముల సత్వర పరిష్కారం కోసం 2018 ఖరీఫ్ నుండి 2020-21 రబీ వరకూ కేంద్ర ప్రభుత్వం తన సబ్సిడీ వాటా మొత్తాన్ని విడుదల చేసిందని మంత్రి చెప్పారు. క్లెయిములకు సంబంధించి బీమా కంపెనీలు రూ.209.57 కోట్లు చెల్లించాయని, దేశవ్యాప్తంగా 4.82 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని తోమర్ వివరించారు.

నాట్కో ఫార్మాకు రూ.420 కోట్ల లాభాలు

350% డివిడెండ్‌కు ఆమోదం

హైదరాబాద్ : ప్రముఖ ఔషద ఉత్పత్తుల కంపెనీ నాట్కో ఫార్మా 2023-24 జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 31.2 శాతం వృద్ధితో రూ.420.3 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.320.4 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.884.6 కోట్లుగా ఉన్న కంపెనీ రెవెన్యూ.. క్రితం క్యూ1లో రూ.1,140.5 కోట్లకు పెరిగింది. కంపెనీ వ్యయం రూ.533.1 కోట్ల నుంచి రూ.660.2 కోట్లకు చేరింది. ఆర్థిక సంవత్సరం 2023-24గాను మధ్యంతర డివిడెండ్ కింద రూ.2 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్‌పై రూ.7 లేదా 350 శాతం మధ్యంతర డివిడెండ్ అందించడానికి నాట్కో ఫార్మా బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలిపారు. బుధవారం బిఎస్ఇలో నాట్కో ఫార్మా షేర్ 1.86 శాతం పెరిగి రూ.894.10 వద్ద ముగిసింది.

బిఎస్ఇ లాభాల్లో 71% వృద్ధి

ముంబయి : లీడింగ్ స్టాక్ ఎక్చేంజీ బిఎస్ఇ 2023 జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో 71 శాతం వృద్ధితో రూ.75.1 కోట్ల లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.44 కోట్ల లాభాలు ప్రకటించింది. గడిచిన త్రైమాసికంలో బిఎస్ఇ రెవెన్యూ 37 శాతం పెరిగి రూ.271.2 కోట్లుగా నమోదయ్యింది. రోజు సగటు టర్నోవర్ రూ.4,025 కోట్లుగా చోటు చేసుకుందని ఆ సంస్థ తెలిపింది.

మారుతి సుజుకి ట్రూ వాల్యూ రికార్డ్ అమ్మకాలు

న్యూఢిల్లీ : సెకెండ్ హ్యాండ్ కార్లను అమ్మకాలను చేసే మారుతి సుజుకి ట్రూ వాల్యూ ఇప్పటి వరకు 50 లక్షల యూనిట్లను విక్రయించినట్లు ప్రకటించింది. 2001లో ఈ రంగంలో అడుగుపెట్టిన తమ సంస్థకు ఇదో నూతన మైలురాయి అని మారుతీ సుజుకీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శశాంక్ శ్రీవాస్తవా పేర్కొన్నారు. 22 ఏళ్లలోనే ఈ విభాగంలో 50 లక్షల కొనుగోలుదారులను సొంతం చేసుకున్నామన్నారు. మారుతి సుజుకి ట్రూ వాల్యూ 281 నగరాల్లో కార్యకలాపాలను కలిగి ఉంది.

స్వరాజ్ నుంచి కొత్త హార్వెస్టర్ విడుదల

హైదరాబాద్ : ప్రముఖ ట్రాక్టర్ బ్రాండ్ మరియు మహీంద్రా గ్రూప్‌లో భాగమైన స్వరాజ్ ట్రాక్టర్స్ బుధవారం కొత్త 'స్వరాజ్ 8200 వీల్ హార్వెస్టర్' ను విడుదల చేసింది. ఇందులో మెరుగైన ఇంధన సామర్థ్యం, సాంకేతికంగా అధునాతన ఫీచర్లు ఉన్నాయని ఆ కంపెనీ తెలిపింది. "దీని పరిచయంతో వ్యవసాయ యంత్రాలపై మా వ్యూహాత్మక దృష్టిని ప్రదర్శిస్తుంది. ఈ తెలివైన యంత్రం విడుదల, వ్యవసాయాన్ని ఆధునీకరించడానికి, రైతులకు అత్యాధునిక సాంకేతికతను అందించడానికి మా అచంచలమైన అంకితభావానికి నిదర్శనం." ఎంఅండ్ఎం లిమిటెడ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ సెక్టార్ ప్రెసిడెంట్ హేమంత్ సిక్కా పేర్కొన్నారు.

నేడు ఆర్‌బిఐ సమీక్షా ముగింపు

- వడ్డీ రేట్లు యథాతథం..!

ముంబయి : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ద్వైమాసిక ద్రవ్య పరపతి సమీక్షా నేటితో ముగియనుంది. మూడు రోజుల పాటు సాగిన ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపిసి) భేటీలో వడ్డీ రేట్లపై కీలక నిర్ణయం తీసుకోనున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ సమీక్షా నిర్ణయాలను వెల్లడించనున్నారు. దేశంలో టమాట ధరలు భారీగా పెరగడం, ఉల్లి, పప్పుల ధరలు ప్రమాద ఘంటికలను మోగిస్తున్న వేళ ఆర్‌బిఐ సమీక్షా అత్యంత కీలకం కానుంది. ద్రవ్యోల్బణ కట్టడికి 2022 మే నుంచి 2022 ఫిబ్రవరి మధ్య కాలంలో కీలక వడ్డీ రేట్లను 250 బేసిస్ పాయింట్లు పెంచిన విషయం తెలిసిందే. ఈ దఫా వడ్డీ రేట్లను యథాతథంగా ప్రకటించే అవకాశం ఉందని నిపుణులు, పలు ఏజెన్సీలు అంచనా వేస్తున్నాయి.

1.13 కోట్ల బ్యాంక్ ఖాతాలు అనుసంధానం కాలేదు

ఉపాధి హామీ పథకంపై లోక్‌సభలో కేంద్రం

న్యూఢిల్లీ : గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 1,13,86,599 బ్యాంక్ ఖాతాలు ఇప్పటికీ ఆధార్ నెంబర్లతో అనుసంధానం కాలేదని గ్రామీణాభివృద్ధి శాఖ లోక్‌సభకు తెలిపింది. పారదర్శకతను పెంచి, జాబ్ కార్డుల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసి, తద్వారా అసలైన లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చేందుకే ఆధార్ అనుసంధానాన్ని చేపట్టామని వివరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ నెల 3వ తేదీ వరకూ 33.23 లక్షల జాబ్ కార్డులను తొలగించామని తెలియజేసింది. 'అస్సాం, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో అత్యధికంగా జాబ్ కార్డుల తొలగింపు జరిగింది. 2021-22లో 1,49,51,247 మంది, 2022-23లో 5,18,91,168 మంది కార్మికుల జాబ్ కార్డులను తొలగించడం జరిగింది. నకిలీలు, డూప్లికేట్లు, సరిగా లేని కార్డులు, పని చేయడం ఇష్టం లేని వారి కార్డులు, కుటుంబాలను శాశ్వతంగా పంచాయతీల నుండి తరలించిన వారి కార్డులు, చనిపోయిన వారి కార్డులను ప్రభుత్వం తొలగించింది' అని గ్రామీణాభివృద్ధి శాఖ వివరించింది.

BEFORE THE HON'BLE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BANGALORE
M.V.C. No. 4178/2022 (SCCH-23)

PETITIONERS: Sri. T. Lakshmidevi @ Tekumandha Lakshmidevi & others **-V/s-**
RESPONDENTS: Sri. P. Rajini kumar & another

NOTICE TO RESPONDENT No.1

To, **Sri. P. Rajini Kumar,** S/o. Venkateswarlu Major, R/o. D.No. 1-20/3, ST colony, Janapadu village, Piduguralla mandal,Guntur Dist. Andra Pradesh-522413.

WHEREAS, the petitioners have instituted the above claim petition against you and another claiming compensation of Rs. 40,00,000/- for the death of T. Manjunath S/o. T. Sreeramulu in a road traffic accident occurred on 18-5-2022 at about 5:30 AM, opposite to Velugu office, Naidupet town, Nellore dist, A.P with 1st respondent's Innova Car bearing registration No. AP-31-CA-0279. Thereby, you are hereby summon to appear in this court in, person or by a pleader on **05-09-2023** at 11:00 A.M answer the same, failing which the above petition will be disposed off exparte.

Given under my hand and the seal of the court on 08-08-2023.

By order of the court, Assistant Registrar, Court of Small causes, Bangalore.

Sri. T.V. RAMESH, Advocate
AMMA, 3rd Cross,
Adarshanagar, Malur.

తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్.
TMB Tamilnad Mercantile Bank Ltd Be a step ahead in life
U65110TN1921PLC001908
గొల్లపూడి బ్రాంచ్
3-2, డేటా కళ్యాణ మండం రోడ్, గొల్లపూడి, కృష్ణా జిల్లా

డిమాండ్ నోటీసు
SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) కింద

టు, **రుణగ్రహీత/ యజమాని/హామీదారు/తాకట్టుదారు: 1) శ్రీ. పంద్రువాడ భాస్కరరావు, తండ్రి వెంకట రమణమూర్తి పంద్రువాడ,** నెం.4-110-3, ఫ్లాట్ నెం.302, శరవణ రెసిడెన్సీ, పాత పోస్టాఫీసు రోడ్, గొల్లపూడి, కృష్ణా జిల్లా-521225. **2) శ్రీమతి పంద్రువాడ లక్ష్మి అమ్మాజీ, భర్త శ్రీ పంద్రువాడ భాస్కరరావు,** నెం.4-110-3, ఫ్లాట్ నెం.302, శరవణ రెసిడెన్సీ, పాత పోస్టాఫీసు రోడ్, గొల్లపూడి, కృష్ణా జిల్లా-521225.

డియర్ సర్/ మేడమ్,

ఖాతా. నెం.266700950100078 మా **గొల్లపూడి** బ్రాంచ్‌లో **శ్రీ.పందూరువాడ భాస్కరరావు మరియు శ్రీమతి పందూరువాడ లక్ష్మి అమ్మాజీ** పొందారు.

మీ అభ్యర్థన మేరకు, బ్యాంక్ తమ**గొల్లపూడి బ్రాంచ్** ద్వారా ఎప్పటికప్పుడు, రుణగ్రహీత/రుణగ్రహీతలకు షెడ్యూల్ ఏలో పేర్కొన్న వివరాల ప్రకారం వివిధ క్రెడిట్ సౌకర్యాలను మంజూరు చేసింది. మీరు, రుణగ్రహీతలుతిరిగిచెల్లించే బాధ్యతతో క్రెడిట్ సౌకర్యాలను పొందారు. క్రెడిట్ సౌకర్యాలు మరియు బ్యాంకుకు అనుకూలంగా అవసరమైన రుణ పత్రాలను అమలు చేసి, ఛార్జ్ సృష్టించారు.

తదుపరిగా రుణగ్రహీత(లు)/హామీదారులు/తాకట్టుదారులు కూడా షెడ్యూల్-బిలో సెక్యూరిటీగా పూర్తిగా వివరించబడిన ఆస్తికి సంబంధించి టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేయడం ద్వారా తనఖాని సృష్టించారు.

బ్యాలెన్స్ కన్ఫర్మేషన్ లెటర్‌లు మరియు రివైవల్ లెటర్‌లు మరియు ఇతర సెక్యూరిటీ డాక్యుమెంట్‌లను ఎప్పటికప్పుడు అమలు చేయడం ద్వారా పై లోన్ ఖాతా/(ల)లోని బాధ్యతను మీరు సక్రమంగా అంగీకరించారు. ఇంకా రుణఖాతా వ్యక్తిగతంగా నిల్ ద్వారా హామీ ఇవ్వబడింది. రుణగ్రహీత/రుణగ్రహీతలు అసలు రుణం మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ చేసిన ఫలితంగా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాలు/మార్గదర్శకాల ప్రకారం రుణ ఖాతా **27.07.2023** నాటికి **నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)**గా వర్గీకరించబడింది. ఎప్పటికప్పుడు జారీ చేయబడిన ఆస్తుల వర్గీకరణలకు సంబంధించిన మిమ్మల్ని పదే పదే అభ్యర్థనలు చేసినప్పటికీ, రుణగ్రహీతలు విఫలమయ్యారు మరియు చెప్పబడిన బకాయిలు/బాకీఉన్న బాధ్యతలను తిరిగి చెల్లించడంలో విస్మరించారు.

మీరు, రుణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారులు ఈ నోటీసు ద్వారా సెక్షన్ 13(2) ప్రకారం పూర్తిగా బ్యాంకుకు పూర్తి బాకాయిలు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు బ్యాంకుకు **31.07.2023** నాటికి **రూ.19,93,833.33** (రూపాయలు పంతొమ్మిది లక్షల తొంభై మూడు వేల ఎనిమిది వందల ముప్పైమూడు& ముప్పైమూడు పైసలు మాత్రమే)లను తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు. మీరు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఛార్జీలు మొదలైన వాటితో పాటు పైన పేర్కొన్న మొత్తంపై నెలవారీ వాయిదాలతో 11.35% తదుపరి వడ్డీని కూడా చెల్లించవలసి ఉంటుంది.

సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద మరియు చట్టంలోని ఇతర వర్తించే నిబంధనల క్రింద వివరించిన అన్ని లేదా ఏదైనా హక్కులను బ్యాంక్ ఉపయోగించుకుంటుంది, మీరుపైనపేర్కొన్న మొత్తాన్ని తదుపరి వడ్డీతో పాటు దానిపై అన్ని ఖర్చులు మరియు వ్యయాలతో బ్యాంకుకు తిరిగి చెల్లించడంలో విఫలమైతే, పై చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసును జారీ చేసిన తర్వాత ఇక్కడ షెడ్యూల్‌లో మరింత ప్రత్యేకంగా పేర్కొన్న పైన పేర్కొన్న ఆస్తులలో దేనినైనా అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయకుండా మీరు, రుణగ్రహీతలు/ గ్యారంటర్లు/ తనఖాదారులు నిరోధించబడ్డారు. బ్యాంక్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అటువంటి బదిలీ ఏదైనా బ్యాంక్ హక్కులను ప్రభావితం చేయదు మరియు అలాంటి బదిలీ ఏదైనా చెల్లదు.

SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)లోని ఆస్తుల విమోచనానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 8లోని నిబంధనలపై రుణగ్రహీత/ తనఖాదారు/ హామీదారు దృష్టిని ఇందుమూలంగా ఆహ్వానించడం జరిగింది.

సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బకాయిల మొత్తం, అతను చేసిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు పబ్లిక్ వేలం లేదా పబ్లిక్ లేదా ప్రైవేట్ ట్రిటీ నుండి కొటేషన్లు లేదా టెండర్‌ను ఆహ్వానించడం కోసం నోటీసు ప్రచురించే తేదీకి ముందు ఎప్పుడైనా సెక్యూర్డ్ రుణదాతకు టెండర్ చేయబడుతుంది. సురక్షితమైన ఆస్తుల లీజు, కేటాయింపు లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయడం-

1) సెక్యూర్డు ఆస్తిని లీజు అసైన్‌మెంట్ లేదా సెక్యూర్డు క్రెడిటార్ విక్రయం ద్వారా బదిలీ చేయకూడదు మరియు 2) ఒకవేళ, ఈ సబ్ సెక్షన్ కింద అటువంటి మొత్తాన్ని టెండర్ చేయడానికి ముందు, లీజు లేదా అసైన్‌మెంట్ లేదా ఆస్తిని విక్రయించడం ద్వారా బదిలీ చేయడానికి సెక్యూర్డుక్రెడిటార్ ఏదైనా చర్య తీసుకున్నట్లయితే, సదరూ సెక్యూర్డ్ క్రెడిటార్ తదుపరి చర్య తీసుకోరు. సదరు సెక్యూర్డు ఆస్తులను లీజు లేదాఅసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారాబదిలీ చేయడం కోసం. చట్టంలోని ఏదైనా ఇతర వర్తించే నిబంధనల ప్రకారం అవసరమనిభావించే ఇతర చర్యలు లేదా చట్టపరమైన చర్యలను ప్రారంభించే బ్యాంక్ హక్కుకు ఎలాంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడింది.

షెడ్యూల్-ఎ

క్ర. సం	ఖాతా నెంబరుతో వసతి స్వభావం	మంజూరు చేయబడిన(రూ.)	రుణ పత్రాల నిర్వహణ/ చివరి రినివల్ తేది	31.07.2023 నాటికి బాకీపడిన మొత్తం (రూ.)
1	టర్మ్ లోన్ (టిఎంబి హోమ్) (266700950100078)	20,00,000/-	08.08.2022	Rs.19,93,833.33
			మొత్తం	Rs.19,93,833.33

షెడ్యూల్-బి

శ్రీమతి పంద్రువాడ లక్ష్మి అమ్మాజీ భర్త పంద్రువాడ భాస్కర్ రావు వారిపేరున ఆర్ఎస్ నెం.561, ప్లాట్ నెం.28, ఎల్.పి.నెం.63/1982, డోర్ నెం.4-110/3, అసెస్‌మెంట్ నెం.11543, సరవణ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.302, రెండవ అంతస్తు, స్వాతి అపార్ట్‌మెంట్ ఎదురుగా, పాత పోస్ట్‌ఆఫీస్ రోడ్, గొల్లగూడి, విజయవాడ, క్రిష్ణ జిల్లా వద్దగల (ఉమ్మడి ఏరియాలు & అన్ని ఉమ్మడి హక్కులతో 20.00చ.అ.ల టు వీలర్ పార్కింగ్‌తోసహా) 780.00చ.అ.ల విస్తీర్ణపు ఫ్లాట్ ఏరియా మరియు 20.08చ.గ.లు (20.13చ.మీ.లు) (289.00చ.గ.లు/241.64చ.మీ.ల విడదీయలేని భాగంలో) విస్తీర్ణపు స్థలం యొక్క ఈక్విటిబుల్ తాకట్టు. **పూర్తి సైట్ కొరకు సరిహద్దులు:** ఉత్తరం: 33అ.లు, వెడల్పురోడ్-40.00అ.లు, దక్షిణం: ప్లాట్ నెం.6-40.00అ.లు, తూర్పు: ప్లాట్ నెం.27, 65.00అ.లు, పడమర: ప్లాట్ నెం.29, 65.00అ.లు. **ఫ్లాట్ కొరకు సరిహద్దులు:** ఉత్తరం: ఉమ్మడి కారిడార్& మెట్లు, దక్షిణం: ఫ్లాట్ నెం.303, తూర్పు: ఉమ్మడి కారిడార్, పడమర: ఒపెన్ టు స్కై.

తేదీ: 04.08.2023 సం/- అధీకృత అధికారి, తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్.
ప్రదేశం: గొల్లపూడి హైదరాబాద్ ప్రాంతం (గొల్లపూడి బ్రాంచ్ కోసం)

ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్
IKF FINANCE
నమోదిత కార్యాలయం: 40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎమ్.జి. రోడ్డు, విజయవాడ-520 010. ఫోన్ నెం. 0866-2474644.

స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కొరకు) రూల్ 8(1)

ఏదైతే మెసెర్స్ **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002, మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3 తో చదవబడిన సెక్షన్ 13(12) ప్రకారం అతనికి అందించబడిన అధికారాలను ఉపయోగించుకుంటూ **తేది 27 మే, 2023న డిమాండ్ నోటీసు జారీ చేశారు. పిలువబడిన రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు 1. కార్తికేయ వరల్డ్, దీని మేనేజింగ్ పాట్నర్, శ్రీలీలా వర్మ రెడ్డి ద్వారా ప్రాతినిధ్యం, 2. అల్ల రత్నా రెడ్డి, తండ్రి. వెంకటేశ్వరరెడ్డి,** ఇరువురి నివాసం : డో.నం.6-13-27, 13/1 లైన్, అరండల్‌పేట, గుంటూరు-522002, 3. ముక్కెన అచలయ్య, తండ్రి. లక్ష్మయ్య, డో.నం.5-6-23, శ్రీ శ్రీ రోడ్డు, నాగార్జున నగర్, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా-522403. నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి ఉన్న రూ.**44,24,955/-** (నలభై నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే) **LSVIJ02319-200156014** క్రింద, పేర్కొన్న నోటీసు తేది నుండి అందిన 60 రోజులలోగా చెల్లించమని కోరడమైనది.

రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలం అయినారు కనుక రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానికానికి తెలియజేయడమేమనగా సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ సెక్షన్ 13 (4) క్రింద సదరు ఆస్తిని దిగువసంతకందారుడు 5 అగస్ట్, 2023న స్వాధీనం చేసుకున్నారు. రుణగ్రహీత మరియు సాదారణ ప్రజానికానికి తెలియజేయడమేమనగా దిగువ ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని అలా జరిగినచో ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు రూ. 44,24,955/- (నలభై నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే) లోన్ ఎకౌంట్ నం.: **LSVIJ02319-200156014** వ్యతిరేకంగా, 30.04.2023 నాటికి బకాయితో తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు చెల్లించి జరుపవలెను.

"చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టిని ఆహ్వానిస్తారు, రుణగ్రహీత "ఐకెఎఫ్" యొక్క బకాయిలను అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి, నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా క్లియర్ చేస్తే అమ్మకం లేదా బదిలీ కోసం, "ఐకెఎఫ్" ద్వారా సెక్యూర్డ్ అసెట్స్ విక్రయించబడవు లేదా బదిలీ చేయబడవు మరియు సెక్యూర్డ్ అసెట్స్ బదిలీ లేదా అమ్మకం కోసం "ఐకెఎఫ్" ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోదు.

సెక్యూర్డ్ అసెట్ (స్థిరాస్తి) వివరణ

గుంటూరు జిల్లా, సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని సత్తెనపల్లి మున్సిపాలిటీ, నాగార్జున నగర్, బ్లాక్ నం.5, రెవెన్యూ వార్డు నం.1 వద్ద ఉన్న మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ రెసిడెన్షియల్ భవనం తో ఆర్.సి.సి. రూఫ్ జి+1 భవనంతో విస్తీర్ణం 238 చ.గ.లు. సత్తెనపల్లి యొక్క డో.నం.353/ఎ లో బయట విస్తీర్ణం ఎసి.2.94, కొత్త మూల్యాంకనం నం.1027001216, డో.నం.5-6-23/5 మరియు హద్దులు : **తూర్పు:** బజార్ 32 అ.లు., **దక్షిణం:** బజార్ 68 అ.లు., **పడమర:** తూల్లూరు బాల నారయ్య మరియు ఇతరుల ప్లాట్ కొరకు 9 అ.లు. పాసేజ్ 30.8 అ.లు., **ఉత్తరం:** కొర్రపాటి భ్రమరాంబ కాంపౌండ్ గోడ 68.9 అ.లు.

ప్రదేశం: విజయవాడ తేది: 05.08.2023 సం/- అధీకృత అధికారి ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
MANAPPURAM HOME FINANCE LTD.
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్: U65923K12010PIC039179
సమోదిత కార్యాలయం: IV/470A(పాతది)W/638A(కొత్తది) మణప్పురం హౌస్ వలపడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పొరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబాయి 400093, మహరాష్ట్ర. ఫోన్ నం.022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

స్వాదీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("యంఎహెచ్ఒఎఫ్ఐయన్") అధీకృత అధికారి అయిన దిగువసంతకందారుడు., సెక్యూరిటైజేషన్ ఆండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను పిలుస్తు నోటీసులో పేర్కొన్న మొత్తం సదరు నోటీసు తేదీ నుండి 60రోజుల్లోగా మొత్తాన్ని చెల్లించవలసిందిగా డిమాండ్ నోటీసు జారీచేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని చెల్లంచుటలో విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 9తో చదవబడే సదరు చట్టం లోని సెక్షన్ 13 (4) క్రింద అతను/ఆమెకి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారుడు ఇందులో దిగువ వివరించిన ఆస్తిని లాంఛన ప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని జరిపే ఏవేని లావాదేవీలు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు లోబడి ఉంటాయని తెలియపరుచుచున్నాము.

క్ర. సం	రుణగ్రహీత/సహా-రుణగ్రహీత పేరు/లోను ఖాతా నంబర్/శాఖ	సృష్టింబడిన వడ్డీ విషయంలో సెక్యూర్ అస్సెట్ వివరణ	డిమాండ్ నోటీసు పంపిన తేది & మొత్తం బకాయిలు	స్వాదీనత తేది
1	కనగల మార్తమ్మ, కొమరావల్లి ప్రియాంక, కనగల రాము/ MA90COLONS000005011261/ విజయవాడ.	ఆర్.ఎస్.నం.182-15, మూల్యాంకనం నం.2089, డో.నం.14-134/1, హరిజనవాడ, గన్నవరం, పి.ఓ.జి.వరం సెంటర్, కృష్ణా, ఆంధ్రప్రదేశ్, పిన్ : 521101.	15-05-2023 & Rs. 5,13,460/-	05-08-2023

తేది: 10 అగస్ట్, 2023
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
SMFG Grihashakti Nayi Asha. Naya Vishwas.
(గతంలో ఫుల్లెర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా పేరుగలది)
కార్పొరేట్ ఆఫీసు: 503&504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, బంద్ర (ఇ), ముంబయి-400 051, మహారాష్ట్ర.
రిజిస్టర్డు ఆఫీసు: మేఫ్ టవర్స్, 3వ అంతస్తు, పాత నం.307, కొత్త నం.165, పూనమల్లీ హై రోడ్, మదురవోయల్, చెన్నై-600 095, తమిళనాడు.

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") యొక్క నియమాల క్రింద.

క్రింది సంతకందారు **ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (గతంలో ఫుల్లెర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)(ఎస్ఎంఎఫ్‌జిఐహెచ్ఎఫ్‌సిఎల్) యొక్క అధీకృత అధికారిగా,** వ్యవహరిస్తూ చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీచేసి రూల్ 3తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజుల్లోగా** సదరు నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలను కోరబడినది. క్రింది సంతకందారు భావించునది ఏమనగా, రుణగ్రహీతలు డిమాండ్ నోటీసులను పొందుటకు నివారించారు, అందుకుగాను రూల్స్ ప్రకారం నోటీసును ఇంటి పరిసరాల్లో అతికించుట & ప్రచురించుట జరిపినారు. డిమాండ్ నోటీసులోని విషయాలు ఇందు దిగువ వివరించబడినవి:

రుణ ఖాతా నం. & రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల/ఆస్తి యజమానుల పేరు	సెక్షన్ 3(2) క్రింద డిమాండ్ నోటీసు తేది & పూర్తి బకాయి మొత్తాలు
01. ఎల్ఏఎన్: 605739510990293. 1. పీట్ల అంజలి తండ్రి **వెద్ద చిన్న అంజనప్ప, (రుణగ్రహీత), 2. పీట్ల సతీష్, (సహ-రుణగ్రహీత), 3. కుషి డిజిటల్స్ (సహ-రుణగ్రహీత), చిరునామా-1:** డోర్ నం.43-10-20, దాభకోట్ల రోడ్, అజిత్‌సింగ్‌నగర్, విజయవాడ, కృష్ణ, స్మైల్ హాస్పిటల్, విజయవాడ, ఆం.ప్ర.-520015.	తేది: 19.06.2023. **13.06.2023** నాటికి **రూ. 20,10,287/- (రూపాయలు ఇరువై లక్షల పది వేల రెండు వందల ఎనభై ఏడు మాత్రమే).** **ఎన్‌పిఏ తేది:** 08.05.2023
సెక్యూర్డ్ అసెట్స్/తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ: ఆర్ఎస్.నం. 512-7, 512-8తో గుంటూరు జిల్లా, చేబ్రోలు గ్రామపంచాయతీ ఏరియా& సబ్‌రిజిస్ట్రీ, పాతరెడ్డిపాలెం, బ్లాక్ నం.12, డోర్ నం.22-142, అసెస్మెంట్ నం. 1942, దానిపై భవనముతోపాటు 435.6చ.గ.లు లేదా 364.21చ.మీ.ల విస్తీర్ణపు సైటు. **సరిహద్దులు: తూర్పు:** పంచాయతి బజార్; **దక్షిణం:** పి. సల్లయ్య ఆస్తి; **పడమర:** పంచాయతి బజార్; **ఉత్తరం:** పంచాయతి బజార్.	

రుణగ్రహీతలను డిమాండ్ నోటీసులతో అనుసరించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది మరియు చెల్లింపుల రియలైజేషన్ తేదీ వరకు వర్తించబడు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, ఖర్చులు మరియు వ్యయాలతోపాటు ఈ ప్రచురణ తేది నుండి **60 రోజుల్లోగా** ఇందు పై పేర్కొన్న డిమాండ్ చేసిన మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది. రుణగ్రహీతలు గమనించాల్సింది: రుణగ్రహీతలచే తాకట్టుపెట్టిన సెక్యూర్డ్ అసెట్స్‌గా స్థిరాస్తి/ఆస్తుల పై సెక్యూర్డ్ డెట్స్‌ను రుణగ్రహీతలచేత సెక్యూర్డ్ క్రెడిటర్ **ఎస్ఎంఎఫ్‌జిఐహెచ్ఎఫ్‌సిఎల్** నుండి రుణ మొత్తాలను పొందియున్నారని దయచేసి గమనించండి. రుణగ్రహీతలు నిర్ణీత సమయంలోగా పూర్తిగా బకాయిలను చెల్లించుటలో విఫలంచెందినందున, **ఎస్ఎంఎఫ్‌జిఐహెచ్ఎఫ్‌సిఎల్** సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసుకొనుటకు, చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద హక్కులన్నింటిని వినియోగించుకొనుటతో రియలైజ్ చెల్లింపుల క్రింద చట్టం మరియు రూల్ క్రింద అందుబాటులోగల ఇతర రెమిడీ యొక్క ఇన్‌వోకింగ్ ద్వారా లేదా అమ్మకం రూపేనా దానిని బదిలీచేయుటకు అనుమతించబడరు. **ఎస్ఎంఎఫ్‌జిఐహెచ్ఎఫ్‌సిఎల్** అమ్మకం లేదా బదిలీకు అధికారాలను వినియోగించుటకు ముందు సెక్యూర్డ్ అసెట్స్‌ను అటాచ్& లేదా సీలు చేయు అధికారాలు కూడా కలిగియున్నారు. అదే విధంగా సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం జరుపబడును. మిగతా బకాయిల ను రాబట్టుటకు విడిగా లీగల్ ప్రొసీడింగ్స్ ప్రారంభించుటకు కూడా **ఎస్ఎంఎఫ్‌జిఐహెచ్ఎఫ్‌సిఎల్** అధికారాలు కలిగియుంటుంది. తాకట్టుపెట్టిన ఆస్తుల విలువ విషయంను **ఎస్ఎంఎఫ్‌జిఐహెచ్ఎఫ్‌సిఎల్** కు బకాయిల క్రింద చెల్లించబడును. దీనికి తోడు ఏదేని ఇతర చట్టం క్రింద **ఎస్ఎంఎఫ్‌జిఐహెచ్ఎఫ్‌సిఎల్** కు అందుబాటులోగల అన్ని ఇతర రెమెడీసును స్వతంత్రను పాటించును.

సెక్యూర్డు అసెట్సును విడిపించుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షను 13(8)పై మరియు తదుపరి చట్టం యొక్క సెక్షను 13(13)కు తదుపరి రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది, ఏదైతే **ఎస్ఎంఎఫ్‌జిఐహెచ్ఎఫ్‌సిఎల్** యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేనిదే, సెక్యూర్డు అసెట్సు దేనినైనా అమ్మకం, లీజు లేదా ఇతర రూపాల (వ్యాపారం యొక్క సాధారణ కోర్సులో ఇతరత్రా) రూపేనా బదిలీచేయుట లేదా సెక్యూర్డు అసెట్సుతో లావాదేవీలు జరుపుట లేదా కూల్చుట నుండి రుణగ్రహీత నిషేదింపబడినారు మరియు పై విధానాన్ని పాటించనియో, సదరు చట్టం యొక్క సెక్షన్ 20 క్రింద శిక్షకు గురికాగలరు. డిమాండ్ నోటీసు కాపీని క్రింది సంతకందారు నుండి సేకరించవచ్చును మరియు రుణగ్రహీతలు దానిని అవసరమనుకొంటే క్రింది సంతకందారు నుండి ఏదేని పనిదినమున పనివేళల్లో సేకరించవచ్చును.

సం/-
ప్రదేశం: గుంటూరు, ఆం.ప్ర. అధీకృత అధికారి,
తేది: 10.08.2023 ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (గతంలో ఫుల్లెర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

ICICI Home Finance
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా
శాఖ కార్యాలయం: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010
శాఖా కార్యాలయం : 54-20-1బి, యూనిట్ నం.4, 3వ అంతస్తు, సూర్య ప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డు నం.2, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007.

[రూల్ 8(6)కు నిబంధన చూచుట]

స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యురిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్దతిన" మరియు "ఏదిఏమైనా ఆవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/హామీదారులు/ చట్టబద్ధ వారసుల పేరు, లోను ఖాతా నం.	ఏవైనా తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు,	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర / బయానా మొత్తం	ఆస్థి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	చంద్రపతి వెంకట చంద్ర శేఖరరావు (రుణగ్రహీత), రాజ్యలక్ష్మి సుజాత చంద్రపతి (సహ రుణగ్రహీత) న్యూ ఎ జె టెక్స్‌టైల్స్ (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం.: **LHVJW00001300931**	ఆంధ్రప్రదేశ్-520002, విజయవాడ, జాగీరు మంచవరం, ప్రశాంతి నగర్ వద్ద ఉన్న ఎన్ టి ఎస్ నం.3లో ప్లాట్ నం.30, రెవెన్యూ వార్డు నం.16, బ్లాక్ నం.1, 2, డో.నం.21-19-5 వద్ద, మూల్యాంకనం నం.1073235135.	Rs. 47,70,240/- July 31, 2023	Rs. 30,39, 930/- / Rs. 3,04, 000/-	August 22, 2023 11:00 AM- 03:00 PM	August 29, 2023 02:00 PM- 03:00 PM
2.	సుబ్బారావు తుమటి (రుణగ్రహీత) రజిని కుమారి తుమటి (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం.: **LHVJW00001298197**	ప్లాట్ నం.57 క్వీన్ పార్క్, ఆర్ ఎస్ నం.146/4, 146/5, 146/7, ఎల్ పి నం.146/2015/విజెడ్ఎ, చంద్రలపాడు మండలం, కోనయపాపాలెం గ్రామ పంచాయతీ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521183.	Rs. 9,47,393/- August 02, 2023	Rs. 4,77, 360/- / Rs. 47,740/-	August 22, 2023 11:00 AM- 03:00 PM	August 29, 2023 02:00 PM- 03:00 PM

మా వేలం ఏజెన్సీ గ్లోబ్‌టెక్ వెబ్‌సైట్ (**URL Link-https://BestAuctionDeal.com**) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. 28 అగస్ట్, 2023న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.

కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010 లేదా 28 అగస్ట్, 2023న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే అప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010 లేదా 28 అగస్ట్, 2023న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి విజయవాడ, కృష్ణ వద్ద చెల్లించాలి.

తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 7021072869 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను లేదా మా సేల్స్ అండ్ మార్కెటింగ్ పాట్నర్ నెక్సెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.

అధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, **https://www.icicihfc.com/** దయచేసి చూడండి..

తేది: 10 అగస్ట్, 2023 అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ, కృష్ణ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

సంపాదకీయం

అమెజాన్ పరిరక్షణ

వాతావరణ సంక్షోభం తీవ్రంగా ముంచుకొస్తున్న తరుణంలో అమెజాన్ అడవుల పరిరక్షణ కోసం దక్షిణ అమెరికా దేశాలు ఒక ఒప్పందానికి రావడం ఆహ్వానించదగిన పరిణామం. బ్రెజిల్‌లోని బెలెమ్ నగరంలో సమావేశమైన ఈ దేశాల నేతలు అమెజాన్ పరిరక్షణ కోసం ఒక కూటమిగా వ్యవహరించాలని నిర్ణయించడం ఒక ముందడుగుగా చెప్పవచ్చు. నిజానికి అమెజాన్ కోపరేషన్ ట్రీటీ ఆర్గనైజేషన్ (ఎసిటిఓ) పేరుతో ఈ దేశాలు కొన్ని దశాబ్దాల క్రితమే ఒక కార్యాచరణను రూపొందించుకున్నప్పటికీ అడుగుముందుకు పడలేదు. 14 సంవత్సరాలుగా ఈ దేశాలు ఒక్కసారి కూడా సమావేశం కాలేదు. దీనిని బట్టే అమెజాన్ విధ్వంసం ఏ స్థాయిలో జరిగిఉంటుందో అర్థం చేసుకోవచ్చు. బ్రెజిల్ నూతన అధ్యక్షుడు లూలా డసిల్వా చొరవతో జరిగిన తాజా సమావేశంలో కొన్ని భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పటికీ అమెజాన్ అడవుల పరిరక్షణ విషయంలో ఏకాభిప్రాయం వ్యక్తం కావడం, దాని కోసం కలిసి పనిచేయాలని నిర్ణయించడం, ఈ కృషికి కలిసి రావాలని అమెరికాతో సహా ఇతర ధనిక దేశాలను సంయుక్తంగా కోరడం వంటి అంశాలు పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో కీలకంగా మారనున్నాయి.

ఏడాదికి సగటున 3,800 చదరపు మైళ్ల అమెజాన్ అడవి విధ్వంసానికి గురవుతోంది. గత శతాబ్ద కాలంలో 20 శాతం ఈ అడవుల విస్తీర్ణం తగ్గింది. ఫలితంగా మూలవాసులైన స్థానిక తెగల ప్రజల ఉనికి సైతం ప్రశ్నార్థకంగా మారింది. లూలాకు ముందు బ్రెజిల్ అధ్యక్షుడిగా ఉన్న బోల్సనారో కార్పొరేట్ శక్తులతో చేతులు కలిపి పెద్ద ఎత్తున అమెజాన్ విధ్వంసానికి పాల్పడ్డారు. అభివృద్ధి పేరుతో ఆయన అటవీభూమిలో విచ్చలవిడిగా మైనింగ్ కార్యక్రమాలకు అనుమతిచ్చారు. 1970వ దశకం నుండి ఉన్న పర్యావరణ చట్టాలను నీరుగార్చారు. ఆయన నాయకత్వంలోని చివరి ఏడాది (2022)లోనే 50 లక్షల ఎకరాల్లోని అడవులను నరికివేశారంటే ఏ స్థాయిలో విధ్వంసం సాగిందో అర్థం చేసుకోవచ్చు. ఈ నరికివేత ప్రభావం బ్రెజిల్‌పై తీవ్రంగానే పడింది. అతివృష్టి, అనావృష్టులతో ఆ దేశం అతలాకుతలమైంది. ఈ ఏడాది జనవరిలో అధికారం చేపట్టిన లూలా మైనింగ్‌ను నియంత్రించడంతో పాటు, స్థానిక ప్రజలను చైతన్యం చేయడం ద్వారా నరికివేత వేగానికి కళ్లెం వేయగలిగారు. 2030 నాటికి అమెజాన్ నరికివేతను నూరుశాతం అరికట్టాలని లక్ష్యంగా ప్రకటించారు. బెలెమ్ నగరంలో జరిగిన దక్షిణ అమెరికా దేశాల సమావేశ ప్రారంభంలో భద్రమైన భవిష్యత్‌కోసం అమెజాన్‌ను కాపాడుకుని తీరాల్సిందేనన్న లూలా ఉద్ఘాటన వాతావరణ మార్పులపై ఆయన నిబద్ధతకు నిలువెత్తు దర్పణం పడుతోంది.

భూ గోళపు ఊపిరితిత్తులుగా ప్రసిద్ధి కెక్కిన అమెజాన్ అడవుల్లో 30 లక్షల రకాల జంతు జాతులు, 2,500 రకాల వృక్ష జాతులు ఉన్నాయి. భూమి మీద ఉన్న వృక్ష జాతుల్లో మూడవ వంతు ఈ అడవుల్లోనే ఉన్నాయి. 'ఇంటర్ గవర్నమెంటల్ సైన్స్ – పాలసీ ప్లాట్‌ఫామ్ ఆన్ బయో డైవర్సిటీ అండ్ ఎకో సిస్టమ్ సర్వీసెస్ –ఐపిబిఇఎస్) నివేదిక ప్రకారం అమెజాన్ విధ్వంసం కారణంగా పది లక్షల జంతుజాతుల ఉనికి ప్రమాదంలో పడింది. వీటిలో కొన్ని ఇప్పటికే కనపడకుండా పోయాయి. ఈ పరిణామం ఇదే మాదిరి కొనసాగితే భూమిమీద జీవరాశి ఉనికే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది. అందుకే మానవుడితోపాటు సమస్త జీవజాల మనుగడకు అమెజాన్ పరిరక్షణ అత్యంత కీలకం. అయితే, లాభాపేక్షతో కార్పొరేట్లు విచ్చలవిడిగా అడవుల విధ్వంసానికి పాల్పడుతున్నారు. మనుగడ కోసం అమెజాన్ అడవులపైనే ఆధారపడిఉన్న దేశాల అంతర్గత వ్యవహారాల్లో తరచూ జోక్యం చేసుకుంటూ, రాజకీయంగా, ఆర్థికంగా పెత్తనం చెలాయించే అమెరికా అడవులను ధ్వంసం చేస్తున్న కార్పొరేట్లకే అండగా నిలుస్తోంది. స్థానిక రాజకీయ నాయకులను లొంగదీసుకుని వారికి అనుకూలంగా చట్టాలు చేయించడంతో పాటు, ఆయుధాలనూ సరఫరా చేస్తోంది. ఇంధన వనరుల అన్వేషణ, వినియోగం వంటి ఒకటి, రెండు అంశాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పటికీ అడవుల పరిరక్షణ విషయంలో దక్షిణ అమెరికా దేశాలు తమ నిర్ణయాన్ని గట్టిగానే వినిపించాయి. ఇప్పుడు సమావేశం జరిగిన బెలెమ్ నగరంలోనే 2025లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో వాతావరణ మార్పులపై కీలక సమావేశం జరగనుంది. మిగిలిన ప్రపంచదేశాలు తాజా నిర్ణయాల స్ఫూర్తిని అందుకుని ఆ సమావేశంలో ఎలా ప్రతిస్పందించనున్నాయో చూడాల్సిఉంది.

మహనీయుల మాట

మన గొప్పతనం ఎప్పుడూ పడిపోకుండా ఉండడంలో లేదు. మనం పడిపోయిన ప్రతిసారి రెట్టించిన శక్తితో లేవడంలోనే ఉంది.

- కన్ఫ్యూసియస్

అదానీ గంగవరం పోర్టు - నిలువు దోపిడీ

సందర్భం

డా॥ బి.గంగారావు

గత నెలరోజులుగా అదానీ గంగవరం పోర్టులో 516 మంది నిర్వాసిత కార్మికులు వేతనాల పెంపుకోసం, అక్రమంగా తొలగించిన వారిని విధుల్లో తీసుకోవాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలనే ప్రధాన డిమాండ్లతో పోరాటం చేస్తున్నారు. నిర్వాసిత కార్మికులంటే గంగవరం పోర్టు నిర్మాణంలో గ్రామాలు, భూములు, జెట్టిని, మత్స్య ఉపాధిని, సముద్ర తీరంపై ఉన్న హక్కులను పోగొట్టుకున్నవారు. నష్ట పరిహారంగా 600మందికి నిర్వాసిత కోటా క్రింద పోర్టులో ఉద్యోగాలిచ్చారు. మొదట్లో 500 మందికి, ఐదేళ్ళ క్రితం మరో 100 మందికి పర్మినెంట్ ఉపాధి పేర ఉద్యోగాలు కల్పించారు. పేరుకే పర్మినెంట్ . వేతనాలు చూస్తే అత్యంత ఘోరం. 15 ఏళ్ళ సర్వీసు ఉన్నా యింకా రూ. 3700లే బేసిక్. మొత్తం వీరి జీతాలు చూస్తే 13వేల నుండి 18 వేల వరకు మాత్రమే. 5ఏళ్ళ క్రితం చేరిన నిర్వాసిత కార్మికులకైతే 9వేల రూపాయిలే. వేతన పెంపుపై చర్చలు ఉండవు. పేస్కేళ్ళు, మెడికల్ సౌకర్యం ఉండవు. మొత్తం అదానీ దయాదాక్షణ్యమే.

వేధింపులు, తొలగింపులు అన్నీ యిన్నీ కాదు. యూనియన్ పెట్టినందుకు అధ్యక్ష, కార్యదర్శులను ఉద్యోగాల నుండి తొలగించారు. రూ.50ల విలువ గల రెండు బోల్టులు తీసుకెళ్ళాడన్న నెపాన్ని మోపి కార్మికుడిని తొలగించారు. డ్యూటీలో నిద్రపోయారని, డ్యూటీ పాయింట్‌లో లేరని, పక్క సెక్షన్‌కి వెళ్ళాడని ఇలా ఏదో ఒక వంకతో పలువురిని తొలగించటం, సస్పెన్షన్ చేయటం, మెమోలివ్వ టం నిత్య కృత్యంగా మారాయి. ఇటీవల కార్మికులను బెదిరిస్తూ యాజమాన్యం వాట్సప్ ద్వారా పంపిన బెదిరింపు నోటీసును ప్రశ్నించినందుకు యూనియన్‌లో చురుగ్గా ఉండే కార్మికుడిని ఉద్యోగం నుండి తొలగించారు. ఇప్పుడు సమ్మెలో ఉన్న ప్రధాన నాయకులను నల్గురిని గురిని తొలగించారు.

అత్యంత క్రూరమైన స్టాండింగ్ ఆర్డర్స్‌ను కార్మికుల పై అమలు చేస్తున్నారు. ప్రభుత్వ కార్మిక చట్టాలన్నింటిని ఇది ధిక్కరిస్తున్నది. ఏ చిన్న పొరపాటు చేసినా, చేయకపోయినా తొలగించే విధంగా క్లాజు విధించారు. ఉదాహరణకు ఇన్‌ఛార్జీ అనుమతితో ఒకరోజు ఇద్దరు కార్మికులు డ్యూటీ షిఫ్ట్ మార్చుకున్నారనే కారణంతో ఉద్యోగాల నుండి తొలగించేశారు. పోర్టులో అన్నంతినేటప్పుడు కిందవేసుకొని కూర్చునేందుకు రెండు గోనె సంచులు తీసుకున్నందుకు దొంగతనం మోపి ఉద్యోగం నుండి తొలగించారు. కార్మికులను సస్పెన్షన్ చేసి 24 గంటల్లో సమాధానం యివ్వమని అడుగుతారు. కార్మికుడు ఇచ్చే సమాధానం తీసుకోరు. సమాధానం ఇవ్వలేదని ఉద్యోగం నుండి తీసేస్తున్నారు.

అంతేకాక కార్మికులను విచ్చలవిడిగా దోపిడీ చేయడానికి రెండు రకాల మోసకారి పద్ధతులను అవలంబిస్తున్నది. గంగవరం పోర్టు ప్రైవేట్ లిమిటెడ్ పేర కంపెనీ యాక్ట్ క్రింద పోర్టును రిజిస్టర్ చేశారు. కానీ ఉద్యోగ రిక్రూట్ కొరకు షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ క్రింద గంగవరం పోర్టు సర్వీసెస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ అనే మరో అనుబంధ సంస్థను రిజిస్టర్ చేశారు. వేతనాలన్నీ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ క్రింద మాత్రమే చెల్లిస్తారు. కంపెనీ యాక్ట్‌ను అమలు చేయరు. నిర్వాసితులందరిని గంగవరం పోర్టు సర్వీసెస్ కిందే పరిగణిస్తున్నారు. మొత్తం పోర్టు క్రింద 2600 మంది కార్మికులు పనిచేస్తుంటే 1900 మంది పోర్టు సర్వీసెస్ కంపెనీ క్రిందే ఉన్నారు. ఇది చట్టవ్యతిరేకం అన్నా ఈ దోపిడీ పద్ధతినే కొనసాగిస్తున్నది. ఇక కాంట్రాక్టు కార్మికుల పరిస్థితి అత్యంత ఘోరం.వీరిలో అత్యధిక మంది రోజువారి కూలీలుగా రూ. 200 నుండి 300లకు పనిచేసే వారే.

> కార్మికులను విచ్చలవిడిగా దోపిడీ చేయడానికి రెండు రకాల మోసకారి పద్ధతులను అవలంబిస్తున్నది. గంగవరం పోర్టు ప్రైవేట్ లిమిటెడ్ పేర కంపెనీ యాక్ట్ క్రింద పోర్టును రిజిస్టర్ చేశారు. కానీ ఉద్యోగ రిక్రూట్ కొరకు షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ క్రింద గంగవరం పోర్టు సర్వీసెస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ అనే మరో అనుబంధ సంస్థను రిజిస్టర్ చేశారు. వేతనాలన్నీ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ క్రింద మాత్రమే చెల్లిస్తారు. కంపెనీ యాక్ట్‌ను అమలు చేయరు. నిర్వాసితులందరిని గంగవరం పోర్టు సర్వీసెస్ కిందే పరిగణిస్తున్నారు. మొత్తం పోర్టు క్రింద 2600 మంది కార్మికులు పనిచేస్తుంటే 1900 మంది పోర్టు సర్వీసెస్ కంపెనీ క్రిందే ఉన్నారు. ఇది చట్టవ్యతిరేకం అన్నా ఈ దోపిడీ పద్ధతినే కొనసాగిస్తున్నది.

పోర్టు మొత్తం నిరంతరం పోలీసు నిఘాతో ఉంటుంది. కార్మికులను భయభ్రాంతులను చేయటానికి ఆందోళనలు, పోరాటాలు చేయకుండా నిరోధించటానికి, కార్మిక సంఘంలో ఉండకుండా చేయటానికి పోర్టు యాజమాన్యం ప్రారంభం నుండి మాజీ పోలీసు అధికారులను ఉపయోగిస్తున్నది. డిజిపి, ఐజి, డిఐజి, ఎస్పి, డిఎస్‌పి వంటి హోదాల్లో పని చేసిన అనేక మంది పోలీస్ ఉన్నతాధికారులు నేడు గంగవరం పోర్టులో పనిచేస్తున్నారు. పోర్టు చుట్టూ ఉండే పోలీసు స్టేషన్‌లన్నీ వీరి చేతుల్లోనే ఉంటాయి. కార్మికులు ఆంధోళనయత్నస్తే చేస్తే విశాఖ పోలీసులంతా క్షణాల్లో అదానీ పోర్టు వద్ద ఉంటారు. సంఘంలో చురుగ్గా ఉంటే ఇళ్ళకెళ్ళి బెదిరిస్తారు. వారి ఇళ్ళ వద్ద నిఘా పెడతారు. తప్పుడు కేసుల్లో ఇరికిస్తారు. ఇన్ని విధాలుగా కార్మికులను అదానీ యాజమాన్యం వేధిస్తున్నది.

చట్టాలను, ఉన్నతాధికారులను ఏ ఒక్కరిని ఆదానీ యాజమాన్యం లెక్కచేయడంలేదు. కార్మికశాఖను పూర్తిగా తన గుప్పిట్లో పెట్టుకుంది. నిర్వాసిత కార్మికుల సమస్యలపై కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి జీతాలుపెంచాలని ఆదేశిస్తే దానిని పెడచెవిన పెట్టారు.స్థానిక ఎంఎల్ఎ, పరిశ్రమల మంత్రి చేతులెత్తేశారు.వైసిపి పెద్దలైన వై.వి.సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణా రెడ్డి గార్లని కలిసి విన్నవిస్తే మేమేం చేయలేం ముఖ్యమంత్రి అదానీ తో మాట్లాడుతున్నారని చెప్పారు. చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళినా అదానీని ఒక్కమాట కూడ అనే సాహసం చేయలేకపోతున్నారు. అడుగడుగునా ఈ పార్టీలు అదానీకి లొంగుబాటు ప్రదర్శిస్తూ కార్మికులకు హాని చేస్తూ అదానీ ఎడల తమ ప్రభుభక్తిని చూపుతున్నాయి.

లాభాలు చూస్తే భారీగా ఉన్నాయి. అతితక్కువ కాలంలోనే 30 మిలియన్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్ స్థాయికి గంగవరం పోర్టు ఎగబాకింది. 3 బెర్తులతో ప్రారంభించి నేడు 10 బెర్తులతో 64 మిలియన్ టన్నుల సామర్థ్యానికి విస్తరించింది. 2021–22లో రూ.1206 కోట్ల టర్నోవర్ సాధించింది. రూ.796 కోట్లు మార్జిన్ లాభాలతో రూ.640 కోట్ల నికర లాభాలు ఆర్జించింది. మొత్తం టర్నోవర్‌లో కార్మికుల జీతాలకు చెల్లించింది మాత్రం కేవలం 6శాతంలోపే. ఎంత తీవ్రస్థాయిలో కార్మికులను అదానీ దోపిడి చేస్తున్నారో ఈలెక్కలు తెలియజేస్తున్నాయి. ఇవి కూడ యాజమాన్యం ప్రకటించినవి మాత్రమే.

గంగవరం పోర్టును విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ నిర్మించి ఉన్నట్లయితే నేడు ఈ దుస్థితి ఉండేదే కాదు. మంచి వేతనాలతో కూడిన ఉపాధి వచ్చేది. కార్గోహ్యాండ్లింగ్ పెరిగే కొద్ది శాశ్విత ఉద్యోగాలు కూడా పెరిగేవి. గాజువాక మరింత అభివృద్ధి అయ్యేది. పోర్టు వల్ల స్టీల్‌ప్లాంట్ ఏడాదికి అదనంగా రూ.500కోట్లకు పైగా లాభాలు ఆర్జించేది.

కానీ మొదటి నుండి స్టీల్‌ప్లాంట్ కు పాలకులు ద్రోహం చేస్తూనే వస్తున్నారు. గంగవరం పోర్టును స్టీల్‌ప్లాంట్ సొంత నిధులతో శాటిలైట్ పోర్టును నిర్మిస్తామని ఆనాటి తెలుగుదేశం, కేంద్రంతోని బిజెపి ప్రభుత్వం అనుమతి కోరింది. గంగవరం పోర్టును స్టీల్‌ప్లాంట్ నిర్మించటం ద్వారా ఎగుమతులకు ఇబ్బందిలేకుండా ఉంటుందని, ప్లాంట్ విస్తరణకి ఎంతో దోహదపడుతుందని తద్వారా వందలకోట్లు ఆదాయం మిగులుతుందని తెలియజేసింది. అయితే ఆనాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు అంగీకరించలేదు. విశాఖపట్నం పోర్టు ట్రస్టు గంగవరం పోర్టును తామే నిర్మిస్తానని ప్రభుత్వాలను కోరింది. ఈ ప్రతిపాదనను కూడా తిరస్కరించారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వమైనా సొంత నిధులతో పోర్టును నిర్మిస్తే ఉపయోగం ఉంటుందని అనేక మంది మేధవులు ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి సూచించారు. దీనిని పెడచెవి పెట్టారు.

చివరికి డివిఎస్ రాజు అనే ఆయనకు గంగవరం పోర్టును కట్టబెట్టారు. ఈయన సత్యం కంప్యూటర్స్ అధినేత భారీ కుంభకోణానికి పాల్పడిన సత్యం రామలింగరాజు బావ. ఈయన కూడా ఈకుంభకోణంలో పాత్రధారే. అమెరికాలో జరిగిన ఒక కుట్ర కేసులో కొంతకాలం ముద్దాయిగా ఉన్నాడు.

దేశంలో పోర్టు రంగంలో గుత్తాధిపత్యం సాధించాలనేది అదానీ పథకం. అందులో భాగంగా కేంద్ర బిజెపి ప్రభుత్వ అండతో దేశంలోని ప్రభుత్వ పోర్టులతో పాటు ప్రైవేట్ ప్రాంతీయ పోర్టులన్నింటిని తన వశం చేసుకోవటానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కరోనా కాలంలో ఆంధ్ర రాష్ట్రంలో ప్రాంతీయ పెట్టుబడి దార్ల అధీనంలో వున్న గంగవరం, కష్ణపట్నం పోర్టులను సీబీఐ, ఐటీ, ఈడీ సంస్థలను ఉపయోగించి బలవంతంగా తన వశం చేసుకున్నారు. ప్రైవేట్ రంగంలో గుజరాత్‌లోని అదానీ ముంద్ర పోర్టు తరువాత అతి పెద్ద పోర్టులు గంగవరం, కష్ణపట్నం పోర్టులు. ఈ రెండు పోర్టులు స్వాధీనం చేసుకోకుండా అదానీ దక్షిణ కోస్తా రాష్ట్రాల సముద్ర వ్యాపారంలో తన ఆధిపత్యాన్ని చెలాయించడం కష్టం. గంగవరం పోర్టును స్వాధీనం చేసుకోవటం ద్వారా విశాఖ పోర్టుపై ఆధిపత్యం చెలాయించడం తో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ ను కూడా కబలిం చొచ్చనేది అదానీ కుట్ర. అందుకనే రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా లొంగదిసుకొని గంగవరం పోర్టులో రాష్ట్రానికి వున్న 10.4 శాతం వాటాను కూడా లాగేసు కున్నారు.

ఇప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అస్థిర పాల్జేసే కుట్రలకు మోడీ – అదానీ ద్వయం తెరలేపారు. ప్లాంట్‌కు ఉత్పత్తి కి తీవ్ర ఆటంకాలు సష్టించి దివాలా తీయించే చర్యలకు ఒడిగట్టారు. ఎందుకంటే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పూర్తిగా అమ్మేయాలని గత రెండున్నరేళ్లగా మోడీ సాగిస్తున్న ప్రయత్నాలు ఉక్కు పరిరక్షణ ఉద్యమం వల్ల ముందుకెళ్లడం లేదు. దీంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను దొంగ దెబ్బ తీయటానికి పూనుకున్నారు. గత కొన్ని రోజులుగా విశాఖ స్టీల్ ప్లాంట్ విదేశాలనుండి ఓడల ద్వారా దిగుమతి చేసుకునే బొగ్గును చార్జీల బకాయిల పేర దిగుమతి చేయకుండా తీవ్ర ఆటంకాలు సష్టిస్తున్నారు. మరో రెండేళ్ల పాటు అమల్లో వున్న ఒప్పందాన్ని కూడా ఖాతరు చేయడం లేదు. గంగవరం పోర్టు లో దిగుమతి అయిన బొగ్గును కూడా స్టీల్ ప్లాంట్ లోకి కన్వేయర్ బెల్ట్ ద్వారా సరఫరా కాకుండా ఉత్పత్తిని దెబ్బతీస్తున్నారు. స్టీల్ ఉత్పత్తిలో బొగ్గ చాలా ముఖ్యమైన ముడి పదార్థం. మోడీ – అదానీ కుట్రల వల్ల స్టీల్ ప్లాంట్ నేడు ముడి సరుకు, ఉత్పత్తి సమస్యలతోపాటు తీవ్ర ప్రమాధకర పరిస్థితులను ఎదుర్కొంటున్నది. విశాఖ పోర్టు కార్గొను కూడా దౌర్జన్యంగా లాగేసుకుంటూ పోర్టుకి నష్టం చేస్తున్నది. గత అనేక ఏళ్ళుగా ఇండియాన్ ఆయిల్ కార్పొరేషన్‌తో విశాఖపట్నం పోర్టు ఒప్పందం చేసుకొని లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పిజి)ను దిగుమతి చేస్తున్నది. నరేంద్ర మోడీ ప్రభుత్వం ద్వారా ఐఓసి అధికారుల మీద ఒత్తిడి తీసుకొచ్చి అక్రమంగా ఈ కార్గోను అదానీ తన పోర్టుకి మళ్లించుకున్నాడు. ఈవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ వనరులను , ఖనిజ సంపదను, కార్మిక శ్రమశక్తిని కార్పొరేట్ శక్తులు కొల్లగొడుతూ అపర కుబేర సంస్థలుగా మారుతున్నాయి. ప్రజల ఆర్థిక స్థితిన్ని దేశాభివృద్ధిన్ని చావుదెబ్బతీస్తున్నాయి. ఈకార్పొరేట్ శక్తులకు, వాటితో మిలాఖత్ అయిన పాలక పార్టీల నుండి దేశాన్ని విముక్తి చేస్తేనే దేశానికి, ప్రజలకు భవిష్యత్ ఉంటుంది.

/ వ్యాసకర్త సెల్ ★ 9490098792 /

చైనాపై అమెరికా సరికొత్త ప్రచార దాడి!

అంతర్జాతీయం

ఎం. కోటేశ్వరరావు

పెట్టుబడిదారీ విధానాన్నే అస్త్రంగా మార్చి అమెరికాను దెబ్బ తీసేందుకు చైనా ఎలా ప్రయత్నిస్తున్నదో చూడండి, మన పెట్టుబడులనే మన నాశనానికి వాడుతున్నది–అంటూ అమెరికాలో విశ్లేషకులు కొందరు అక్కడి పాలక వర్గాన్ని హెచ్చరించారు. ఇది ఒకరిద్దరి అభిప్రాయం అనుకుంటే పొరపాటు. అమెరికాలో పెట్టుబడిదారీ విధానం మీద తలెత్తిన ఆగ్రహాన్ని పక్కదారి పట్టించేందుకు అక్కడి పాలకవర్గ మేధావులు ముందుకు తెచ్చిన సరికొత్త ప్రచారదాడిలో అదొక అస్త్రం. అదే విధంగా అమెరికా స్కూళ్లలో చైనా ప్రవేశించి కమ్యూనిస్టు పాఠాలు చెబుతున్నదని ఆధారంలేని ఆరోపణలతో ఒక నివేదికను విడుదల చేశారు. ఈ రెండూ అక్కడి పాలకవర్గంలో ఉన్న చైనా వ్యతిరేకత, కమ్యూనిస్టు వ్యతిరేకతను జనం మెదళ్లలోకి ఎక్కించే ప్రయత్నం కనిపిస్తున్నది.

విశ్లేషకుల కథన సారం ఇలా ఉంది. "ప్రపంచ పెట్టుబడిదారీ విధానానికి కమ్యూనిస్టు సిద్ధాంత మార్గదర్శకత్వంలో పని చేసే చైనా నుంచి ముప్పు తీవ్రం అవుతున్నది. అందువలన దానితో ఆర్థిక లావాదేవీలను పున: విశ్లేషణ చేసుకోవాల్సిన అత్యవసరం ఎప్పటి కంటే మరింత పెరిగింది. అమెరికా పెట్టుబడులతో అపార సంపదను చైనా పోగేసుకుంది. మన స్వంత పెట్టుబడిదారీ వ్యవస్థను మన వ్యతిరేక ఆయుధంగా మార్చింది. పెన్షన్ నిధులు, ఇతర మార్గాల ద్వారా దాదాపు పది కోట్ల మంది అమెరికన్లు తమకు తెలియకుండానే తమను దెబ్బతీసే ఆర్థిక ప్రత్యర్థి చైనాలో పెట్టుబడులు పెట్టారు.ప్రపంచాధిపత్యం కోసం చూస్తున్న దాని మిలిటరీ బలపడేందుకు అవకాశం కల్పించారు. ఆర్థిక సరళీకరణను ప్రారంభించిన 1978 నుంచి చైనా ఒక పద్ధతి ప్రకారం పశ్చిమ దేశాల పెట్టుబడి మార్కెట్లను లక్ష్యంగా చేసుకుంది. చైనా కమ్యూనిస్టు పార్టీపై అమెరికా పార్లమెంటు ఏర్పాటు చేసిన సెలెక్ట్ కమిటీ ముందు సాక్ష్యమిచ్చిన పెట్టుబడి మార్కెట్ల భద్రతా కమిషనర్ రోజర్ రాబిన్సన్ మాట్లాడుతూ "పరాకుగా ఉన్న అమెరికా చైనా కమ్యూనిస్టు పార్టీ నియంత్రణలో ఉన్న ఐదు వేల కంపెనీల్లో లక్షల కోట్ల డాలర్లను పెట్టుబడులుగా పెట్టేందుకు సాధారణ అమెరికన్లను అనుమతించింది. ప్రపంచమంతటి నుంచి చైనా వచ్చే పెట్టుబడుల్లో అరవైశాతం డాలర్లు అమెరికా వనరుల నుంచే ఉన్నాయి గనుక అవి నిలిచిపోతే అక్కడి ఆర్థికరంగం పూర్తిగా దెబ్బతిని చైనా ప్రభుత్వానికి ముప్పు ఏర్పడుతుంది. పెట్టుబడులు పెట్టినందుకు దోహదం చేసిన బ్లాక్‌రాక్ వంటి అగ్రశ్రేణి ఆస్తుల నిర్వహణ సంస్థలు ఇప్పుడు సాకులు చెబుతున్నాయి.అమెరికా పర్యావరణ, సామాజిక, పాలన ప్రమాణాలను పక్కన పెట్టి పెట్టుబడులు పెట్టాయి. ఇలాంటి కంపెనీలు వాటిని గట్టిగా పాటించి ఉంటే చైనా కంపెనీలకు పెట్టుబడులు వెళ్లేవి కాదు. ప్రపంచంలోని ఏ దేశంలోనూ పెట్టనన్ని పెట్టుబడులను బ్లాక్‌రాక్ కంపెనీ సిఇఒ లారీ ఫింక్ ప్రవహింపచేశాడు.

> గతంలో సోవియట్ యూనియన్ ఉన్నపుడు దానితో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవు. కమ్యూనిజం విస్తరణను అడ్డుకొనే పేరుతో ప్రచ్ఛన్న యుద్ధం పేరుతో సాగించిన ప్రత్యక్ష ప్రచార దాడిలో భాగంగా సోషలిజం, కమ్యూనిజం వ్యతిరేకతను రెచ్చగొట్టారు. సోషలిజమే మెరుగైనది, పెట్టుబడిదారీ విధానం విఫలమైంది అనే భావన రోజురోజుకీ బలపడుతోంది. అందువలన పాతబడిన కమ్యూనిస్టు వ్యతిరేక అస్త్రాన్ని ప్రధానంగా ప్రయోగించాలని అమెరికా ప్రయత్నిస్తున్నది.

పెట్టుబడి సంస్థలు చైనాలో పెట్టుబడులు పెడితే సంభవించే ఆపదల గురించి పట్టించుకోకపోగా పైకి కనిపించినంత చెడ్డగా చైనా సంస్థలు లేవని యుబిఎస్ గ్లోబల్ వెల్త్ మేనేజ్‌మెంట్ సంస్థ వంటివి చెప్పాయి. చైనా మీద ఆధారపడితే తలెత్తే ముప్పును తొలగించుకొనేందుకు, నూతన సరఫరా వ్యవస్థలను ఏర్పాటు చేసేందుకు జి7 దేశాల కూటమి పూనుకుంది. అంతేకాదు అమెరికా స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో ఉన్న చైనా కంపెనీలను జాబితా నుంచి తొలగించాలి, రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలి.చైనా కంపెనీలకు రుణాలు ఇచ్చే సంస్థలను నిషేధించాలి" అని అన్నారు. డాలర్ల రూపంలో ఇస్తున్న చైనా ప్రభుత్వ బాండ్ల మీద నిషేధం విధించాలి. గతంలో సోవియట్ ముప్పును వమ్ము చేసేందుకు అనుసరించిన ఆర్థిక పద్ధతులను ఇప్పుడు చైనా మీద ప్రయోగించాలి. మనం దీర్ఘకాలంగా ప్రేక్షకుల మాదిరి ఉన్నాం, మన పెట్టుబడిదారీ వ్యవస్థను నియంత్రించేందుకు ఇది సరైన తరుణం. "

అమెరికా గడ్డ మీద, వెలుపలా చైనా నిరంతర నిఘాను ఉపేక్షించరాదని ఆగస్టు మొదటి వారంలో జరిగిన పార్లమెంటు సెలెక్ట్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించిన రిపబ్లికన్ పార్టీ ఎంపీ మైక్ గాలఘర్ డిమాండ్ చేశాడు. ఇప్పుడే మేల్కొన్నామని కూడా అన్నాడు. దానిలో భాగంగా ప్రపంచమంతటా రహస్య పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసిందని ప్రచారం చేస్తున్న సంగతి తెలిసిందే.చైనాలో ప్రైవేటు కంపెనీలంటూ లేవు, ప్రతి ఒక్కరూ, ప్రతిదీ, ప్రతి సంస్థ సీ జిన్‌పింగ్ కోరుకున్నదాని ప్రకారమే ఉంటుందని గాలఘర్ ఆరోపించాడు.చైనాలో పెట్టుబడులపై పరిమితులను మరింతగా విస్తరించాలని జో బైడెన్‌ను గాలఘర్ కోరాడు. ఉత్తరువుల ద్వారా వాటిని వెంటనే అమల్లోకి తేవాలంటూ ఒక లేఖను కూడా రాశాడు. ప్రభుత్వ పెట్టుబడులకే పరిమితం గాకుండా ప్రైవేటు పెట్టుబడుల మీద ఆంక్షలు విధించాలని కోరాడు. చైనా మిలిటరీ కంపెనీలకు మన పెట్టుబడులు తరలటం అంటే మన నాశనానికి మనమే సహకరించినట్లు అవుతుందన్నాడు. చైనా బాండ్లు, కంపెనీల వాటాల్లో 1.1లక్షల కోట్ల డాలర్లు, ప్రైవేటు పెట్టుబడిదారులు 20 వేలకోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టినట్లు పేర్కొన్నారు. దీనిలో ఎక్కువ భాగం చైనా మిలిటరీతో సంబంధాలున్న కంపెనీలలో ఉందని ఆరోపించాడు. చైనాతో ఘర్షణకు దిగాల్సి వస్తే మనం భూమ్యాకాశాలను కదిలించాల్సి ఉంటుందని,ఎంతో వినాశకరంగా ఉంటుందని అన్నాడు.అమెరికా నిషేధిత జాబితాలో ఉంచిన చైనా కంపెనీల్లో పెట్టుబడులు ఎందుకు పెట్టారంటూ బ్లాక్‌రాక్, ఎంఎస్‌సిఐ కంపెనీలకు సెలెక్ట్ కమిటీ అడిగిన సంజాయిషీకి తాము చట్ట ప్రకారమే తమ వాణిజ్య పద్ధతుల్లో భాగంగానే పెట్టుబడులు పెట్టినట్లు ఆ కంపెనీలు చెప్పాయి.

ఇలా సాగిన విశ్లేషణలు, పార్లమెంటరీ కమిటీ చైనా మీద చేసిన విచారణ అంతా అమెరికా ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలకు, రాజకీయంగా ప్రపంచంలో తింటున్న ఎదురుదెబ్బలకు కారణం చైనా అని తమ జనాన్ని నమ్మించేయత్నం తప్ప మరొకటి కాదు. గతంలో సోవియట్ యూనియన్ ఉన్నపుడు దానితో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవు. కమ్యూనిజం విస్తరణను అడ్డుకొనే పేరుతో ప్రచ్ఛన్న యుద్ధం పేరుతో సాగించిన ప్రత్యక్ష ప్రచార దాడిలో భాగంగా సోషలిజం, కమ్యూనిజం వ్యతిరేకతను రెచ్చగొట్టారు. సోషలిజమే మెరుగైనది, పెట్టుబడిదారీ విధానం విఫలమైంది అనే భావన రోజురోజుకీ బలపడుతోంది. అందువలన పాతబడిన కమ్యూనిస్టు వ్యతిరేక అస్త్రాన్ని ప్రధానంగా ప్రయోగించాలని అమెరికా ప్రయత్నిస్తున్నది.

అమెరికా స్కూళ్లలో పెద్ద ఎత్తున ప్రవేశిస్తున్న చైనా వాటిని కమ్యూనిస్టు ప్రచారానికి అడ్డాలుగా మారుస్తున్నదని విద్యా పరిరక్షక తలిదండ్రుల కమిటీ(పిడిఇ) పేరుతో ఉన్న సంస్థ తాజాగా ఒక నివేదికలో ఆరోపించింది. అమెరికాలో స్కూళ్లు పన్నెండవ తరగతి(మన దగ్గర ఇంటర్ మీడియెట్) వరకు బోధిస్తాయి. తమ దేశ తత్వవేత్త కన్ఫ్యూసియస్ పేరుతో వందకు పైగా కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో తరగతులను నిర్వహించేందుకు అమెరికా ప్రభుత్వ అనుమతుల మేరకే చైనా ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నది. అయితే అమెరికా సాంకేతిక పరిజ్ఞానాన్ని తస్కరించేందుకు, తమకు ఏజంట్లుగా పనిచేసే వారిని ఎంచుకొనే కేంద్రాలుగా మార్చుతున్నదంటూ ఆరోపిస్తూ ఇటీవల అమెరికా ఎఫ్‌బిఐ ఒక నివేదికను వెల్లడించింది. చైనా జాతీయ ఇంటెలిజెన్స్ చట్టంలో చైనా పౌరులు ఎక్కడ నివశిస్తున్నప్పటికీ తమ మాతృభూమి కోసం కళ్లు, చెవులుగా పని చేయాలని చెప్పిందని, అందువలన అమెరికాతో సహా విదేశాల్లో ఉన్న చైనా జాతీయులందరూ గూఢచర్యానికి పాల్పడుతున్నారంటూ గతేడాది సిఐఏ మాజీ అధికారి శామ్ ఫడీస్ ఒక తర్కాన్ని ముందుకు తెచ్చాడు. ఇదంతా తప్పుడు ప్రచారంలో భాగమే అన్నది స్పష్టం. అదే సూత్రం ప్రతి దేశ పౌరులకు వర్తిస్తుంది. అందరినీ అలాగే చూసేట్లైతే ఎవరూ వేరే దేశానికి వెళ్లే అవకాశం ఉండదు.

అలాంటి కేంద్రాలన్నీ గూఢచర్యానికి పాల్పడుతున్నట్టు అమెరికా చేసే వాదన అవాస్తమే అయినప్పటికీ మాటవరసకు నిజమే అనుకుందాం. అలాంటప్పుడు అమెరికా సర్కార్ లేదా అక్కడి సంస్థలు మన దేశంతో సహా ప్రపంచంలో అనేక చోట్ల విద్యా సంస్థలతో సంబంధాలు, అధ్యయన కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయి, వారాలు , నెలల తరబడి మన వారిని అమెరికా ఆహ్వానిస్తున్నాయి. వాటన్నింటినీ సిఐఏ గూఢచార కేంద్రాలుగా పరిగణించాలా ? ★

కవిత

ధరిత్రి వ్యధ



నా పేరు 'ధరణి' – నాకెన్నో పేర్లు వున్నాయిలే !
సమస్త కోటి జీవరాశికి పునాదిని, సకల సంపదలను
దాచుకున్న 'ధరిత్రి' ని – నిత్యం నాకు నేనే భ్రమిస్తూ, పరిభ్రమిస్తూ
కాలాన్ని నిర్దేశిస్తూ పుట్టుట, గిట్టుట లకు అనాదిగా మట్టిగా
మానవాళి తమ మనుగడ కోసం రకరకాల రవాణా సాధనల్ని మోపుతుంటే
బరువైనా మోస్తున్న 'వసుమతి' ని !
ఆకాశ హర్మ్యాల పేరిట పునాదుల కోసం గునపాలతో మరింత లోతుకు గుచ్చుతున్నా, మెట్రో పేరిట పిల్లర్ల కోసం అదనంగా దించుతున్నా
దాహార్తి కోసం ఒకరిని మించి మరొకరు వందలాది అడుగుల లోతుకు తూట్లు పొడుస్తున్నా– మౌనంగా భరిస్తున్న 'వసుధ' ని !
ఆధునికత పేరుతో సహజ ఎరువులు వదిలేసి – వివిధ రసాయనాలను
వొదులుతూ కలుషితం చేస్తున్నా అది మనవాళి ఆరోగ్యాలకే కదా ముప్పు
అని ఆలోచిస్తున్న భువిని, భూదేవి ని !
రకరకాల వ్యర్థాలతో కాలుష్యం నింపుతున్నా చేసేది లేక
కాదనకుండా భరిస్తున్న 'మేదిని' ని !
ఖనిజ సంపద కోసం డొల్ల చేస్తూ ఖతం చేస్తున్నా
కొండల్ని, బండల్ని కూడా వదలకుండా పిప్పి చేస్తున్నా
నాగరికత పేరుతో నా వక్ష సంపదని నరికేస్తున్నా, దోచేస్తున్నా
మారు మాటాడకుండా చోద్యం చూస్తున్న 'పుడమి' ని !
ఈ దాడులన్నిటికి తట్టుకోలేక ఎప్పుడైనా గజగజ వణికినా
వాళ్ళ అవివేకానికి దీనంగా చూస్తున్నా 'అవని' ని !
పంచభూతాల కలుషితంతో ఆకాశం లో మాయమవుతున్నతారల్ని
చూస్తే అర్థం అవట్లేదా – వినాశనానికి మరెంతో దూరం లేదని
మరెప్పుడు తెలుసుకుంటుంది ఈ మానవాళి
మరో తరానికి 'భవిష్యత్తు' ఏమిస్తుంది ?
న్యాలకంటి నారాయణ

ఆత్మ నిర్భర్ భారత్ సాధ్యమేనా?

- విదేశీ మారక ద్రవ్య ఆదాయానికి గండి
- అదుపు తప్పనున్న ద్రవ్యోల్బణం
- కంప్యూటర్ పరికరాల దిగుమతులపై ఆంక్షల ప్రభావం

న్యూఢిల్లీ : కంప్యూటర్ పరికరాల దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న ఆంక్షలు దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపబోతున్నాయి. విదేశీ మారక ద్రవ్య ఆదాయానికి భారీగా గండి పడడంతో పాటు సాఫ్ట్‌వేర్ సేవల ఎగుమతులు పడిపోతాయి. పోటీతత్వం బలహీనపడుతుంది. ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ రంగంలో ద్రవ్యోల్బణం అదుపు తప్పుతుంది. మొత్తంగా మోడీ ప్రవచిస్తున్న ఆత్మ నిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా ప్రచారానికే పరిమితమవు తాయి. విమర్శలు వెల్లువెత్తడంతో ఆంక్షలపై ప్రభుత్వం తాత్కాలికంగా వెనక్కి తగ్గినప్పటికీ నవంబర్ 1వ నుండి ఆ ప్రమాదం పొంచి ఉంది.

ఆంక్షలు... నిరసనలు... సమర్ధింపులు

ఈ నెల మూడున ప్రభుత్వం దిగ్భ్రాంతికరమైన నిర్ణయం తీసుకుంది. అదేమిటంటే లాప్‌టాప్‌లు, టాబ్లెట్లు, పర్సనల్ కంప్యూటర్లు, సర్వర్లు వంటి పరికరాల దిగుమతులను 'ఆంక్షల' జాబితాలో చేర్చింది. అంటే లైసెన్స్ ఉంటేనే వాటి దిగుమతులను అనుమతిస్తారు. ఇందుకు కొన్ని చిన్న చిన్న మినహాయింపులు ఇచ్చినప్పటికీ అన్ని కంప్యూటర్ పరికరాలు తక్షణమే ప్రభుత్వ నియంత్రణలోకి వచ్చాయి. దీనిపై వివిధ వర్గాల నుండి నిరసన వ్యక్తం కావడంతో మంత్రులు, అధికారులు వివరణలు ఇవ్వడం మొదలు పెట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ నినాదమైన 'ఆత్మ నిర్భర్ భారత్'కు అనుగుణంగా కంప్యూటర్ పరికరాల తయారీలో దేశం స్వయం సమృద్ధి సాధించడానికి ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని చెప్పుకొచ్చారు. పనిలో పనిగా భద్రతా పరమైన అంశాలను కూడా ముందుకు తెచ్చారు. అయితే ఈ సమర్ధింపులు ఏవీ విమర్శల జడివానను ఆపలేకపోయాయి.

ఆంక్షలు వాయిదా

ఈ నెల 4వ తేదీ రాత్రి బాగా పొద్దుపోయిన తర్వాత...అంటే ఆంక్షలు విధించిన మరునాడు...ప్రభుత్వం తన నిర్ణయం నుండి వెనక్కి తగ్గింది. దిగుమతి చేసుకునే పరికరాలకు విధిగా లైసెన్స్ ఉండాలన్న నిబంధన అమలును నవంబర్ 1వ తేదీకి వాయిదా వేసింది. ఏ విధమైన లైసెన్స్ లేకపోయినా అక్టోబర్ 31 వరకూ దిగుమతులను అనుమతిస్తామని ప్రకటించింది. ఏది ఏమైనా ఒకప్పటి లైసెన్స్ రాజ్‌ను 'డిజిటలీకరణ' పేరిట తిరిగి పట్టాల పైకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. కంప్యూటర్ పరికరాల దిగుమతిలో లైసెన్స్ రాజ్‌ను ప్రవేశపెట్టడం వల్ల భారత్‌ను ఆత్మ నిర్భర దేశంగా మార్చాలన్న లక్ష్యం నెరవేరుతుందా? దేశ భద్రతా ప్రయోజనాలు పరిరక్షించబడతాయా?



సాఫ్ట్‌వేర్ సేవల ఎగుమతులలో పురోగతి

దేశంలోని కంప్యూటర్ హార్డ్‌వేర్ తయారీ పరిశ్రమ చాలా చిన్నది. సెమీ కండక్టర్ చిప్‌లు, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, విడిభాగాల కోసం దిగుమతుల పైనే ఎక్కువగా ఆధార పడుతున్నాము. కంప్యూటర్ పరికరాలను ఉత్పత్తి చేసే సామర్థ్యం మనకు లేదు. అవసరమైన వాటిని దిగుమతి చేసుకొని, తయారీలో ఉపయోగించుకోవడానికే పరిమితమవుతున్నాము. ఈ విషయంలో కూడా దేశీయంగా పోటీ లేదు. అయితే ప్రపంచ దేశాలు ఉత్పత్తి చేస్తున్న కంప్యూటర్ పరికరాలను దిగుమతి చేసుకొని వాటిని ఉపయోగించడం ద్వారా ఐటీ సేవల ఎగుమతి పరిశ్రమను పెద్ద ఎత్తున నిర్మించుకోవడంలో మాత్రం గత పాతిక సంవత్సరాలుగా విజయం సాధిస్తున్నాము. ఐటీ సాఫ్ట్‌వేర్ సేవలను భారీగా ఎగుమతి చేస్తున్నాము. ఆర్‌బీఐ సమాచారం ప్రకారం 2021-22లో సాఫ్ట్‌వేర్ సేవల ఎగుమతుల ద్వారా మన దేశం 122 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని సంపాదించింది. కంప్యూటర్ పరికరాలు దిగుమతి చేసుకోవడం వల్ల అవుతున్న వ్యయంతో పోలిస్తే సాఫ్ట్‌వేర్ సేవల ఎగుమతులు 10 రెట్లు అధికంగా విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించి పెడుతున్నాయి. 2021-22లో మన దేశం నుండి ఎగుమతి అయిన మొత్తం సేవలలో ఒక్క సాఫ్ట్‌వేర్ సేవలే 48% వరకూ ఉన్నాయి. వస్తువులు, సేవల మొత్తం ఎగుమతులలో ఈ సేవల వాటా 18%.

ఏం జరుగుతుంది?

కంప్యూటర్ పరికరాల స్వేచ్ఛా దిగుమతులపై ప్రతిపాదిత ఆంక్షల కారణంగా సాఫ్ట్‌వేర్ సేవలలో మన పోటీతత్వం బలహీనపడుతుంది. ఫలితంగా ఆ సేవల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడుతుంది. విదేశీ మారక ద్రవ్యాన్ని పెద్ద ఎత్తున ఆర్జించి పెడుతున్న సాఫ్ట్‌వేర్ సేవల ఎగుమతులకు తెలిసి తెలిసి ఎందుకు నష్టం కలిగిస్తున్నామనే విషయం ప్రభుత్వానికే తెలియాలి.

ఇప్పుడు అదుపులోనే ఉన్నా...

దేశీయ ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ పరిశ్రమ తన ఉత్పత్తుల ధరలను పెంచలేకపోతోంది. ఆంక్షలు లేని సరళీకృత దిగుమతి విధానమే దీనికి కారణం. స్వేచ్ఛా దిగుమతుల కారణంగా ద్రవ్యోల్బణం అదుపులో ఉంటుంది. గత దశాబ్ద కాలంగా ఈ రంగంలో ద్రవ్యోల్బణం ఏటా 1.5%గానే ఉంటోంది. అదే ఇతర ఉత్పత్తుల విషయానికి వస్తే ద్రవ్యోల్బణం మూడు శాతానికి పైగానే ఉంటోంది. ద్రవ్యోల్బణం అతి తక్కువగా ఉన్న రంగాలలో తోలు ఉత్పత్తుల తయారీ మొదటి స్థానంలో ఉండగా సాఫ్ట్‌వేర్ సేవలు రెండో స్థానంలో నిలిచాయి. ప్రభుత్వం నిర్బంధ లైసెన్సింగ్ నోటిఫికేషన్ విడుదల చేయగానే కంప్యూటర్ పరికరాలను తయారు చేసే కొందరు స్థానిక ఉత్పత్తిదారుల షేర్ల ధరలు పెరగడం ప్రారంభించాయి. మన దేశానికి దిగుమతి అవుతున్న కంప్యూటర్ పరికరాలలో 60% చైనాకు చెందినవే. కంప్యూటర్ హార్డ్‌వేర్ రంగంలో దేశీయ ఉత్పత్తిని పెంచేందుకు ప్రభుత్వం అనేక పథకా లు తీసుకొచ్చింది. అయితే ఇవి ఫలప్రదం కావడానికి చాలా కాలం పడుతుంది. అప్పటి వరకూ ఎలాంటి ఆంక్షలు లేకుం డా స్వేచ్ఛగా దిగుమతి చేసుకునేందుకు అవకాశం ఇస్తేనే మంచిది.

బిజెపికి అనుమతి, ఆప్‌కు నో

- ప్రతిపక్షాలను అడ్డుకుంటున్న పోలీసులు
- నుహ్, గురుగ్రామ్‌ల్లో నేడు సిపిఎం బృందం పర్యటన

ఇండియా న్యూస్ నెట్‌వర్క్ (ఐఎన్ఎన్) - న్యూఢిల్లీ :

మతపరమైన హింసాకాండ చెలరేగిన నుహ్, గురుగ్రామ్‌ల్లో ప్రతిపక్ష పార్టీలు పర్యటించకుండా పోలీసు అధికారులు అడ్డుకుంటున్నారు. తాజాగా ఆప్ బృందాన్ని బుధవారం అడ్డుకున్నారు. అదే సమయంలో నుహ్‌లో బుధవారం బిజెపి ప్రతినిధుల బృందం పర్యటించింది. అక్కడి అధికారులను కలుసుకుంది. అక్కడి ప్రస్తుత పరిస్థితి గురించి అడిగి తెలుసుకుంది. బిజెపి బృందానికి ఆ పార్టీ హర్యానా రాష్ట్ర అధ్యక్షులు ఓం ప్రకాశ్ ధన్‌కర్ అధ్యక్షత వహించారు. కాగా, నుహ్‌లో పర్యటనకు బిజెపి బృందానికి అనుమతించిన జిల్లా అధికారులు ఆప్ బృందాన్ని మాత్రం అడ్డుకున్నారు. నుహ్‌లో పర్యటనకు వెళుతున్న ఏడుగురు సభ్యులు ఉన్న ఆప్ బృందాన్ని రోజ్‌కా మెో పోలీస్‌స్టేషన్ పరిధిలోని రెవసన్ గ్రామం వద్ద పోలీసులు, అధికారులు అడ్డుకుని వెనక్కి పంపారు. బిజెపి బృందాన్ని అనుమతించి తమను అడ్డుకోవడంపై ఆప్ నాయకులు మండిపడ్డారు. కాగా, మంగళవారం 10 మంది సభ్యులు ఉన్న కాంగ్రెస్ బృందాన్ని కూడా నుహ్‌లో పర్యటించకుండా పోలీసులు అడ్డుకున్నారు. అంతకుముందు ఆదివారం నలుగురు సభ్యులు ఉన్న సిపిఐ బృందాన్ని కూడా అధికారులు నిరోధించారు.

నేడు సిపిఎం పర్యటన

మతపరమైన హింసాకాండ చెలరేగిన నుహ్, గురుగ్రామ్‌ల్లో గురువారం సిపిఎం ప్రతినిధి బృందం పర్యటించనుంది. బాధితులకు సానుభూతి, సంఘీభావం ప్రకటించనుంది. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు నిలోత్పల్ బసు నేతృత్వంలోని ఈ బృందంలో పార్లమెంట్ సభ్యులు జాన్ బ్రిట్టాస్, ఎఎ రహీమ్, వి.శివదాసన్ సభ్యులుగా ఉన్నారు.

న్యూస్ క్లిక్‌కు వ్యతిరేకంగా ప్రచారంపై నాలుగు మీడియా సంఘాల మండిపాటు

న్యూఢిల్లీ : న్యూస్ క్లిక్ వెబ్‌సైట్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న విష ప్రచారాన్ని నాలుగు మీడియా సంఘాలు ఖండించాయి. ఈ విధమైన ప్రచారం అసమంజసమైనదిగా విమర్శించాయి. మీడియా సంస్థలు దేశభక్తి లేనవి లేదా ఏ విదేశీ సాధనాలు కావని స్పష్టం చేశాయి. ఈ మేరకు నాలుగు మీడియా సంఘాలు ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఉమెన్స్ ప్రెస్ కార్ప్స్, ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్, ప్రెస్ అసోసియేషన్ ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. 'న్యూస్‌క్లిక్ సంస్థ సమగ్రత, అనుభవం ఉన్న వ్యక్తుల సహకారంతో నడుస్తున్నది. ఈ సంస్థ ప్రచురించే ప్రభుత్వ విధానాలపై విమర్శనాత్మకమైన కథనాలను తప్పుగా భావించ కూడదు. వాటిని దేశ వ్యతిరేక లేదా దేశ ద్రోహంగా ముద్ర వేయకూడదు' అని ప్రకటనలో తెలిపాయి. ఒకవేళ న్యూస్‌క్లిక్ యొక్క నిధుల మూలాలపై ప్రభుత్వం విచారణ చేస్తున్నట్లయితే... ఈ విధమైన విచారణను ఇతర మీడియా సంస్థలకు కూడా వర్తింపచేయాలని, కేవలం న్యూస్‌క్లిక్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకుని విచారణ చేయకూడదని ప్రకటనలో తెలిపాయి. న్యూస్‌క్లిక్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. దేశంలో మీడియా సంస్థలు భారతీయ చట్టాలకు లోబడే పని చేస్తాయని, ప్రభుత్వ ఏజెన్సీలు కూడా ఈ ప్రమాణాలకు కట్టుబడి ఉండటం అంతే ముఖ్యమని ప్రకటనలో స్పష్టం చేశాయి.

ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు మార్పుపై కేంద్రం వివరణ

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ అంశంపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఉద్యోగుల రిటైర్మెంట్ వయసును మార్చే ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదని చెప్పింది. వివిధ సర్వీసు నిబంధనల ప్రకారం గత మూడేళ్లలో 122 మంది ఉద్యోగులు నిర్బంధ పదవీవిరమణ చేశారని లోక్‌సభ సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. 'కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును మార్చే ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదు' అని కేంద్ర సిబ్బంది వ్యవహారాలశాఖ సహాయ మంత్రి (స్వతంత్ర) జితేంద్ర సింగ్ వెల్లడించారు. పాలనా యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు.

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు. ద.మ రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

తేది : 07.08.2023, ఇ-టెండర్ నోటీసు నం.411/డిఆర్ఎమ్/డబ్ల్యూ/జిఎన్‌టి (PUB/0897)

30.08.2023, 15.30 గం. వరకు క్రింది విధమైన పనుల కొరకు దిగువసంతకందారుని ద్వారా ఇ టెండర్లను ఆహ్వానించమైనది.

క్ర.నం.:01, టెండర్ ఐడి : 2588. ఎస్ఆర్.డిఇఎన్/డిఇఎన్ : డబ్ల్యూ. పని వివరణ : నంద్యాల జోన్- 01.07.2023 నుండి 30.06.2024 వ్యవధి కొరకు దొనకొండ (మినహా) నుండి నంద్యాల (సహా). సుమారు విలువ : 1,30,51,498/-, బిడ్ సెక్యూరిటీ : 2,15,300/-

క్ర.నం. : 2, టెండర్ ఐడి : 2589. ఎస్ఆర్.డిఇఎన్/డిఇఎన్ : డబ్ల్యూ. పని వివరణ : గుంటూరు- కృష్ణాకెనాల్ నుండి గుంటూరు స్టేషన్ ఫేజ్ వరకు న్యూ పైప్ లైన్- IV పని : ప్రస్తుతం ఉన్న కృష్ణా వంతెన (పశ్చిమ) వెంబడి కొత్త పైప్‌లైన్ వేయడం మరియు ఇతర అనుబంధ పనులు. సుమారు విలువ : 3,01,75,770/-, బిడ్ సెక్యూరిటీ : 3,00,900/-.

క్ర.నం. : 3. టెండర్ ఐడి : 2590, ఎస్ఆర్.డిఇఎన్/డిఇఎన్ : డబ్ల్యూ. పని వివరణ : ఎస్‌డబ్ల్యూ-1 : 37.287 కి.మీ.ల పొడవు కొరకు జిఎన్‌టి-ఎన్‌డిఎల్ సెక్షన్ లో సిటిఆర్ (పి). ఎస్‌డబ్ల్యూ-2 : 0.600 కి.మీ.లు. పొడవు కొరకు జిఎన్‌టి-ఎన్‌డిఎల్ లో టిఆర్ఆర్ (పి). ఎస్‌డబ్ల్యూ-3 : 4.204 కి.మీ.ల పొడవు కొరకు జిఎన్‌టి-ఎన్‌డిఎల్ లో సిటిఆర్ (పి). ఎస్‌డబ్ల్యూ-4 : 0.56 కి.మీ.లు. వంపుల మీద సిటిఆర్ (పి). ఎస్‌డబ్ల్యూ-5 : 1.187 కి.మీ. వంపుల మీద సిటిఆర్ (పి). ఎస్‌డబ్ల్యూ-6 : టిటిఆర్ - ఎడిఇఎన్/ఎన్‌డిఎల్ సెక్షన్ లో 12 సంఖ్యలు- ట్రిక్ వెబ్ స్విచ్ మాత్రమే. ఎస్‌డబ్ల్యూ-7 : ఎడిఇఎన్/ఎన్‌డిఎల్ సెక్షన్ లో బిసిఎమ్ ద్వారా పి మరియు సిల డీప్ స్క్రీనింగ్. సుమారు విలువ : 4,05,03,713/- బిడ్ సెక్యూరిటీ : 3,52,500/-.

క్ర.సం. : 4, టెండర్ ఐడి : 2591, ఎస్ఆర్. డిఇఎన్/డిఇఎన్ : డబ్ల్యూ. పని వివరణ : ఎస్‌డబ్ల్యూ-1 : 1.348 కి.మీ.ల పొడవు కొరకు జిఎన్‌టి-ఎన్‌డిఎల్ లో సిటిఆర్ (పి). ఎస్‌డబ్ల్యూ-2 : 0.225 కి.మీ.లు. పొడవు కొరకు జిఎన్‌టి-ఎన్‌డిఎల్ సెక్షన్‌లో టిఆర్ఆర్ (పి), ఎస్‌డబ్ల్యూ-3 : 1.429 కి.మీ.ల. పొడవు కొరకు జిఎన్‌టి-ఎన్‌డిఎల్ లో సిటిఆర్ (పి). ఎస్‌డబ్ల్యూ-4 : 1.797 కి.మీ.ల పొడవు కొరకు పిజిడిపి-ఎన్‌డికెడి లో సిటిఆర్ (పి). ఎస్‌డబ్ల్యూ-5 : చక్రాలు కాలిపోయిన పట్టాలు-1.50 కి.మీ.ల. వివక్త స్థానాల వద్ద పట్టాల టిఆర్ఆర్(పి). ఎస్‌డబ్ల్యూ-6 : పిఎస్ఆర్ 90 కెఎమ్‌పిహెచ్ రద్దు కొరకు 11/40-12/18 బి/డబ్ల్యూ పిఆర్‌సిఎ-పిపిఎమ్ డౌన్ లైన్, 3 డిగ్రీల నుండి 1.8 డిగ్రీల వద్ద వక్రరేఖ నం.5 డిఎన్ స్మూతింగ్. ఎస్‌డబ్ల్యూ-7 : టిటిఆర్- ఎడిఇఎన్/వెస్ట్/జిఎన్‌టి సెక్షన్‌లో 12 సంఖ్యలు ట్రిక్ వెబ్ స్విచ్‌లు మాత్రమే. ఎస్‌డబ్ల్యూ-8 : డిఇఎన్/వెస్ట్/జిఎన్‌టి సెక్షన్ లో బిసిఎమ్-20 కి.మీ. ద్వారా టిబిఆర్. ఎస్‌డబ్ల్యూ-9 : ఎడిఇఎన్/వెస్ట్/జిఎన్‌టి సెక్షన్‌లో బిసిఎమ్ ద్వారా పి మరియు సిల డీప్ స్క్రీనింగ్. సుమారు విలువ : 1,83,93,597/-, బిడ్ సెక్యూరిటీ : 2,42,000/-.

క్ర.సం. : 5, టెండర్ ఐడి : 2592, ఎస్ఆర్. డిఇఎన్/డిఇఎన్ : కో. పని వివరణ : గుంటూరు డివిజన్‌లో యుఎస్ఎఫ్‌డి పరికరాల ద్వారా రైల్/వెల్డ్ టెస్టింగ్‌కు సంబంధించి అనుబంధ పనులను 2 సంవత్సరాల పాటు నిర్వహించడం. సుమారు విలువ : 1,27,35,112/-, బిడ్ సెక్యూరిటీ : 2,13,700/-.

క్ర. సం.6, టెండర్ ఐడి : 2593, ఎస్ఆర్.డిఇఎన్/డిఇఎన్ : ఎన్. పని వివరణ : ఎస్‌డబ్ల్యూ-1 : జిఎన్‌టి-టిఇఎల్ సెక్షన్- యార్డు లైన్లలో 1.71 కి.మీ. ఎస్‌డబ్ల్యూ-2 : ఎడిఇఎన్/నార్త్/జిఎన్‌టి సెక్షన్ లో టిఎఫ్ఆర్ (అన్నీ ఫిట్టింగులు)-10 కి.మీ.లు. ఎస్‌డబ్ల్యూ-3 : ఎడిఇఎన్/ఎన్ఎల్‌డిఎ లో టిఎఫ్ఆర్ (అన్నీ ఫిట్టింగులు)-18.03 కి.మీ.లు. ఎస్‌డబ్ల్యూ-4 : టిటిఆర్- టిఇఎల్-జిఎన్‌టి సెక్షన్ లో ట్రిక్ వెబ్ స్విచ్ మాత్రమే-6 సంఖ్యలు. ఎస్‌డబ్ల్యూ-5 : టిటిఆర్ - జిఎన్‌టి-ఎన్‌డికెడి సెక్షన్‌లో ట్రిక్ వెబ్ స్విచ్ మాత్రమే-12 సంఖ్యలు. ఎస్‌డబ్ల్యూ-6 : టిటిఆర్- ఎడిఇఎన్/ఎన్ఎల్‌డిఎ సెక్షన్ లో ట్రిక్ వెబ్ స్విచ్‌లు మాత్రమే-6 సంఖ్యలు. ఎస్‌డబ్ల్యూ-7 : జిఎన్‌టి-ఎన్‌డికెడి సెక్షన్‌లో బిసిఎమ్ ద్వారా టిబిఆర్-30 కి.మీ. ఎస్‌డబ్ల్యూ-8 : డిఇఎన్/నార్త్/జిఎన్‌టి సెక్షన్ లో బిసిఎమ్ ద్వారా పి మరియు సిల డీప్ స్క్రీనింగ్. ఎస్‌డబ్ల్యూ-9 : కెఎమ్‌పిహెచ్ 90 పిఎస్ఆర్ రద్దు కొరకు 3 డిగ్రీల నుండి 2 డిగ్రీల వరకు బిడిపిఎల్-ఎస్ఆర్‌పిఎమ్ మధ్య 14/6-15/1 కి.మీ వద్ద వక్రరేఖ నం.6 స్మూతింగ్. సుమారు విలువ : 3,33,14,781/-, బిడ్ సెక్యూరిటీ : 3,16,600/-.

క్ర.సం.7, టెండర్ ఐడి : 2594, ఎస్ఆర్. డిఇఎన్/డిఇఎన్ : ఎన్. పని వివరణ : డిఇఎన్/నార్త్/జిఎన్‌టి సెక్షన్ లో పాయింట్లు మరియు క్రాసింగుల రీకండీషినింగ్. సుమారు విలువ : 37,73,249/-, బిడ్ సెక్యూరిటీ : 75,500/-.

క్ర.సం. : 8, టెండర్ ఐడి : 2595. ఎస్ఆర్. డిఇఎన్/డిఇఎన్ : ఎన్. పని వివరణ : డిఇఎన్/నార్త్/జిఎన్‌టి మరియు డిఇఎన్/వెస్ట్/జిఎన్‌టి అధికార పరిధిలో 175 కి.మీ.లు. మొత్తం పొడవు కొరకు రాష్ట్ర సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్‌మెంట్ వద్ద అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డులతో రైల్వే ల్యాండ్ ప్లాన్‌లలో రైల్వే భూ సరిహద్దుల నవీకరణ, సమన్వయం, నిర్మాణం మరియు ధృవీకరణ. సుమారు విలువ : 51,97,654/-, బిడ్ సెక్యూరిటీ : 1,04,000/-.

1. ఇ బిడ్స్ ఆన్‌లైన్ సమర్పణ కొరకు చివరి తేది 30.08.2023, 15.30 గం. వరకు. వివరణాత్మక సమాచారం కొరకు వెబ్‌సైట్‌ని www.ireps.gov.in లాగిన్ అవ్వండి.
2. ఏదైనా తదుపరి మార్పులు/సవరణ కొరకు ఇ పోర్టల్ www.ireps.gov.in ద్వారా సమాచారం ఇవ్వబడుతుంది.

డివిజనల్ రైల్వే మేనేజర్, (వర్క్స్), గుంటూరు.

తేది : 08.08.2023, ఇ ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు (PUB/0892)

ఐరెప్స్ పోర్టల్ ద్వారా కింది టెండర్లు వచ్చాయి. టెండర్‌దారులు వెబ్‌సైట్ www.ireps.gov.in ను నందర్శించి తమ ఆఫర్‌లను సమర్పించాల్సిందిగా అభ్యర్థించారు. మాన్యువల్‌గా లేదా కాగితంపై సమర్పించిన ఆఫర్‌లు అంగీకరించబడవని గమనించవచ్చు. పోస్టు ద్వారా పంపబడిన ఆఫర్లు స్వీకరించబడవు.

1. టెండర్ నం.: ఎస్ఆసిఆర్-టిఎమ్-జిపిఆర్-2023-01.
2. పని పేరు : "భారతీయ రైల్వేలలో బ్యాలస్ట్ రెన్యువల్ (టిబిఆర్) మరియు ఫార్మేషన్ రీహాబిలిటేషన్ ద్వారా గ్రౌండ్ పెనెట్రేషన్ రాడార్ టెక్నాలజీ సహాయంతో బ్యాలస్ట్ బెడ్ ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం.
3. టెండర్ ముగింపు తేది మరియు సమయం : 27.09.2023, 14.30 గం. వద్ద.
4. ప్రకటన విలువ : రూ.33,34,20,153.00/-
5. ముగింపు వ్యవధి : 24 నెలలు.

పూర్తి వివరాలకు దయచేసి www.ireps.gov.in చూడండి.
డిప్యూటీ చీఫ్ ఇంజనీర్/టిఎమ్/హెచ్‌క్యూ, సికింద్రాబాద్.

తేది : 19.07.2023, టెండర్ నోటీసు నం.సి/ఎస్‌జి/సి/36/5/386 కు సవరణ తేది : 07.08.2023 (PUB/0894)

భారత రాష్ట్రపతి మరియు డిప్యూటీ చీఫ్ సిగ్నల్ మరియు టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ (ప్రాజెక్ట్) సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ తరఫున 30.08.2023, 15.00 గం. వరకు క్రింది పనుల కొరకు ఇ టెండర్లను ఆహ్వానించడమైనది.

క్ర.సం.: 1, పని వివరణ : దక్షిణ మధ్య రైల్వేలోని గుంతకల్ డివిజన్‌లోని ధర్మవరం - చిగిచెర్ల, చిగిచెర్ల - జంగాలపల్లి మరియు కల్లూరు - గార్లదిన్నె సెక్షన్లలో ఇంటర్మీడియట్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను అందించడానికి సమగ్ర సిగ్నలింగ్ మరియు టెలికమ్యూనికేషన్ పనులు. టెండరు నం. : సి/ఎస్‌జి/సి/36/5/386. సుమారు విలువ : రూ. 14,21,90,347.22/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం : 7,11,000.00/-, పూర్తి వ్యవధి : 390 రోజులు.

సవరించిన విలువ మరియు సవరించిన ధరావత్తు డిపాజిట్ మొత్తం ప్రస్తుతం ఉన్న టెండర్ డాక్యుమెంట్‌కి మార్చబడింది :

సుమారు విలువ రూ.: రూ.14,82,71,650.26/-

ధరావత్తు డిపాజిట్ మొత్తం : రూ.7,41,400.00/-

గమనిక : తుది ఆర్ఎఫ్‌పి, తుది ఇపిసి, తుది సాధ్యత మరియు తాత్కాలిక డ్రాయింగ్‌లను దయచేసి వెబ్‌సైట్ నుండి చూడవచ్చు.

పై పనికి సంబంధించిన పూర్తి వివరణ, టెండర్ షరతులు, అర్హత ప్రమాణాలు మరియు వివరాలు, టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేయడంతో సహా అన్ని వివరాల కొరకు దయచేసి భారత ప్రభుత్వ టెండర్ పోర్టల్ వెబ్‌సైట్ www.ireps.gov.in ని సందర్శించండి.

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్ (ప్రాజెక్టులు), సికింద్రాబాద్.

తేది : 07.08.2023, ఇ-టెండర్ నోటీసు నం. 09-2023 (PUB/0896)

భారత రాష్ట్రపతి మరియు డిప్యూ. చీఫ్ ఇంజనీర్/గాటి శక్తి యూనిట్/గుంతకల్లు తరఫున క్రింది విధమైన పనుల కొరకు తాత్కాలిక బాధ్యతలు నిర్వహించేందుకు ఇ టెండర్లను ఆహ్వానించడమైనది.

ముగింపు తేది మరియు సమయం : 29.08.2023, 11.00 గం. వద్ద

క్ర.సం. : 1, టెండర్ నం. : జిఎస్‌యు-జిటిఎల్-టిసి-ఆర్‌సి-25. పని వివరణ : గుంతకల్లు డివిజన్- సాధ్యాసాధ్యాల అధ్యయనం, మాస్టర్ ప్లానింగ్, అర్బన్ డిజైనింగ్, ఇంజనీరింగ్ మరియు టెక్నికల్ ఫీజిబిలిటీ రిపోర్ట్ (టిఎఫ్ఆర్), వివరణాత్మక అంచనా (డిఇ), అలాగే అమృత్ పరిధిలోని గుంతకల్ డివిజన్‌లోని రాయిచూర్ స్టేషన్‌ను పునరాభివృద్ధికి ప్లాన్ చేసిన బిటక్యూ టెండర్ షెడ్యూల్ (టిఎస్) కోసం టెక్నికల్ కన్సల్టెంట్ భారత్ స్టేషన్ స్కీమ్ (ప్రతిపాదన కోసం అభ్యర్థనలో పేర్కొన్న నిబంధనల ప్రకారం (టిఓఆర్) పూర్తి కాలం. సుమారు విలువ : 11,57,800.00/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం : రూ.23,200.00/-

బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు http://ireps.gov.in లాగిన్ అవ్వండి. ఏదైనా సవరణ ఉంటే ఆన్‌లైన్ లో మాత్రమే జారీ చేయబడుతుంది.

డిప్యూ. చీఫ్ ఇంజనీర్/గాటి శక్తి యూనిట్/గుంతకల్లు.
A1250

తదుపరి టెండర్ నియమాలు/వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ కోసం దయచేసి వెబ్‌సైట్ https:www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.inని సందర్శించండి.

केनरा बैंक Canara Bank (भारत सरकार का उपक्रम / A Government of India Undertaking)
सिंडिकेट Syndicate
కెనరా బ్యాంక్ ఏఆర్ఎం శాఖ: 3వ అంతస్తు, సర్కిల్ ఆఫీసు బిల్డింగ్, రైల్ నిలయం ప్రక్కన, సికింద్రాబాద్-500026.

Ref: 7700-BR/2752-211/DNR/2023-24 — Date:05/08/2023

అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినది, దానిని జెఎస్ఎన్ కాలనీ శాఖ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనంచేసుకోబడినది, అదే విధంగా దిగువ విధంగా కెనరా బ్యాంక్ యొక్క ఏఆర్ఎం శాఖ కు బదిలీచేయబడినది, కెనరా బ్యాంక్ యొక్క జెఎస్ఎన్ కాలనీ శాఖ కు రూ. 5,02,91,173.25 పై.లు (30.06.2023 నాటికి కాంట్రాక్చువల్ బకాయిలు) ప్లస్ బకాయిగా బ్యాంకు చార్జీలు మరియు 01.07.2023 నుండి వర్తిస్తూ వడ్డీల రికవరీ కొరకు 11.09.2023న "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది, ప్రాతిపదికన" విక్రయించబడుతుంది.

రుణగ్రహీతలు/ హామీదారుల పేరు& చిరునామా:

1) మెసర్స్ జెవి అబాకస్ నెట్ కమ్యూనికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధియైన దీని మేనేజింగ్ పార్ట్నర్ గంగుల జయ ప్రకాశ్, తండ్రి కీ॥శే॥ జి. నర్సింహా రావు, డోర్ నం.6-2-120, ఫ్లాట్ నం.502, పుష్పవతి రెసిడెన్సీ, న్యూ భోయిగూడ, సికింద్రాబాద్-500003. 2) శ్రీ గంగుల జయ ప్రకాశ్, తండ్రి కీ॥శే॥ జి. నర్సింహా రావు, డోర్ నం.6-2-120, ఫ్లాట్ నం.502, పుష్పవతి రెసిడెన్సీ, న్యూ భోయిగూడ, సికింద్రాబాద్-500003. 3) శ్రీ ఎంవివి సత్యనారాయణ, తండ్రి వేంకటేశ్వర రావు, ఫ్లాట్ నం.328ఎ, స్ట్రీట్ నం.14, పిఎస్ రావు నగర్, దమ్మాయిగూడ, హైదరాబాద్-50083. 4) శ్రీ కెవి సత్యనారాయణ, తండ్రి కె. కృష్ణా రావు, ఇ.నం.9-5-4బి, పిఠాపురం కాలనీ, మద్దిపాలెం, విశాఖపట్నం, ఆం.ప్ర.-530003. 5) జి. హైమావతి, భర్త నర్సింహా రావు, ఇ.నం.8-9-34, మహాలక్ష్మి టెంపుల్ స్ట్రీట్, వించిపేట్, విజయవాడ-520001.

స్థిరాస్తి వివరాలు & పూర్తి వివరణ

సేల్ డీడ్ పత్రం నంబరు 11353/2005 ద్వారా శ్రీ జి. జయ ప్రకాశ్ పేరున, ఉప్పల్ సబ్-రిజిస్ట్రార్ పరిధిలో శ్రీ వేంకటేశ్వర ఎంక్లేవ్, శ్రీనగర్ కాలనీత, ఉప్పల్ గ్రామం, ఉప్పల్ కళాన్ మున్సిపాలిటీ, ఉప్పల్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500039లో గల ఉమ్మడి ఏరియాలు& స్కూటర్ పార్కింగ్‌తో సహా 950చ.అ.ల ప్లింత్ ఏరియాతో పూర్తి ఏరియా 1347.66చ.గ.లకుగాను 22చ.గ.లు లేదా 18చ.మీ.ల విడదీయలేని స్థలభాగంతో సర్వే నం.744 & 747 లో ప్లాట్ నం.1&2 పై ఇంటి నం.11-139/3/ఏ/2 మరియు 11-139/3/ఏ/1 గల గ్రౌండ్ ఫ్లోర్ పై నివాసిత ఫ్లాట్ ఆస్తి నం.జి-5 మొత్తం మరియు సరిహద్దులు: ఫ్లాట్‌కు సరిహద్దులు: ఉత్తరం: లిఫ్టు& ఒపెన్ టు స్కై, దక్షిణం: నివాసిత యూనిట్ నం.జి4, తూర్పు: కారిడార్, పడమర: ఒపెన్ టు స్కై. పూర్తి ల్యాండ్‌కు సరిహద్దులు: ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇంటి నం.14-6, తూర్పు: 20" వెడల్పు రోడ్డు, పడమర: శ్రీనివాస హై స్కూల్.

రిజర్వు ధర: రూ.20,19,000/- — ధరావత్తు: రూ.2,01,900/-

వేలం తేది& సమయం: 11.09.2023, ఉ॥ 11.30గం.లు నుండి మ॥ 12.30గం.లు (అమ్మకం ముగింపు వరకు ప్రతి సారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

ధరావత్తును 08.09.2023న లేదా ముందుగా సా॥ 5:00గం.లలోగా డిపాజిట్‌చేయవలెను.

బ్యాంకుకు తెలిసి నంత వరకు రుణభారాలు ఏవీ లేవు., అయితే బిడ్డరుదారులు ఆస్తిపై రుణభారాలు & టైటిల్ గురించి స్వంత విచారణ జరుపుకోవలెను మరియు ఇ-వేలంలో పాల్గొనవలెను.

రిజర్వు ధరలో 10% ధరావత్తు మొత్తాలను అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, ఏఆర్ఎం శాఖ పేరున డిమాండ్ డ్రాఫ్టు రూపేనా డిపాజిట్‌చేయవలెను లేదా 08.09.2023న లేదా ముందుగా సా॥ 5:00గం.లలోగా కెనరా బ్యాంక్, ఏఆర్ఎం శాఖ, హైదరాబాద్, ఖాతా నం. 209272434, ఐఎఫ్ఎస్‌సి కోడ్: సిఎన్ఆర్‌బి0002752 ఖాతాకు క్రెడిట్‌కు ఆర్‌టిజిఎస్/ ఎన్ఇఎఫ్‌టి/ ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా డిపాజిట్‌చేయవలెను.

వేలం విధానం: ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్.

వేలం ప్రదేశం: కెనరా బ్యాంక్, ఏఆర్ఎం శాఖ, 3వ అంతస్తు, సర్కిల్ ఆఫీసు బిల్డింగ్, ఎంసిహెచ్ నం.10-3-163 & 10-3-163/ఏ, రైల్ నిలయం ప్రక్కన, సికింద్రాబాద్-500026.

ఆస్తిని 08.09.2023న ఉ॥ 11:00గం.లు మరియు సా॥ 4:00గం.ల మధ్య అధీకృత అధికారితో ముందస్తు అనుమతితో పరిశీలించవచ్చును.

1) వేలం అనునది పై పేర్కొన్నట్లుగా రిజర్వు ధరతో ప్రారంభమగును. బిడ్డరుదారులు ఆస్తి కొరకు రూ. 25,000/- ల గుణాంకాలలో వారి ఆఫర్లను మెరుగుపరచుకోవచ్చును. 'ఆన్‌లైన్' వేలం ముగింపున గరిష్ట బిడ్ (రిజర్వు ధరకు పైబడి) దాఖలుచేసిన బిడ్డరుదారును గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడుతుంది. గెలుపొందిన బిడ్డరుదారు పేరున అమ్మకం ఆమోదం అనునది సెక్యూర్డ్ క్రెడిటర్‌చే దానిని ఆమోదం ప్రాతిపదికన ఉంటుంది.
2) గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడిన వెంటనే గెలుపొందిన బిడ్డరుదారు అమ్మకం ధర (ఇప్పటికే చెల్లించిన ధరావత్తుతో కలిపి)లో 25%ను డిపాజిట్‌చేయవలెను మరియు మిగతా మొత్తాన్ని సెక్యూర్డ్ క్రెడిటర్‌చే అమ్మకం ఆమోదం పొందిన తేదీ నుండి 15 రోజుల్లోగా చెల్లించవలెను. ఒకవేళ గెలుపొందిన బిడ్డరుదారు అమ్మకం ధర చెల్లించుటలో విఫలం చెందినచో, ఇప్పటి వరకు డిపాజిట్‌చేసిన మొత్తాలు జప్తుచేయబడి మరియు ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే అధీకృత అధికారిచేత తిరిగి అమ్మకానికి పెట్టబడుతుంది.
3) అమ్మకం కొరకు రూ. 50.00 లక్షలు (రూపాయలు యాభై లక్షలు) మరియు పై బడి ముందుకు సాగవలెను, గెలుపొందిన బిడ్డరుదారు అమ్మకంకు ముందుకుసాగిన దానిపై 1% రేటుతో టిడిఎస్ డిడక్ట్‌చేయబడుతుంది మరియు బ్యాంకుకు టిడిఎస్ సర్టిఫికేట్ యొక్క ఒరిజినల్ రసీదు దాఖలుచేయవలెను.
4) వర్తించునట్లుగా కన్వీయెన్స్, స్టాంపు డ్యూటీ/ జిఎస్‌టి రిజిస్ట్రేషన్ చార్జీలు మొ॥వాటి కొరకు అన్ని చార్జీలును గెలుపొందిన బిడ్డరుదారుచే మాత్రమే భరించవలసి ఉంటుంది. గెలుపొందిన బిడ్డరుదారు ఏవేని స్టాటటరీ/నాన్-స్టాటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు మొ॥వాటిని భరించవలసి ఉంటుంది.
5) అధీకృత అధికారి, ఏ కారణం చూపకుండానే ఇ-వేలంను వాయిదావేయు/రద్దుచేయు లేదా నియమ& నిబంధనలను సమరించు అధికారాలు కలిగియుంటారు.
6) ఒకవేళ బిడ్డరుదారులు ఇంటర్నెట్ సదుపాయం కలిగిలేకుండా కాని ఇ-వేలంలో పాల్గొనుటలో ఆసక్తిగలిగియున్నచో, వారు ఏఆర్ఎం శాఖను సంప్రదించవచ్చును, వారికి ఫెసిలిటేట్ సెంటర్, తగిన ఏర్పాట్లుచేస్తుంది.
7) తదుపరి వివరాల కొరకు సంప్రదించండి: అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, ఏఆర్ఎం శాఖ, హైదరాబాద్ (ఫోన్ నం.040-27725259/ 27725260), ఇ-మెయిల్ ఐడి:. id. cb2752@canarabank.com లేదా సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ అంటరేస్ సిస్టమ్స్ లిమిటెడ్, చిరునామా: 24, సుధా కాంప్లెక్స్, 3వ స్టేజి, 4వ బ్లాక్, బసవేశ్వర నగర్, బెంగళూరు-560079, వెబ్‌సైట్:www.bankeauctionwizard.com,, సంప్రదించాల్సిన వ్యక్తి పేరు: మనోహర్ ఎస్. సంప్రదించాల్సిన నంబరు: 9686196755/ 56, ల్యాండ్ లైన్: 080-49352000, మెయిల్ ఐడి:manohar.s@anatressystems.com, , హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ పేరు: మిస్ శ్రీదేవి సంప్రదించాల్సిన నంబరు: 8500289475, మెయిల్ ఐడి: sridevi.d@antaressystems.com

ప్రత్యేక సూచనలు/హెచ్చరిక

బిడ్డరుదారు వారి స్వంత అభిరుచితో చివరి నిమిషాలు/క్షణాలును నివారించండి, అట్టి విషయంలో బిడ్డరుదారు లేదా వెండర్ పాల్గొనుటలో, ఏవేని ల్యాప్సెస్/ఫేయిలూర్ (ఇంటర్నెట్ ఫేయిలూర్, పవర్ ఫేయిలూర్, మొ॥) వాటి కొరకు కెనరా బ్యాంకు కాని లేదా సర్వీస్ ప్రొవైడర్ కాని బాధ్యులు కారు. అట్టి సంక్షిష్ట పరిస్థితుల్లో, బిడ్డరుదారులు వెలంలో విజయవంతంగా పాల్గొనుటకు వీలుగా బ్యాక్-అప్, పవర్ సప్లై మరియు ఏదేని అట్టి ఏర్పాట్లు వంటి పర్యావసాలును స్వతంత్రంగా ఏర్పాటుచేసుకోవలసిందిగా బిడ్డరుదారులను కోరబడుచున్నది.

తేది: 05.08.2023, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా
Celebrating 100 Years of Trust

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, 1వ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073, తెలంగాణ రాష్ట్రం.
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన, రుణదాతకు మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారిచే ది.25.04.2023 తేదీన నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే ''ఎక్కడ ఉన్నది అక్కడే'' ''ఉన్నది ఉన్నట్లే'' మరియు ''యదాతథం'' ప్రాతిపదికపై తేదీ.21.09.2023 అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని ఋణగ్రహీతలు / హామీదారులు / సహపూచీదారులు: 1) M/s. శ్రీ రాధాకృష్ణ ఏజెన్సీస్, తరపున యజమాని: ఎ.హైమావతి, 2) శ్రీ అద్దేపల్లి రాధాకృష్ణ మనోహర్, తండ్రి: AUBSRKYA గుప్త, వ.నెం. (1) & (2) వ్యాపారాన్ని కలిగిఉన్న కమ్యూనికేషన్ చిరునామా: డోర్ నెం. 25/312-6, జగన్నాథపురం, మచిలీపట్నం-521001 మరియు 3) శ్రీ సుధాకర్‌రావు టి., తండ్రి: జాగా రావు, చిరునామా: డోర్ నెం.25/312-6, జగన్నాథపురం, మచిలీపట్నం-521001 నుంచి రుణదాత కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ మెయిన్ బ్రాంచి, ఫోన్: (0866-2562239 (G), 2569098(BM), 9490793908(BM), 9573155630 (ABM) కు బకాయిపడిన మొత్తం అగు రూ.11,03,067.22/- (అక్షరాల పదకొండు లక్షల మూడు వేల అరవై ఏడు రూపాయలు మరియు ఇరవై రెండు పైసలు మాత్రమే) వివరములు ఈ క్రింది తెలుపబడిన విధముగా

ఖాతా నెం. & స్వభావం	చెల్లించవలసిన బకాయి	తేది నుండి కలపవలసిన వడ్డీ
PSOD A/C NO. 7917000600199701	రూ.9,12,499.22	01.08.2023
PSTL A/C NO. 7917001800036901	రూ.1,90,568.00	01.08.2023
TOTAL	రూ.11,03,067.22	

మరియు ఖర్చులు మొ॥ వాటితో సహా గల మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించ బడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు), గ్యారంటీదారుడు(లు) మరియు సహపూచీదారుడు(లు) లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరములు

ఎ.పి., కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామము, జక్కంపూడి పంచాయతీ ఆఫీస్ దగ్గర, నార్త్ వెస్ట్ రోడ్డు, వస్త్రలత ప్లాట్స్, సర్వే నెం.107/ఎ, VGTUDA యల్.పి.నెం.9/95 క్రింద శ్రీ సుధాకరరావు టి కి చెందిన 106 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.46ఎ రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.347ఎ; దక్షిణం: గర్రె మోహన హనుమంతరావు యొక్క ప్లాట్ నెం.46బి; పడమర: 33 అ॥ వెడల్పుగల రోడ్డు మరియు ఉత్తరం: 33 అ॥ వెడల్పుగల రోడ్డు.

రిజర్వుధర: రూ.7,25,000/- (అక్షరాల ఏడు లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు)
చెల్లించవలసిన బయానా: రూ.72,500/- (అక్షరాల డెబ్భై రెండు వేల ఐదు వందల రూపాయలు)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు / సహపూచీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది) అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కర్ణాటక బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ అనగా www.karnatakabank.com లో "mortgaged assets for sale" హెడ్ క్రింద సందర్శించండి. ఇ-వేలము 21.09.2023 తేదీన ఉ॥ 11.00 గం॥ నుండి మ॥ 12.00 గం॥ల వరకు https://bankauctions.in/ పోర్టల్ ద్వారా 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును https://bankauctions.in/ నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను (తాత్కాలికంగా 20.09.2023న) ఆన్‌లైన్ ద్వారా M/s.4closure, 605ఎ, HMDA మైత్రీవనం, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500038, సంప్రదించవలసిన నెం: 040-23736405, Mobile: 8142000062/63/64/66, Email: prakash@bankauctions.in and info@bankauctions.in నుండి పొందవచ్చును.

తేది: 08-08-2023, ప్రదేశం: హైదరాబాద్ — సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
ఆంధ్రా Andhra / कार्पोरेशन Corporation
బెంజ్ సర్కిల్ శాఖ, విజయవాడ-520010. ఫోన్: 93267 16091

డిమాండ్ నోటీస్

13(2) ఆఫ్‌సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002

1 ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీ బొప్పన సుదీప్త్ (దరఖాస్తుదారు), తండ్రి: నాగేశ్వరరావు, రిప్రెజెంటెడ్ బై జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ సి.హెచ్ అర్జునరావు, శ్రీ సాయి రెసిడెన్సీ, ఎఫ్-1, 1వ అంతస్తు, యస్.బి.ఐ రోడ్, బాపులపాడు గ్రామం, బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా-521105. 2) శ్రీ చల్లగుళ్ళ అర్జునరావు (సహ-దరఖాస్తుదారు), తండ్రి: వెంకట నారాయణ, డి.నెం. 3-25, పెద్దపారుపూడి గ్రామం, ముదినేపల్లి మండలం, కృష్ణాజిల్లా-521325.

ఋణ స్వభావం - హౌసింగ్ లోన్, తేది. 31-07-2023 నాటకి బకాయి మొత్తము రూ. 16,24,970.66 పై, డిమాండ్ నోటిసు తేది. 31-07-2023,

స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, కనుమోలు సబ్ రిజిస్ట్రార్, బాపులపాడు గ్రామ పంచాయతి ఏరియా, బాపులపాడు గ్రామం, ఆర్.యస్.నెం.185/1ఏ మరియు 186/1ఏ లో మొత్తం 639 చ.గ.లు ఈ దిగువ హద్దులలో తూర్పు: చిన్న సీతమహలక్ష్మి గారి స్థలం - 81 లింకులు, దక్షిణం: పంచాయతి రోడ్డు - 165 లింకులు, పడమర: పంచాయతి రోడ్డు - 79 లింకులు, ఉత్తరం: కంఠమనేని మాధవిలత గారి స్థలం - 165 లింకులు, పై ఆస్థిలో 639 చ.గ.లు లేదా 584.685 చ.మీ.లలో 72 చ.గ.ల అవిభాజ్యపు వాటా గల భూమి అన్ని సులభ హక్కులతో. షెడ్యూల్-బి: వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2136/2010, తేది. 03-07-2010, యస్.ఆర్.ఓ కనుమోలు, కృష్ణాజిల్లా ప్రకారం: పైన వివరించిన షెడ్యూల్-ఏ భూమిలో "శ్రీ సాయి రెసిడెన్సి" పేరుతో నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో 1149 చ.అ.ల ప్లింత్ ఏరియా మరియు 191 చ.అ.ల కామన్ ఏరియాతో గల మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్-1 ఈ దిగువ హద్దులలో తూర్పు: ఓపెన్ టూ స్కై, తరువాతి ఫ్లాట్ నెం. ఎఫ్-2, దక్షిణం: ఓపెన్ టూ స్కై, పడమర: ఓపెన్ టూ స్కై, ఉత్తరం: కామన్ కారిడార్ మరియు ఓపెన్ టూ స్కై.

అమ్మ / అయ్యా.
విషయం: మీరు బెంజ్‌సర్కిల్ శాఖ నుండి అనుభవించిన ఋణ సౌకర్యములను ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ 13 (2) నోటిసు ప్రకారము - నిరర్ధక ఆస్తిగా వర్గీకరించడమైనది.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా బెంజ్‌సర్కిల్ శాఖ వారి నుండి పొందిన ఋణమును బకాయి / వడ్డీ / ఇన్‌స్టాల్‌మెంట్ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ది. 28-07-2023 తేదిన నిరర్ధక ఆస్తిగా వర్గీకరించబడింది. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు బకాయి చెల్లించుటలో విఫలమైనారు. మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. కావున మీ ఖాతాను ఎన్.పి.ఏ (నిరర్ధక ఆస్థి) అయ్యింది.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌క్షట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్స్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన ఋణం రాబట్టుటకు + చార్జ్ చేయని వడ్డీ + ఇతర ఛార్జీలు + ముగింపు తేది వరకు జేబు ఖర్చులతో సహా ఈ నోటిసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంక్‌కు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేద అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది. మీరు పైన ఉదహరించిన బకాయిని 60 రోజులలో లోపల తిరిగి చెల్లించని యెడల బ్యాంకు వారు సదరు చట్టంలోని అన్ని హక్కులను ఉపయోగించి మరియు అమ్మకము జరిగిన తరువాత పూర్తి బకాయి చెల్లించుటలో విఫలమైన బ్యాంకు వారు కోర్టు ఆఫ్ లా/డెబ్ట్ రికవరి ట్రిబ్యూనల్ ద్వారా మిగిలిన బకాయిని చట్టరిత్యా వసూలు చేయబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారము ఈ నోటిసు అందిన నుండి మీరు పైన చెప్పబడిన ఆస్తిని సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు, మరియు లావాదేవిలు జరుపరాదు, సదరు సెక్షన్ నిబంధనల అతిక్రమణ జరిగితే తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 31-07-2023 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

IKF Home Finance Limited
IKF Home Finance
Regd. Off.: 40-1-144, 1st Floor,Corporate Centre, M.G. Road, VIJAYAWADA, AP - 520010
CIN: U65922AP2002PLC039417 Phone: 866+2474644, 2474633 Fax: 0866+2485755
Email: cs@ikfhomefinance.com Web: www.ikfhomefinance.com

EXTRACT OF FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED JUNE 30, 2023

(Amount in Lakhs unless otherwise stated)

Sl. No.	Particulars	Quarter Ended 30-Jun-23 (Unaudited)	Quarter Ended 31-Mar-23 (Refer notes)*	Quarter Ended 30-Jun-22 (Unaudited)	Year Ended 31-Mar-23 (Audited)
1.	Total Income from Operations	3,124.71	2,598.21	1,454.24	8,878.54
2.	Net Profit / (Loss) for the period (before Tax and Exceptional items)	977.22	379.43	153.16	1,437.77
3.	Net Profit / (Loss) for the period before tax (after Exceptional items)	977.22	379.43	153.16	1,437.77
4.	Net Profit / (Loss) for the period after tax (after Exceptional items)	739.69	261.02	138.70	1,071.61
5.	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	739.69	261.02	138.70	1,129.72
6.	Paid up Equity Share Capital	6,335.42	6,214.32	4,659.64	6,214.32
7.	Reserves (excluding Revaluation Reserve)	8,860.93	8,106.38	4,052.48	8,106.38
8	Net worth	15,196.35	14,320.70	8,712.13	14,320.70
9	Outstanding Debt	54,247.65	52,387.60	31,777.32	52,387.60
10	Outstanding Redeemable Preference Shares	-	-	-	-
11.	Debt Equity Ratio	3.57	3.66	3.65	3.66
12.	Earnings Per Share (of Rs. 10 /- each) (for continuing and discontinued operations) -				
	1. Basic: (Rs)	1.17	0.53	0.34	2.18
	2. Diluted: (Rs)	1.17	0.53	0.34	2.18
13.	Capital Redemption Reserve	-	-	-	-
14.	Debenture Redemption Reserve	-	-	-	-
15.	Debt Service Coverage Ratio	NA	NA	NA	NA
16.	Interest Service Coverage Ratio	NA	NA	NA	NA

Note
a) The above is an extract of the detailed format of financial results filed with the Stock Exchanges under Regulation 33 and 52 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the financial results are available on the websites of the BSE Limited and the company at www.bseindia.com and www.ikfhomefinance.com respectively.
b) For the items referred in sub-clauses (a),(b),(d) and (e) of the Regulation 52 (4) of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015, the pertinent disclosures have been made to the Stock Exchanges i.e. BSE Limited and can be accessed at www.bseindia.com.
c) The previous year/period figures have been regrouped/reclassified whenever necessary to confirm to the current financial period figures.
* The figures for the 3 months ended 31st March, 2023 as reported in these financial results are the balancing figures between audited figures in respect of the full previous financial year and the published year to date figures up to the third quarter of the previous financial year. The figures up to the end of the third quarter of the previous financial year had only been reviewed and not subjected to audit.

For and on behalf of the Board of Directors of
IKF Home Finance Limited
Sd/-
V Vasantha Lakshmi
Managing Director
DIN: 03610979

Place : Hyderabad
Date : 09 Aug 2023

క్విట్ మోడీ

కాకినాడలో సిఐటియు అఖిలభారత ఉపాధ్యక్షులు జి.బేబిరాణిని బలవంతంగా అరెస్టు చేస్తున్న పోలీసులు

- అదాని, అంబానీలకు ఊడిగం చేస్తున్న ప్రధానిని గద్దె దింపుదాం
- రాష్ట్ర వ్యాప్తంగా 'క్విట్ ఇండియా' ఉద్యమ స్ఫూర్తితో నిరసనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

'క్విట్ మోడీ-సేవ్ ఇండియా' నినాదాలతో కలెక్టరేట్లు దద్దరిల్లాయి. దేశంలో ఉన్న పోర్టులు, స్టీల్‌ప్లాంట్, విమానాశ్రయాలు, రైల్వేలు, జాతీయ రహదారులు, బ్యాంకులు, ఇన్స్యూరెన్స్, గనులు తదితర ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడాన్ని నిరసిస్తూ అఖిలపక్ష కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహించారు. కాకినాడలో పోలీసులు అరెస్టులకు పాల్పడ్డారు. క్విట్ ఇండియా స్ఫూర్తితో చేపట్టిన ఈ ఆందోళనలో కార్మికులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'అదానీ, అంబానీలకు ఊడిగం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం' అని ప్రతినభూనారు.

విశాఖలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద 500 మందితో చేపట్టిన నిరసన దీక్షను సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు ప్రారంభించారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ అంబానీ, అదానీలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటు వారికి కట్టబెట్టాలని ఎన్ని కుట్రలు చేస్తున్నా విశాఖపట్నం కార్మికవర్గం 909 రోజులుగా పోరాడుతూ అడ్డుకుంటోందని, ఇదే ఐక్యతతో భవిష్యత్తులో మోడీని ఓడించడానికి కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పాత గాజువాక జంక్షన్‌లో దీక్షలను ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కెఎ.పాల్ సందర్శించి మద్దతు తెలిపారు. అనకాపల్లి నెహ్రూచౌక్ జంక్షన్ బస్టాప్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.లోకనాథం మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కొనసాగితే శ్రామికులందరికీ తీవ్రమైన నష్టం వాటిల్లుతుందన్నారు. కాకినాడలో జడ్‌పి సెంటర్ వద్ద చేపట్టిన మహాధర్నాను పోలీసులు భగ్నం చేశారు. ధర్నా ప్రారంభం కాకముందే పోలీసులు పలువురు నాయకులను బలవంతంగా అరెస్టు చేసి పోర్టు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సిఐటియు అఖిలభారత ఉపాధ్యక్షులు జి.బేబిరాణి, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వరరావు, ఎఐటియుసి రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యనారాయణ, టిఎన్‌టియుసి నాయకులు రాజారావు తదితరులు పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఉన్నారు. అనంతరం వారిని విడుదల చేశారు. తాళ్లరేవులో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిప్యూటీ తహశీల్దార్ సూరిబాబుకు వినతిపత్రం అందించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ వద్ద ధర్నా చేసి, డిఆర్ఒకు నాయకులు వినతిపత్రం అందించారు. నంద్యాలలో కలెక్టరేట్ వద్ద ధర్నాలో ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశం నుండి బిజెపిని తరిమివేయాలని, క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, మహిళలు, ఉద్యోగులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. కర్నూలు కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. అనంతపురం ఎల్ఐసి కార్యాలయం ఎదుట మహాధర్నాలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు పాల్గొని మాట్లాడారు. తిరుపతి హెడ్ పోస్టాఫీసు ఎదుట ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు పాల్గొన్నారు. పుత్తూరు, సూళ్లూరుపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద మహాప్రదర్శన నిర్వహించారు. చిత్తూరు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఏలూరు జ్యూట్‌మిల్లు సెంటర్‌లో అల్లూరి సీతారామరాజు విగ్రహం నిరసనలో ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు, ఎపి రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో క్విట్ ఇండియా స్తూపం వద్ద మహాధర్నా నిర్వహించారు. శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద క్విట్ వివక్ష, క్విట్ మతోన్మాదం పేరుతో కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పలాసలో కాశీబుగ్గ పాతబస్టాండ్‌లోని గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. టెక్కలిలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కుల ఉన్మాదం దిష్టి బొమ్మను దహనం చేయబోగా పోలీసులు అడ్డుకున్నారు. ముప్పాళ్లలో సేవ్ ఇండియా - సేవ్ అగ్రికల్చర్ కార్యక్రమం నిర్వహించారు. గుంటూరులో ర్యాలీలు నిర్వహించారు. నెల్లూరు, ప్రకాశం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలో కలెక్టరేట్‌ల వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. పార్వతీపురంలో సుందరయ్య భవనం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కడప, అన్నమయ్య జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళలు చేపట్టారు.

కర్నూలు కలెక్టరేట్ ఎదురుగా నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు, కార్యకర్తలు

వెంటాడుతున్న రుతుపవన విరామం

- సాధారణ స్థితిని దాటిన రుతుపవన ద్రోణి
- అన్నిచోట్లా పెరిగిన ఉష్ణోగ్రతలు
- మరో నాలుగు రోజులు ఇదే పరిస్థితి!

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

గత ఐదు రోజులుగా వాతావరణంలో ఇంత మార్పు ఏంటబ్బా? అంటూ రాష్ట్ర ప్రజానీకం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వేసవిలో ఉండే అసౌకర్యాన్ని ప్రజలు కొన్ని రోజులుగా అనుభవిస్తున్నారు. వాతావరణ శాఖ తాజా నివేదికను చూస్తే... 'జూన్-సెప్టెంబర్ రుతుపవన కాలంలో ఒక్కోసారి ఇలా 'స్తబ్దత'గా తయారవుతుంది. దీన్నే మాన్‌సూన్ ట్రఫ్ లేదా మాన్‌సూన్ బ్రేక్ కాలంగా పిలుస్తారు' అని నివేదికలో పేర్కొన్నారు. రాష్ట్రంలో 38 లేదా 39 డిగ్రీల ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. గడిచిన వారం రోజులుగా ఇవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వాతావరణ నిపుణులు చెబుతున్న ప్రకారం... మాన్‌సూన్ ట్రఫ్ అనేది పైకి వెళ్తోంది. వేసవిలో ఉండే అసౌకర్య స్థితిని రాష్ట్రం ఎదుర్కొనడానికి కారణం హిమాలయాల వైపు రుతుపవనాల ద్రోణి (మాన్‌సూన్) వెళ్లడమేనని చెబుతున్నారు. దీనివల్ల రుతుపవనాలు క్రియాశీలతను కోల్పోతాయి. దీన్నే రుతుపవనాల బ్రేక్ కాలంగా పిలుస్తారు. మరో నాలుగు రోజుల పాటు ఇదే వాతావరణం కొనసాగుతుందని అధికారులు చెబుతున్నారు. వాతావరణంలో తేమ ఎక్కువగా ఉండడం వల్ల గురు, శుక్రవారాల్లో రాష్ట్రమంతటా రెండు నుంచి మూడు డిగ్రీల వరకూ ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీనివల్ల రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలకు తీవ్రమైన అసౌకర్యం కలిగే అవకాశం ఉందని పేర్కొంది. కొన్నిచోట్ల ఎండల ప్రభావంతో భరించరాని పరిస్థితులు నెలకొంటాయని తెలిపింది. ఇప్పటికే నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లోని పలుచోట్ల 39.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో 35 డిగ్రీలు దాటిన కేంద్రాలు 629 ఉన్నాయి. వర్షపాతం లోటు రాష్ట్రమంతటా కలిపి 16.2 శాతం ఉంది.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, నర్రా శ్రీనివాసరావు, తదితరులు

12, 13 తేదీల్లో గుంటూరులో ఐలు రాష్ట్ర మహాసభ

- పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) 12వ రాష్ట్ర మహాసభ ఈ నెల 12, 13 తేదీల్లో గుంటూరులో నిర్వహిస్తున్నట్లు మహాసభ ఆహ్వాన సంఘం చైర్మన్ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. గుంటూరు గీతా రీజెన్సీలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మహాసభ పోస్టర్‌ను కెఎస్.లక్ష్మణరావు, ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ.. న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు, ప్రజాస్వామికవాదులు పాల్గొని రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరారు. నర్రా శ్రీనివాసరావు మాట్లా డుతూ న్యాయవాదుల సమస్యలపై దేశంలో పనిచేస్తున్న అతిపెద్ద సంఘం గా ఐలు గుర్తింపు పొందిందని, రాజ్యాంగంలోని ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకికవాద పరిరక్షణకు పనిచేస్తున్న సంఘంగా గుర్తింపు ఉందన్నారు. ఈ మహాసభను మొదటి రోజు మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ ప్రారంభిస్తారని, రెండో రోజు సెమినార్‌లో ప్రముఖ న్యాయవాది, ఇండియన్ సివిల్ రైట్స్ యాక్టివిస్ట్, లౌకిక రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేస్తున్న తీస్తా సెతల్వాద్ పాల్గొంటారని తెలిపారు.

సచివాలయాల్లో ప్రజా సమాచార అధికారులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ సచివాలయాల్లో ప్రజలకు అవసరమైన సమాచారం కోసం పబ్లిక్ ఇన్‌ఫర్మేషన్ అధికారులను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. సమాచార అధికారిగా పంచాయతీ సెక్రటరీ, అసిస్టెంట్ సమాచార అధికారిగా పంచాయతీ సెక్రటరీ గ్రేడ్-6 (డిజిటల్ అసిస్టెంట్), మొదటి అప్పిలేట్ అధికారిగా ఎంపిడిఒ వ్యవహరించనున్నారు.

చంద్రుని చుట్టూ 'చంద్రయాన్-3'

- 14 కల్లా మూడవ రౌండ్ పూర్తి

ప్రజాశక్తి - సూళ్లూరుపేట

చంద్రయాన్-3 చంద్రుని చెంతకు చేరుకొని జాబిలి చుట్టూ లూనార్ కక్ష్యలో తిరుగుతూ ఉంది. చంద్రునికి 174 కిలోమీటర్ల సమీప కక్ష్య నుండి 1,437 కిలోమీటర్ల దూరపు కక్ష్యలో తిరిగి రెండవ రౌండ్‌ను పూర్తి చేసింది. ఇలా మరో నాలుగు సార్లు తిరిగిన తరువాత చంద్రునిపై ల్యాండ్ అవుతుంది. బుధవారం మధ్యాహ్నం 1.30 గంటకు చంద్రయాన్-3 మిషన్ చంద్రుని చుట్టూ తిరిగే రెండవ రౌండ్‌ను విజయవంతముగా పూర్తి చేసింది. ఇక చంద్రుని కక్ష్యలో మూడవ రౌండ్ ను ప్రారంభించి, ఈ నెల 14 తేదీ ఉదయం 11:30 నుండి 12:30 గంటల మధ్యన మూడవ రౌండ్‌ను పూర్తి చేస్తుంది. శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి జులై 14 చంద్రయాన్-3 మిషన్‌ను ఇస్రో విజయవంతంగా ప్రయోగించిన విషయం విదితమే.

అర్చకుడిపై దాడి అహంభావానికి పరాకాష్ట

- జనసేన అధినేత పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

భీమవరం సోమేశ్వరస్వామి ఆలయంలోని సహాయ అర్చకుడు పంద్రంగి నాగేంద్రపవన్‌పై వైసిపి నాయకులు, ఆలయ బోర్డు చైర్మన్ భర్త యుగంధర్ దాడికి తెగబడటమే కాకుండా యజ్ఞోపవీతాన్ని తెంచేయడం పాలకవర్గం అహంభావానికి పరాకాష్ట అని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్చకులపై దాడి చేయడం, వారిని ఇబ్బంది పెట్టడం రాక్షసత్వమేనని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల నిర్వహణలో ప్రభుత్వ వైఖరి, ఆలయాలపై దాడుల గురించి కేంద్రానికి నివేదిక ఇవ్వనున్నట్లు పవన్‌కల్యాణ్ తెలిపారు.

దృష్టి మళ్లించేందుకే యుసిసి

'యూనిఫాం సివిల్ కోడ్' సెమినార్‌లో ఎంవిఎస్ శర్మ

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

సంక్షోభం నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే కేంద్ర ప్రభుత్వం అత్యవసరంగా ఏకరూప పౌరస్మృతి (యుసిసి)పై చర్చ జరగాలని కోరుకుంటోందని ఉత్తరాంధ్ర పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్ శర్మ విమర్శించారు. 'యూనిఫాం సివిల్ కోడ్'పై శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ సెమినార్ హాల్‌లో గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన బుధవారం నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉందని, దాన్ని కప్పిపుచ్చుకోవడానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నానా పాట్లు పడుతున్నారని అన్నారు. దేశంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏకరూప పౌర స్మృతి అమలు ఊసెత్తవద్దని 2015లో బిజెపి ప్రభుత్వం నియమించిన 21వ లా కమిషనే తేల్చిచెప్పిందని గుర్తు చేశారు. విభిన్న సంప్రదాయాలు, ఆచారాలున్న నేపథ్యంలో పౌరులందరికీ ఒకటే సివిల్ కోడ్ అమలు సాధ్యం కాదని చెప్పారు. ఆదేశిక సూత్రాల్లో ఉందని యుసిసిపై చర్చ జరపమంటు న్నారని, సమానత్వం, సామాజిక న్యాయం, అమలు మాటేమిటని ప్రశ్నించారు. దేశంలో పౌరుల మధ్య సమానత్వం అవసరమా, ఏకరూప పౌరస్మృతి అవసరమా? అని ప్రశ్నించారు. ఏ సమస్యలను చర్చించాలని ప్రజలు కోరుకుంటున్నారో కేంద్ర ప్రభుత్వ అజెండాలో అవి లేవని విమ ర్శించారు. సాఫ్ట్‌వేర్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ అమలైతే హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, కొచ్చిన్ నగరాలు కుప్పకూలిపోతాయని తెలిపారు. ఎపికి ప్రత్యేక హోదా, స్పెషల్ ప్యాకేజీ ఇవ్వని కేంద్ర ప్రభుత్వాన్ని వైసిపి, టిడిపి, జనసేన నిలదీయడానికి భయపడుతున్నాయన్నారు. గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం అధ్యక్షులు వి.జి.కె మూర్తి అధ్యతన నిర్వహించిన కార్యక్రమంలో రేడియంట్ హెల్త్ కేర్ వైద్యులు డాక్టర్ అదీబ్ హసన్, యూనివర్సిటీ న్యాయ కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ వై.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సెమినార్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్ శర్మ

రిలయన్స్‌కు 1.67 లక్షల ఉద్యోగులు గుడ్‌బై..

- జియోకు 41వేల మంది రాజీనామా
- ఏడాదిలోనే కంపెనీని వీడారు

న్యూఢిల్లీ : కార్పొరేట్ కంపెనీల్లో సాధారణంగా పని ఒత్తిడికి తోడు కష్టానికి తగ్గ వేతనాలు ఇవ్వరనే అరోపణలు ఉన్నాయి. అధిక పనికి తోడు చేసిన కష్టానికి ఫలితం దక్కకపోవడంతో సిబ్బంది నిరాశ చెందుతుంటారు. కొత్త అవకాశాలను వెతుక్కునే వారూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్‌లోని వేలాది మంది ఉద్యోగులు ఆ సంస్థకు గుడ్‌బై చెప్పారేమో. గడిచిన ఆర్థిక సంవత్సరం (2022-23)లో ఏకంగా రిలయన్స్‌ను 1.67 మంది ఉద్యోగులు వీడారు. వీరిలో రిలయన్స్ జియో, రిలయన్స్ రిటైల్ విభాగాలకు చెందిన వారు మెజారిటీగా ఉన్నారు. 2022-23లో రిలయన్స్ టెలికాం విభాగమైన జియోకు 41,818 మంది ఉద్యోగులు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఇక రిలయన్స్ రిటైల్ విభాగంలో 1,19.229 మంది మానేశారు. ఒక్క ఏడాదిలోనే మొత్తంగా రిలయన్స్ గ్రూప్‌లో 1,67,391 మంది ఉద్యోగులు ఇంటి బాట పట్టారు. రిలయన్స్ వార్షిక నివేదికలో ఈ గణాంకాలు వెల్లడయ్యాయని బుధవారం పలు రిపోర్ట్‌లు వచ్చాయి. రిలయన్స్‌లో ఉద్యోగాలు వీడే వారి శాతం (అట్రిషన్ రేట్) అంతకుముందు ఏడాదితో పోల్చితే 64.8 శాతం పెరగడం గమనార్హం. రాజీనామా చేసిన వారిలో ఎక్కువ మంది జూనియర్ స్థాయి నుంచి మధ్యస్థాయి మేనేజ్‌మెంట్ ఉద్యోగులే ఉన్నారని సమాచారం.



జిఎస్‌టి దెబ్బతో ఎంపిఎల్‌లో 350 ఉద్యోగాలు ఫట్

న్యూఢిల్లీ : ఆన్‌లైన్ గేమింగ్‌పై ఇటీవల అత్యధికంగా 28 శాతం జిఎస్‌టి విధించడంతో ఆ రంగం ఒత్తిడికి గురి కావడం మొదలయ్యింది. ఈ నేపథ్యంలోనే ప్రముఖ ఆన్‌లైన్ గేమింగ్, ఫాంటసీ స్పోర్ట్స్ స్టార్టప్ మొబైల్ ప్రీమియం లీగ్ (ఎంపిఎల్)లో ఉద్యోగులను తీసివేస్తున్నట్లు తెలుస్తోంది. సంస్థలో పనిచేస్తున్న వారిలో 350 మంది ఉద్యోగులను ఇంటికి పంపించనున్నారని సమాచారం. ఇది భారత్‌లో పనిచేస్తున్న వారిలో 50 శాతానికి సమానం కావడం గమనార్హం. జిఎస్‌టి కౌన్సిల్ తీసుకున్న నిర్ణయంతో పన్ను భారం 350 శాతం నుంచి 400 శాతానికి పెరిగిందని.. ఇంతటి భారాన్ని భరించడం కష్టమని ఎంపిఎల్ సహ వ్యవస్థాపకులు సాయి శ్రీనివాస్, సుధా మల్హోత్ర ఉద్యోగులకు పంపిన ఇ-మెయిల్‌లో పేర్కొన్నారు.

రాకాసి అలలకు మత్స్యకారుడు దుర్మరణం

ప్రజాశక్తి - రణస్థలం (శ్రీకాకుళం)

రాకాసి అలలకు ఓ మత్స్యకారుడు మరణించాడు. సముద్రంలో పడవ బోల్తా పడడంతో శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం కొవ్వాడ మత్స్యలేశంకు చెందిన అల్లిపల్లి అప్పన్న (51) బుధవారం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సముద్రంలో చేపల వేటకు కొవ్వాడ మత్స్యలేశంకు చెందిన అల్లిపల్లి అప్పన్న, మైలపల్లి సత్యం, కారి అప్పన్న, మైలపల్లి పోతయ్య వెళ్లారు. కొంత దూరం వెళ్లాక రాకాసి అలల ఉధృతికి పడవ బోల్తా పడడంతో నలుగురు మత్స్యకారులూ సముద్రంలో పడిపోయారు. మైలపల్లి సత్యం, కారి అప్పన్న, మైలపల్లి పోతయ్య ఈత ఆడుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారు. అప్పన్న రాకపోవడంతో తిరిగి ముగ్గురూ ఈదుకుంటూ పడవ దగ్గరకు వెళ్లారు. బోల్తా పడిన పడవను మాములు స్థితికి తీసుకురాగా, పడవ కింద అప్పన్న విగతజీవిగా పడి ఉన్నాడు. జె.ఆర్ పురం పోలీసులు అప్పన్న మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు. మృతునికి భార్య చుక్కమ్మ, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

పదిమందికి ఉపాధి కల్పించాలి

బడుగు వికాసం పంపిణీలో మీడియా అకాడమీ కార్యదర్శి తిలక్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జగనన్న బడుగు వికాసం పథకం ద్వారా ఎస్‌సి, ఎస్‌టి, బిసి లబ్ధిదారులు ఆర్థికంగా ఎదిగి పదిమందికి ఉపాధి కల్పించాలని సిఆర్ మీడియా అకాడమీ కార్యదర్శి మామిడిపల్లి బాలగంగాధర తిలక్ అన్నారు. కృష్ణా జిల్లా గన్నవరంలోని మహీంద్ర షోరూములో జగనన్న బడుగు వికాసం లబ్ధిదారులకు టిప్పర్లు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు తిలక్ అధ్యక్షత వహించారు. టిప్పర్లకు సంబంధించిన కనీస పరిజ్ఞానం లబ్ధిదారులకు ఉండాలని తెలిపారు. సక్రమంగా ప్రతినెలా బ్యాంకు రుణం చెల్లించేందుకు వీలుగా ఆదాయం పొందే అవకాశాలను ముందుగానే గుర్తించే వ్యాపార లక్షణాలు అలవరుచుకోవాలని తెలిపారు. నిరంతరం పోటీ ఉండే వ్యాపార రంగంలో ఏమరుపాటు పనికిరాదని వివరించారు. రూ.58 లక్షల విలువైన టిప్పర్లను 45 శాతం మేర సబ్సిడీ ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందించడం అభినందనీయమని, రుణాన్ని వెంటనే అందించిన సెంట్రల్ బ్యాంకు అధికారులు, దళిత పారిశ్రామికవేత్త కడియం వెంకట్రావును తిలక్ అభినందించారు. సెంట్రల్ బ్యాంకు ఆర్‌ఎం సత్యనారాయణమూర్తి లబ్ధిదారులకు టిప్పర్ తాళాలు అందించారు. బ్యాంకు చీఫ్ మేనేజర్ రవీంద్ర అధికారులు వనిత, మహీంద్ర కంపెనీ సిఎండి కిషన్, రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో ఉద్రిక్తత

- కొడాలి క్షమాపణ చెప్పాలని చిరంజీవి అభిమానుల ఆందోళన

ప్రజాశక్తి - గుడివాడ

చిరంజీవిపై చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ కృష్ణాజిల్లా గుడివాడలో చిరంజీవి అభిమానులు బుధవారం ఆందోళన చేశారు. నానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న చిరంజీవి అభిమానులను విజయవాడ - గుడివాడ రోడ్డులో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో చిరంజీవి అభిమానులకూ, పోలీసులకూ మధ్య తోపులాట జరిగింది. ఈ నేపథ్యంలో చిరంజీవి యువత అధ్యక్షులు కందుల రవి, జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బూరగడ్డ శ్రీకాంత్‌తోపాటు పలువురు అభిమానులను అరెస్టు చేసి వాహనాల్లో తరలించేందుకు పోలీసులు సిద్ధమవ్వగా వాహనాలను అభిమానులు అడ్డుకున్నారు. ఉద్రిక్తత వాతావరణం నెలకొనడంతో ముఖ్య నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన నేతలను టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పరామర్శించారు. అనంతరం అరెస్టు చేసిన నాయకులను పోలీసులు విడుదల చేశారు.

పోలీసు వాహనాలకు అడ్డుగా పడుకుని నిరసన తెలుపుతున్న చిరంజీవి అభిమానులు, జనసేన నేతలు

కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ వివాహం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజి తసింగ్ సీన్ సిన్వార్ బుధ వారం తమ కార్యాలయంలో రిజిస్టర్ వివాహం చేసుకు న్నారు. రాజస్థాన్ రాష్ట్రాని కి చెందిన అపరాజిత సింగ్ అదే రాష్ట్రానికి చెందిన ట్రైనీ ఐపిఎస్ అధికారి దేవేంద్రకుమార్‌ను మచిలీపట్నం కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో జిల్లా రిజిస్ట్రార్ దుర్గాప్రసాద్, సబ్ రిజిస్టర్ జగన్ మోహన్‌రావు ఆధ్వర్యంలో రిజిస్టర్ వివాహం చేసుకున్నారు. ఎటువంటి హంగు ఆర్భాటం లేకుండా కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది సమక్షంలో దండలు మార్చుకున్నారు. దంపతు లకు కలెక్టరేట్, జాయింట్ కలెక్టర్ కార్యాలయాల ఉద్యోగులు, జాయింట్ కలెక్టర్ అభినందనలు తెలిపారు.

దేవేంద్రకుమార్, అపరాజితసింగ్ దంపతులు రిజిస్టర్ వివాహం చేసుకున్న కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్

మెరుగైన పిఆర్‌సి ప్రకటిస్తారని ఆశిస్తున్నాం

- ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, శివారెడ్డి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరికీ మెరుగైన పిఆర్‌సిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటిస్తారని ఆశిస్తున్నామని ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాసరావు, కెవి.శివారెడ్డి తెలిపారు. కాకినాడలోని ఎపిఎన్‌జిఒ కార్యాలయంలో సంఘం నాయకులతో బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. జిల్లాల పునర్విభజన జరిగిన సందర్భంగా గెజిటెడ్ ఉద్యోగులనూ నిబంధనలను సవరించి సంఘంలో చేర్చుకోనున్నట్లు ప్రకటించారు. హక్కుల కోసం పోరాటం చేసే ఎవరికైనా తమ మద్దతు ఉంటుందన్నారు. ఈ నెల 21, 22 తేదీల్లో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్ర మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మిగిలిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులనూ రెగ్యులర్ చేయాలని సిఎం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. కనీస వేతనాలు అమలు చేయాలని, సకాలంలో వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని తెలిపారు.

ఇద్దరు పిల్లల సహా తల్లి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి -కరాస, విశాఖ

విశాఖ జిపిఎంసి 52వ వార్డు పరిధి మర్రి పాలెం ఉడా లే-అవుట్‌లోని ప్రకాష్ రెసిడెన్సీలో ఓ మహిళ, ఇద్దరు పిల్లలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన మంగళ వారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం... ప్రకాష్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా లక్ష్మణ్ విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన భార్య సంధ్య (25), ఇద్దరు పిల్లలు గౌతమ్ (7), అలేఖ్య (5)తో కలిసి తొమ్మిది నెలల నుంచి అక్కడే నివాసముంటున్నారు. మంగళవారం అర్ధరాత్రి సమయంలో భార్య, ఇద్దరు పిల్లలు కనిపించకపోవడంతో పోలీసులకు భర్త ఫిర్యాదు చేశాడు. కంచరపాలెం సిఐ సాయి తన సిబ్బందితో కలిసి అపార్ట్‌మెంట్ వద్దకు వచ్చారు. నీటి సంపు మూత తీసి ఉండడంతో అనుమానం వచ్చి నీటిని తోడించారు. ఆ సంపులో ముగ్గురి మృతదేహాలూ ఉండడాన్ని గమనించి బయటకు తీయించి, కెజిహెచ్‌కు తరలించారు. ఎసిపి అన్నెపు నరసింహమూర్తి ఆధ్వర్యాన ఎయిర్‌పోర్టు పోలీసులు అనుమానాస్పద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉందని, సీసీ టీవీ ఫుటేజ్, పోస్టుమార్టం నివేదిక ఆధారంగా విచారణ చేపడతామని పోలీసులు తెలిపారు.

మృతిచెందిన సంధ్య, గౌతమ్, అలేఖ్య (ఫైల్)

త్వరలో కర్నూలుకు వందే భారత్ రైలు

- ట్రయల్ రన్ నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే అధికారులు

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

త్వరలో కర్నూలుకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు రానుంది. ఈ మేరకు డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్‌తో పాటు ఆయా విభాగాల అధికారులు, సాంకేతిక సిబ్బంది ఈ రైలులో ప్రయాణించారు. ఉదయం 11 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరిన ఈ రైలు 1:30 గంటలకు కర్నూలుకు చేరుకుంది. అనంతరం డోన్ వరకు వెళ్లి తిరిగి సికింద్రాబాద్ వెళ్ళిపోయింది. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ స్పీడ్, ట్రాక్ సామర్థ్యం, సిగ్నలింగ్ తదితర అంశాలు పరిశీలించడానికి ట్రయల్ రన్ నిర్వహించామని అధికారులు తెలిపారు.

మహాత్మ గాంధీకి ప్రతిపక్షాల నివాళి

- రాజ్యసభలో నాలుగు బిల్లులు ఆమోదం
- టిఎంసి ఎంపి డెరిక్ ఓబ్రెయిన్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

1942 క్విట్ ఇండియా ఉద్యమాన్ని (క్విట్ ఇండియా దివస్) స్మరించుకుంటూ ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం పార్లమెంటు ఆవరణంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ప్రతిపక్ష నేతలు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అలాగే పార్లమెంటు ఉభయ సభల్లో స్వాతంత్ర్య సమరయోధులకు ఎంపిలు మౌనం పాటించి నివాళులర్పించారు. రాజ్యసభ ప్రారంభం కాగానే మణిపూర్‌పై చర్చకు ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. దీనికి వ్యతిరేకంగా అధికార పక్ష ఎంపిలు నినాదాలు ఇచ్చారు. దీంతో ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు వైపుల సభ్యులు తమ స్థానాల్లో కూర్చోవాలని సూచించారు. సభ్యులు వినకపోయేసరికి తనకు దు:ఖంగా ఉందనిజగదీప్ ధన్‌ఖర్ అన్నారు. వెంటనే 17 నిమిషాల్లోనే సభను మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో రాజ్యాంగ (ఎస్‌సి) ఆర్డర్ సవరణ బిల్లును చర్చకు పెట్టారు. అయితే ప్రతిపక్ష ఎంపిలు నినాదాలు హోరెత్తించారు. ప్రతిపక్ష నేతకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో సభను మధ్యాహ్నం 2:45 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి సభకు రావాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌పై వివరణాత్మక చర్చ జరగాలని తాము కోరుకుంటున్నామని అన్నారు. డిఎంకె ఎంపి తిరుచ్చి శివ మాట్లాడుతూ.. రూల్ 267 కింద చర్చ జరగాలని, ప్రధాన మంత్రి రావాలని కోరుతున్నామని, ప్రభుత్వం కేవలం హోంమంత్రి ఉంటారని చెబుతుందని, మీరే దీనికి ఒక మార్గం వెతకాలని కోరారు. తాను అధికార, ప్రతిపక్ష నేతలతో చర్చిస్తానని ఛైర్మన్ ధన్‌ఖర్ అన్నారు. వెంటనే ఖర్గే మాట్లాడుతూ తమ డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకరించటం లేదని, కనుక తాము నిరసనగా వాకౌట్ చేస్తున్నామని తెలిపారు. అనంతరం డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, రాజ్యాంగ (ఎస్‌సి) ఆర్డర్ సవరణ బిల్లు, అనుసంధన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ బిల్లు, ఫార్మసీ (సవరణ) బిల్లు, తీర ఆక్వాకల్చర్ అథారిటీ (సవరణ) బిల్లులు మూజువాణి ఓటుతో ఆమోదించుకున్నారు. టిఎంసి ఎంపి డెరిక్ ఓబ్రెయిన్‌పై సస్పెన్షన్ ఎత్తి వేశారు.

శాంతిని పునరుద్ధరించండి
అవిశ్వాస తీర్మానంపై చర్చలో మిథున్ రెడ్డి

మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించడం ప్రభుత్వ బాధ్యత అని వైసిపి లోక్‌సభ పక్షనేత పివి మిథున్ రెడ్డి అన్నారు. బుధవారం లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో మిథున్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో మహిళలను గౌరవించడం సంప్రదాయంగా వస్తుందని, అందుకనే మదర్ ఇండియా అంటామని అన్నారు. మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న నేరాలు చాలా బాధను కలిగిస్తున్నాయని తెలిపారు. రెండు గ్రూపులను కలిపి కూర్చోబెట్టి చర్చలు జరపాలని, పరిష్కారం తీసుకురావాలని కోరారు. మహిళలపై హింస అంతర్జాతీయంగా మనదేశ ఇమేజ్‌ను దిగజార్చిందని అన్నారు. విదేశాల్లో ఉండే చాలా మంది తనకు ఫోన్ చేసి, దేశంలో ఏం జరుగుతుందని అడుగుతున్నారని పేర్కొన్నారు. మణిపూర్ లాంటి సంఘటనలు దేశంలో జరగడం, దేశానికే అవమానమని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గురించి చెబుతున్నామని, ఇలాంటి ఘటనలు దాన్ని విఘాతం చేస్తాయని తెలిపారు. మణిపూర్ చాలా చిన్న రాష్ట్రం కావొచ్చు, ఇద్దరే ఎంపిలుండొచ్చు, అయినంత మాత్రాన మణిపూర్ దేశంలో భాగం కాదని అనుకోకూడదన్నారు. కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, దీనికి బాధ్యత ప్రభుత్వమే వహించాలని అన్నారు. దేశ ప్రయోజనాల కోసం మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించాలని, ఎక్కడ మతోన్మాద హింస జరిగినా అక్కడ శాంతిని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అలా చేయకపోతే ప్రజాస్వామ్యానికి అర్థం లేదని, దేశ పురోగతికి ఐక్యత చాలా ముఖ్యమని తెలిపారు. మణిపూర్‌లో బలగాలను దించి శాంతిని పునరుద్ధరించాలని, సమస్యకు గల కారణాలను వెతకాలని సూచించారు. రిజర్వేషన్ అంశంపై భాగస్వామ్య పక్షాలందరితో చర్చించాలని, అప్పుడు అర్థవంతమైన ముగింపు వస్తుందని తెలిపారు. ప్రభుత్వానికి పూర్తిస్థాయి మెజార్టీ ఉందని, కనుక అవిశ్వాస తీర్మానం అవసరం లేదని తమ పార్టీ భావిస్తోందన్నారు. మణిపూర్ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. తాము అవిశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.

అవిశ్వాసంపై నేడు ఓటింగ్

- ప్రధాని మోడీ సమాధానం
- కేంద్ర ప్రభుత్వానికి వైసిపి, టిడిపి మద్దతు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై గురువారం ఓటింగ్ జరగనుంది. పార్లమెంటుకు రాకుండా ఉన్న ప్రధాని మోడీని సభకు రప్పించి, మాట్లాడించడానికి ఒక సాధనమే అవిశ్వాస తీర్మానమని ప్రతిపక్షాలు మొదటి నుంచి చెబుతున్నాయి. అందులో భాగంగానే మణిపూర్ అంశంపై మాట్లాడకుండా మౌనంగా ఉన్న మోడీపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టామని ప్రతిపక్షాలు చెబుతున్నాయి. అది గురువారం నెరవేరనుంది. అవిశ్వాస తీర్మానంపై ప్రధాని మోడీ సమాధానం ఇవ్వనున్నారు. ఈ తీర్మానంపై ఓటింగ్‌లో ఎలాగూ ప్రభుత్వమే గెలుస్తుందని అందరికీ తెలుసు. ప్రస్తుత లోక్‌సభ అధికారిక లెక్కల ప్రకారం ప్రభుత్వానికి మద్దతుగా 369, ప్రతిపక్షానికి మద్దతుగా 154, తటస్థంగా 16 మంది మద్దతు ఉంది.

మోడీ సర్కారుకు మద్దతుగా 369 మంది

నరేంద్ర మోడీ ప్రభుత్వానికి 369 మంది సభ్యుల (లోక్‌సభ స్పీకర్‌తో కలిపి) మెజారిటీ ఉంది. బిజెపికి 301 సీట్లు ఉన్నాయి. కూటమి భాగస్వాములుగా ఉన్న పార్టీల్లో శివసేన (షిండే)-13, రాష్ట్రీయ లోక్ జన్‌శక్తి పార్టీ (ఆర్ఎల్‌జెపి)-5, అప్నాదళ్ సోనీలాల్ (ఎడిఎస్)-2, లోక్ జన్‌శక్తి పార్టీ (రామ్ విలాస్)-1, అన్నాడిఎంకె-1, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (అజిత్ పవార్)-1, ఆల్ ఝార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్ (ఎజెఎస్‌యు)-1, నేషనలిస్ట్ డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (ఎన్‌డిపిపి)-1, నాగా పీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌పిఎఫ్)-1, నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి)-1, సిక్కిం క్రాంతికారి మోర్చా (ఎస్‌కెఎం)-1, మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్‌ఎఫ్)-1, ఇండిపెండెంట్లు (సుమలత, నవనీత్ కౌర్)-2 ఉన్నారు. ఎన్‌డిఎలో భాగస్వామిగా లేని ఎపిలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు వైసిపి, టిడిపి, ఒడిశాలోని అధికార పార్టీ బిజెడి అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగానే ఉన్నాయి. వైసిపికి 22, టిడిపికి 3, బిజెడికి 12 మంది ఎంపిలు ఉన్నారు.

ప్రతిపక్ష కూటమి 'ఇండియా' బలం 154

కొత్తగా 26 పార్టీలతో ఏర్పడిన ప్రతిపక్ష కూటమి ఇండియాకు 154 మంది సభ్యుల బలం ఉంది. అందులో కాంగ్రెస్‌కు 51 మంది ఎంపిలు ఉన్నారు. డిఎంకెకు 24, టిఎంసి 23, జెడియు 16, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) 6, ఎన్‌సిపి (శరద్ పవార్) 4, సిపిఎం 3, ఎస్‌పి 3, ఐయుఎంఎల్ 3, జెకెఎన్‌సి 3, సిపిఐ 2, ఆప్ 1, జెఎంఎం 1, ఆర్ఎస్‌పి 1, విసికె 1, కేరళ కాంగ్రెస్ (మణి)కి ఒక ఎంపి ఉన్నారు. కూటమిలో లేని బిఆర్ఎస్ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇచ్చింది. ఆ పార్టీకి తొమ్మిది మంది ఎంపిలు ఉన్నారు. అలాగే ఎంఐఎంకు ఇద్దరు ఎంపిలు ఉన్నారు.

తటస్థంగా 16

తీర్మానంపై తటస్థంగా ఉన్న పార్టీలకు 16 మంది ఎంపిలు ఉన్నారు. బిఎస్‌పి 9, శిరోమణి అకాలీ దళ్-2, జెడిఎస్ 1, రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ (ఆర్ఎల్‌పి)-1, ఆల్ ఇండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎఐయుడిఎఫ్)-1, శిరోమణి అకాలీదల్ (అమృత్‌సర్)-1, స్వతంత్ర అభ్యర్థి హీరా శరణ్య ఉన్నారు. ఘాజీపూర్, చంద్రాపూర్, పూణే, అంబాలా స్థానాలు ఖాళీగా ఉన్నాయి.

లైంగిక ఉద్దేశం లేకుండా ముట్టుకుంటే నేరం కాదు

- కోర్టులో బ్రిజ్ భూషణ్ వాదన

న్యూఢిల్లీ : "లైంగిక ఉద్దేశ్యం లేకుండా ఒక మహిళను ముట్టుకోవడం లేదా ఆలింగనం చేసుకోవడమనేది నేరం కాదు" అని బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ పేర్కొన్నారు. భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యుఎఫ్ఐ) అధ్యక్షుడిగా ఆయన రెజ్లర్లపై లైంగిక వేధింపులకు దిగారంటూ ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఇందుకు సంబంధించి నమోదైన కేసు విచారణ బుధవారం అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు జరిగింది. తనపై నమోదైన అభియోగాలను ఆయన వ్యతిరేకించారు. రెజ్లర్లు వారి ప్రతిభను ప్రదర్శించినప్పుడు అభినందిస్తూ వారిని సింగ్ హత్తుకున్నారని ఆయన తరపు న్యాయవాది రాజీవ్ మోహన్ పేర్కొన్నారు. పతకం సాధించిన సమయంలో ఆలింగనం చేసుకోవడమనేది సంతోషాన్ని వ్యక్తపరిచే చర్యగా చూడాలని వాదించారు. కేంద్ర ప్రభుత్వం నుండి ముందుగా అనుమతి తీసుకోకుండా తన క్లయింట్‌పై విచారణను చేపట్టలేరని అన్నారు. మేజిస్ట్రేట్ కేవలం నేరాన్ని పరిగణనలోకి మాత్రమే తీసుకోగలరు, అంతేకానీ విచారణతో ముందుకు సాగలేరని అన్నారు. అత్యాచారం, దాడి, లైంగిక దాడులనేవి కొనసాగే నేరాలు కాదని, వాటిపై కోర్టును ఆశ్రయించడానికి ఒక కాల పరిమితి వుంటుందని, ఇప్పుడు ఆ కాల పరిమితి ముగిసిపోయినందున ఈ నేరాలను కోర్టు పరిగణనలోకి తీసుకోలేదని వాదించారు. పైగా నేరాలు జరిగినట్లుగా చెబుతున్న ప్రాంతాలు దేశానికి వెలుపల అయినందున కోర్టుకు ప్రాదేశిక పరిధి కూడా లోపించిందని అన్నారు. 11వ తేదీ వరకు ఈ వాదనలు కొనసాగనున్నాయి. అంతర్జాతీయ రెజ్లర్లు ఆందోళన చేసిన నేపథ్యంలో బ్రిజ్‌భూషణ్‌పై విచారణ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

ట్యునీషియాలో వలస కార్మికుల పడవ బోల్తా

- 41 మంది మృతి

రోమ్ : ట్యునీషియాలో వలస కార్మికులతో ప్రయాణిస్తున్న ఒక పడవ బోల్తా పడి 41మంది మరణించారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారు. ఈ విషయాన్ని ఇటలీ ప్రభుత్వ టెలివిజన్ ఆర్ఎఐ వెల్లడించింది. ఈ ప్రమాదం నుంచి నలుగుర్ని రక్షించినట్లు తెలిపింది. ట్యునీషియా నుంచి వలస కార్మికులు పడవలో ఇటలీకి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గత కొన్నేళ్లుగా ట్యునీషియా నుంచి ఇటలీకి వలసలు అధికమైనట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో ప్రమాదాలు కూడా అధికంగానే జరుగుతున్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ ఆ దేశం నుంచి 93 వేల మంది ఇటలీకి వలస వచ్చారు. గత ఏడాదిలో వలస వచ్చిన వారి సంఖ్య (45 వేలు) కంటే ఇది రెండింతలు ఎక్కువ.

త్వరలో వియత్నాంలో పర్యటిస్తా : బైడెన్

అల్బూకర్కీ (న్యూ మెక్సికో) : త్వరలోనే వియత్నాంలో పర్యటించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తెలిపారు. అమెరికాతో సంబంధాలను పెంచుకుని, ప్రధాన భాగస్వామిగా మారాలని వియత్నాం భావిస్తోందని, అందుకే ఆ దేశంలో పర్యటించనున్నామని చెప్పారు. న్యూ మెక్సికోలో రాజకీయ నిధుల సేకరణ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బైడెన్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దీనిపై వైట్‌హౌస్ ప్రతినిధి స్పందిస్తూ, దీనిపై ఈ తరుణంలో వ్యాఖ్యానించడానికి ఇంతకన్నా ఏమీ లేదని అన్నారు. వియత్నాం ప్రధాని ఫామ్ మిన్ చిన్, అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్‌లు ఏప్రిల్‌లో సమావేశమైనప్పుడు ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేసుకోవాలన్న ఆకాంక్షను వ్యక్తపరిచారు. బలంగా ఎదుగుతున్న చైనాను ఎదుర్కొనడానికి ఆసియాలోని దేశాలతో సంబంధాలను పటిష్టపరుచుకోవాలని అమెరికా యోచిస్తోంది. ఈ నేపథ్యంలోనే వియత్నాంలో పర్యటనను చూడాల్సి వుంది.

ఆదివాసీ హక్కులకు, అటవీ చట్టాలకు సమాధి

- ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి వెంకట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆదివాసీ హక్కులకు, అటవీ చట్టాలకు మోడీ ప్రభుత్వం సమాధి కడుతుందని ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. అటవీ సంపదను కాజేసేందుకు ఆదివాసీ ప్రజల జీవితాలను అఘాతంలోకి నెడుతున్న మతోన్మాద బిజెపి, కార్పొరేట్ శక్తుల కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలకు అండగా వారి హక్కుల రక్షణకు ఉద్యమించాలన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బుధవారం నాడిక్కడ వ్యవసాయ కార్మిక సంఘం, ఆదివాసీ అధికార మంచ్ ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి దోహదపడే విలువైన ప్రకృతి వనరులు గిరిజనుల నివసిస్తున్న ప్రాంతాల్లో ఉన్నాయని, వాటిని కాజేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల రక్షణ గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. ఆదివాసీ ప్రజల బాధలు అరణ్య రోదనగా మారకూడదని, వారి హక్కుల రక్షణ కోసం ప్రజాతంత్ర వాదులందరూ కలిసి ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. ఆదివాసీ అధికార మంచ్ నాయకులు రాంబాబు మాట్లాడుతూ.. ఆదివాసీల పట్ల కేంద్రంలోని బిజెపి పాలకులకు, రాష్ట్ర ప్రభుత్వాలకు లెక్క లేకుండా పోయిందని అన్నారు. ఆదివాసీ హక్కుల దినోత్సవం స్ఫూర్తిగా కార్మిక సంఘాలతో కలిసి పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ అధికార మంచ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎ రవి, నాగమణి, రామకృష్ణ, వాణిశ్రీ, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

మా రాష్ట్రం పేరును 'కేరళం' గా మార్చండి !

- కేరళ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం

తిరువనంతపురం : కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా 'కేరళం' గా మార్చాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్ర శాసనసభ బుధవారం ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణ చేయాల్సిందిగా అసెంబ్లీ కోరింది. కేరళ శాసనసభ కార్యకలాపాల నిర్వహణ 118వ నిబంధన కింద ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీర్మానాన్ని ప్రతిపాదించారు. అధికార రికార్డుల్లో ముఖ్యంగా ఇంగ్లీషులో కేరళగా ప్రస్తావిస్తున్నప్పటికీ మలయాళంలో 'కేరళం' అన్నది అందరికీ ఆమోదయోగ్యమైన పేరు. రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్ కూడా రాష్ట్ర పేరును కేరళగానే పేర్కొంది. "మలయాళంలో మా రాష్ట్రం పేరు కేరళం. 1956 నవంబరు 1వ తేదీన భాషా ప్రాతిపదికన రాష్ట్రాలు పునర్విభజన చేయబడ్డాయి. 'కేరళప్పిరవి' డేను కూడా నవంబరు 1వ తేదీనే చేసుకుంటున్నాం. మలయాళం మాతృభాషగా వున్నవారందరికీ సమైక్య కేరళం కావాలన్నది స్వాతంత్ర్యోద్యమ కాలం నాటి నుండి డిమాండ్‌గా వుంది. అయితే, రాజ్యాంగంలోని ఫస్ట్ షెడ్యూల్ రాష్ట్ర పేరును కేరళగా పేర్కొంది. దీన్ని కేరళంగా సవరించేందుకు రాజ్యాంగంలోని 3వ అధికరణ కింద అత్యవసరంగా చర్యలు తీసుకోవాలి." అని తీర్మానం పేర్కొంది. కొత్త రాష్ట్రాల ఏర్పాటు, ప్రాంతాలు, సరిహద్దుల మార్పు లేదా ప్రస్తుతమున్న రాష్ట్రాల పేర్ల మార్పు గురించి 3వ అధికరణ పేర్కొంటోంది. 8వ షెడ్యూల్ కింద పొందుపరచబడిన అన్ని భాషల్లోనూ కేరళంగా మార్పు చేయాల్సిందిగా తీర్మానం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

సిపిఎంపై అపనిందలకు పొలిట్‌బ్యూరో ఖండన

న్యూఢిల్లీ : 'దేశద్రోహి పార్టీ' అంటూ సిపిఎంపై, ఆ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శిపై లోక్‌సభా వేదికగా బిజెపి ఎంపి నిషికాంత్ దూబే చేసిన వ్యాఖ్యలను సిపిఎం పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. పైగా పార్లమెంటరీ పద్ధతులను, సాంప్రదాయాలను దారుణంగా ఉల్లంఘిస్తూ దూబే, తన పాయింట్‌ను రుజువు చేసుకోడానికి వేలాది ఇ మెయిల్స్‌ను రికార్డు చేయాలనుకుంటున్నారని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఆయన అలా చేసినట్లైతే, వారు చేసిన వాదనల్లో ఎంత అసత్యాలు, అవాస్తవాలు వున్నాయో వెల్లడవుతుందని పేర్కొంది. ఈ విషయంపై మీడియాలోని ఒక వర్గం నిర్వహిస్తున్న తప్పుడు ప్రచారాన్ని కూడా సిపిఎం ఖండించింది. సిపిఎం రాజకీయాలు, సిద్ధాంతాలు తెరిచిన పుస్తకం వంటివి. హిందూత్వ మతోన్మాద సిద్ధాంతాలకు వామపక్షాలు అత్యంత వ్యతిరేకమని బిజెపికి కూడా బాగా తెలుసునని, అందుకే ఇలా దుష్ప్రచారాన్ని నిర్వహిస్తోందని పొలిట్‌బ్యూరో విమర్శించింది.

మణిపూర్‌లో భరతమాత హత్య

(మొదటి పేజీ తరువాయి)

నీకు ఏమైంది?' అని అడిగా, దీనికి ఆమె 'నాకు ఒకే కొడుకు ఉన్నాడు. నా కళ్ల ముందే అతనిని కాల్చిచంపారు. రాత్రంతా, నేను అతని మృతదేహంతో కూర్చున్నాను. ఆ తరువాత భయంతో నేను నా ఇంటిని విడిచిపెట్టాను. నా బట్టలు, ఓ ఫొటో మాత్రమే నా దగ్గర ఉన్నాయి' అని ఆమె తెలిపిందని వివరించారు. అక్కడున్న మరో స్త్రీని 'మీకు ఏమైంది?' అని అడగ్గా.. ఆమెకు జరిగింది గుర్తుకు వచ్చి వణికిపోవడం మొదలుపెట్టి తరువాత మూర్ఛపోయింది' అని వివరించారు. మణిపూర్‌లో భారత్‌ను హత్య చేశారని, దేశం ప్రాణం తీశారని ఆగ్రహించారు.

దేశం మొత్తం కిరోసిన్ జల్లుతున్నారు

'భారత సైన్యం ఒక్కరోజులో మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించగలదు. కానీ ప్రభుత్వం వారిని మోహరింపచేయటం లేదు. ఎందుకంటే ప్రభుత్వం మణిపూర్‌లో దేశాన్ని హత్య చేయాలనుకుంటుంది. ప్రధాని మోడీ ఇద్దరి మాటలు మాత్రమే వింటున్నారు. రావణాసురుడు కేవలం మేఘనాథుడు, కుంభకర్ణుడి మాటలే వింటారు. అదే మాదిరి మోడీ కేవలం అదానీ, అమిత్ షా మాటలే వింటారు' అని పేర్కొన్నారు. 'మీరు దేశం మొత్తం కిరోసిన్ పోస్తున్నారు. మణిపూర్‌లో అలా చేసి నిప్పులు రేపారు. హర్యానాలో కూడా అదే చేస్తున్నారు' అని రాహుల్ ధ్వజమెత్తారు. రాహుల్ ప్రసంగం సాగినంత సేపు అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం, పరస్పర విమర్శల దాడి కొనసాగింది. ప్రతిపక్షాలు 'ఇండియా' అని నినాదాలు చేయగా, అధికార పక్ష సభ్యులు 'మోడీ.. మోడీ' అంటూ.. నినాదాలతో హోరెత్తించారు. సభలో గందరగోళం ఏర్పడింది.

స్పీకరుకు ధన్యవాదాలు

అవిశ్వాస తీర్మానంపై రాహుల్ ప్రసంగాన్ని ప్రారంభిస్తూ 'స్పీకర్ సార్, లోక్‌సభలో నన్ను పునర్నియమించినందుకు ధన్యవాదాలు. గతంలో నేను మాట్లాడినప్పుడు, నేను అదానీ మీద, మీ సీనియర్ నేతల మీద ఎక్కువ దృష్టి పెట్టాను. అందువల్ల నేను బహుశా మిమ్మల్ని బాధించి ఉంటాను. ఈరోజు నేను అదానీ గురించి మాట్లాడను' అని చెప్పారు.

క్షమాపణ చెప్పాలి : కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

భారత దేశ ఆత్మను ప్రభుత్వం హత్య చేసిందని, మణిపూర్‌లో భారత మాత హత్యకు గురైందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయనే ఈశాన్య రాష్ట్రాలను అవమానిస్తున్నారని విమర్శించారు.

అవినీతికి ప్రతిరూపం ఇండియా కూటమి : కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ

అవినీతి, వారసత్వ రాజకీయాలు దేశాన్ని విడిచిపెట్టిపోవాలని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ అన్నారు. 'మీది ఇండియా కాదు, అవినీతికి ప్రతిరూపం' అని ప్రతిపక్ష కూటమి పేరును ఉద్దేశించి ఆరోపించారు. మణిపూర్ విడిపోలేదన్నారు. మణిపూర్ దేశంలో అంతర్భాగమన్నారు. దేశంలో ఎంతో మందిని హత్య చేసిన చరిత్రగల కాంగ్రెస్ దేశాన్ని హత్య చేసినట్లు చెప్పడంలో అర్థం లేదన్నారు. దేశం పట్ల తమకు చిత్తశుద్ధి ఉందని, కాంగ్రెస్ పార్టీకి అటువంటి చిత్తశుద్ధి లేదని అన్నారు. మణిపూర్‌ను ఎవరూ విభజించలేరని, ముక్కలు చేయలేరని పేర్కొన్నారు.

వివాదంలో రాహుల్ గాంధీ

రాహుల్ గాంధీ మరో వివాదంలో చిక్కుకున్నారు. లోక్‌సభ నుంచి వెళ్లిపోతూ ఆయన మహిళా ఎంపిల వైపు చూస్తూ ఫ్లయింగ్ కిస్ ఇచ్చారని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఆరోపించారు. మహిళలంటే ఇష్టపడనివారు మాత్రమే ఇటువంటి పనులు చేయగలరని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు మహిళా మంత్రులు, ఎంపిలు ఆయనపై లోక్‌సభ స్పీకరుకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఆరోపణల్లో ఎంత వాస్తవముందో అధికారులు సిసిటివి పుటేజ్‌ను పరిశీలించారు. దీనిపై స్పందించిన కాంగ్రెస్, రాహుల్ గాంధీ తాను సభ నుంచి వెళ్తున్నట్లు అందరికీ చెప్పడానికి సైగ చేశానని, అంతేతప్ప ఆయన ఏ ఒక్కరినీ ఉద్దేశించి ఫ్లయింగ్ కిస్ ఇవ్వలేదని తెలిపింది. రాహుల్ ఫ్లయింగ్ కిస్ ఇచ్చినట్లు తాను చూడలేదని బిజెపి మహిళా ఎంపి హేమమాలిని తెలిపారు.

రెండు గంటలపాటు అమిత్‌షా ప్రసంగం

మణిపూర్‌లో శాంతి స్థాపన కోసం లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే ప్రధాని మోడీ సమక్షంలో తీర్మానం ప్రవేశపెట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. వెంటనే రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జోక్యం చేసుకుని ప్రధాని మోడీ గురువారం సభలో మాట్లాడుతారని అన్నారు. అప్పుడే తీర్మానం పెట్టాలని ప్రతిపక్షాలు కోరాయి. అయితే స్పీకర్ ఓం బిర్లా తీర్మానం పెట్టడంపై సమ్మతించే వారు చేతులెత్తండని పేర్కొన్నారు. దీంతో అధికార సభ్యులంతా చేతులెత్తి తీర్మానానికి మద్దతు తెలిపారు. లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. ప్రధాని మోడీ సభకు రావాలని, సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతో సభను స్పీకర్ ఓం బిర్లా మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగింది. రాహుల్ గాంధీ, ఎ రేవంత్ రెడ్డి (కాంగ్రెస్), ఫరూక్ అబ్దుల్లా (నేషనల్ కాన్ఫరెన్స్), కనిమొళి (డిఎంకె), ఇటి మహ్మద్ బషీర్ (ఐయుఎంఎల్), మిథున్ రెడ్డి (వైసిపి), నామా నాగేశ్వరరావు (బిఆర్ఎస్), కె సుబ్బరాయన్ (సిపిఐ), రాజీవ్ రంజన్ సింగ్ (జెడియు), కకోలి ఘోష్ (టిఎంసి), హర్‌సిమ్రత్ కౌర్ (ఎస్ఎడి), కేంద్ర మంత్రులు అమిత్ షా, స్మృతి ఇరానీ, రామ్ క్రిపాల్ యాదవ్, హీనా గావిట్ (బిజెపి), అనుప్రియ పటేల్ (అప్నాదల్) తదితరులు మాట్లాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా 2:03 గంటలపాటు మాట్లాడారు.

జమ్ముకాశ్మీర్‌లో ఆర్టికల్ 370 కొనసాగించండి

- అధికరణ రద్దుపై సుప్రీం ముందు పిటిషనర్ల వాదనలు



న్యూఢిల్లీ : 370వ అధికరణ కొనసాగాలని జమ్ము కాశ్మీర్ రాజ్యాంగ నిర్ణయాక అసెంబ్లీ కోరుకుందని పిటిషనర్లలో ఒకరు బుధవారం సుప్రీం కోర్టుకు తెలియజేశారు. పిటిషనర్ ముజఫర్ ఇక్బాల్ ఖాన్ తరపున వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది గోపాల్ సుబ్రమణియన్ మాట్లాడుతూ, 370వ అధికరణ కొనసాగాలని, అది మనుగడలో వుండాలని జమ్ము కాశ్మీర్ రాజ్యాంగంలోని సెక్షన్ 5 పేర్కొంటోందని చెప్పారు. రాజ్యాంగ నిబంధనల కింద రాష్ట్రానికి చట్టాలు చేయగలిగే అధికారం కలిగిన పార్లమెంట్‌కు సంబంధించినవి మినహా మిగిలిన అన్ని అంశాలకు రాష్ట్ర కార్యనిర్వాహక వర్గం, శాసన అధికారాల పరిధి విస్తరించిందని ఈ సెక్షన్ పేర్కొంటోంది. "వారు ఆర్టికల్ 370 కొనసాగాలనుకున్నారు. రెండు రాజ్యాంగాల మధ్య కమ్యూనికేషన్‌గా ఇది వుండాలనుకున్నారు" అని సుబ్రమణియం తెలిపారు.

జమ్ము కాశ్మీర్ ప్రత్యేక హోదాను రద్దు చేస్తూ, రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజిస్తూ 2019లో కేంద్రం తీసుకున్న నిర్ణయాలను సవాలు చేస్తున్న 20కి పైగా పిటిషన్ల విచారణను ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం చేపట్టింది. సుబ్రమణియం మాట్లాడుతూ భారత్‌లో జమ్ము కాశ్మీర్ విలీనం సమయంలో, జమ్ము కాశ్మీర్ నిర్ణయాక అసెంబ్లీని ఏర్పాటు చేసేందుకు కేంద్రం అంగీకరించిందన్నారు. రాష్ట్రానికి రాజ్యాంగాన్ని రూపొందించేందుకు ఈ అసెంబ్లీ సాయపడింది. 1957లో ఆ అసెంబ్లీని రద్దు చేశారు. రాజ్యాంగంలోని తాత్కాలిక నిబంధనల కింద 370వ అధికరణను వర్గీకరించారు. శాసనసభ అధికారాలను గవర్నర్ స్వీకరించలేరని, అలాగే ఆరు మాసాల్లో ఎన్నికలు నిర్వహించే బాధ్యత వుందని పేర్కొంటున్న జమ్ము కాశ్మీర్ రాజ్యాంగంలోని 92వ సెక్షన్‌ను కూడా ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రజా ప్రతినిధులతో కూడిన ప్రభుత్వమనేది జమ్ము కాశ్మీర్ రాజ్యాంగంలోని 92వ సెక్షన్ రూపకల్పనలో భాగమని సుబ్రమణియం కోర్టుకు తెలిపారు. జమ్ము కాశ్మీర్ రాజ్యాంగ నిర్ణయాక అసెంబ్లీ ఈ సానుకూల చర్యలు తీసుకున్నప్పుడు, ఆ చర్యలను మనం ఆమోదించినప్పుడు, మనం ఏకపక్షంగా ఈ ఏర్పాటును లేదా అమరికను రద్దు చేయగలమా? అని ఆయన ప్రశ్నించారు. మరే ఇతర అసెంబ్లీ మాదిరిగానే జమ్ము కాశ్మీర్ రాజ్యాంగ నిర్ణయాక అసెంబ్లీ స్వభావం కూడా స్వచ్ఛమైనదని అన్నారు. మనం అమలు చేసిన సమానత్వం ఇదేనని అన్నారు. ఇదీ భారత్ పాటించిన రాజనీతిజ్ఞత స్థాయి. రాజ్యాంగ నిర్ణయాక అసెంబ్లీ ఏం కోరుకుందో మేం దానిని ఆమోదించామని చెప్పారు.

జమ్ము కాశ్మీర్ బార్ అసోసియేషన్ తరపున వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది జాఫర్ షా మాట్లాడుతూ, 370 అధికరణను అర్థం చేసుకోవడంలో కొన్ని వైఖరులు వున్నాయన్నారు. ఒక వైఖరి ప్రకారం, భారత ప్రభుత్వం ఒక అధికారమైతే, కాశ్మీర్ మహారాజాది రెండో అధికారమని చెప్పారు.

ఉమర్ ఖలీద్ బెయిల్ పిటిషన్ విచారణలో నన్ను మినహాయించండి

సుప్రీం న్యాయమూర్తి పి.కె.మిశ్రా

న్యూఢిల్లీ : ఉమర్ ఖలీద్ బెయిల్ పిటిషన్‌పై విచారణ నుంచి తనను మినహాయించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.కె.మిశ్రా కోరారు. 2020 ఢిల్లీ అల్లర్లలో ప్రమేయం వుందన్న ఆరోపణలపై ఖలీద్‌ను అరెస్టు చేశారు. ఈ కేసు విచారణ నుండి మిశ్రా తనకు తాను వైదొలగడంతో ఈ విచారణను జస్టిస్ ఎ.ఎస్.బొపన్న నేతృత్వంలోని బెంచ్ వాయిదా వేసింది. మరో బెంచ్‌కు ఈ కేసును బదిలీ చేయనున్నట్లు బొపన్న తెలిపారు. ఈ నెల 17న మరో బెంచ్ ముందుకు ఈ కేసు విచారణ రానుంది. ఈ విచారణకు జస్టిస్ మిశ్రా హాజరు కాకపోవడానికి కారణమేంటన్నదీ వెంటనే తెలియరాలేదు. ఇప్పటికి 1050 రోజుల నుండి ఖలీద్ జైల్లో వుంటున్నారు. యుఎపిఎ కింద ఆయనపై అభియోగాలు నమోదు చేశారు. గతేడాది మార్చిలో ఢిల్లీలోని ట్రయల్ కోర్టు ఆయన బెయిల్ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఆ తర్వాత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా, అక్కడ ట్రయల్ కోర్టు ఆదేశాలనే సమర్ధించారు. దాంతో ఈ ఏడాది మేలో ఖలీద్ సుప్రీంను ఆశ్రయించారు. మే 18న మొదటిసారిగా కేసు విచారణకు రాగా, రెండుసార్లు వాయిదా పడింది. మే 19న జస్టిస్ మిశ్రా సుప్రీం న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సామాజిక కార్యకర్త తీస్తా సెత్వలాద్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరు చేయడంపై జస్టిస్ ఎ.ఎస్.ఓకాతో విభేదించి మిశ్రా అప్పట్లో వార్తల్లో నిలిచారు.

ఎస్ఎన్ఎ ఖాతాలపై ఆంక్షలు

- రాష్ట్రాలకు కేంద్ర వ్యయ విభాగం ఆదేశాలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

తానిచ్చే నిధులపై కేంద్రం సరికొత్తగా మరో ఆంక్ష విధించింది. ఇచ్చే నిధులను సింగిల్ నోడల్ ఏజెన్సీ ఖాతాలో నిల్వ చేయాల్సి ఉంటుందని గతంలోనే చెప్పిన కేంద్రం ఇప్పుడు దాని కోసం రాష్ట్ర బడ్జెట్‌లో తన వాటా నిధులకు సంబంధించి 'టాప్ అప్' పద్దును ఏర్పాటుచేయాలని నిర్దేశించింది. ఈ మేరకు సవివరంగా ఒక సర్క్యులర్‌ను కూడా అన్ని రాష్ట్రాలకూ పంపింది. ఇందుకోసం తాము కూడా పిఎఫ్ఎంఎస్ (పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్)లో ఒక సౌకర్యాన్ని కల్పించినట్లు కేంద్రం పేర్కొంది. గతంలో కేంద్రం నుంచి వచ్చిన నిధులను ఆయా శాఖలు నేరుగా ఖర్చు చేసుకునే వెసులుబాటు ఉండేది. ఆ తరువాత సింగిల్ నోడల్ ఏజెన్సీ ఖాతాను తెరపైకి తీసుకొచ్చిన కేంద్రం, ఒక్కో పథకానికి సంబంధించిన నిధికి ఒక్కో ఖాతాను తెరవాలని స్పష్టం చేసింది. దీనిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఎస్ఎన్ఎ ఖాతాలపై రాష్ట్రాలతో చర్చించడం, తెరవని ఖాతాలపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతోంది. ఇది చాలదన్నట్లుగా తాజాగా టాప్ అప్ పద్దుపైనా ఒత్తిడి తీసుకొస్తోంది. కేంద్ర నిధులకు సంబంధించి బడ్జెట్‌లోనే ప్రత్యేకంగా టాప్ అప్ పద్దును ఏర్పాటుచేయడం, ఆ తరువాత ఆ పద్దు నుంచి నేరుగా ఎస్ఎన్ఎ ఖాతాకు నిధులు మళ్లించడం చేయాలని స్పష్టం చేసింది. ఈ ఖాతాను పిఎఫ్ఎంఎస్‌కు అనుసంధానం చేయడం ద్వారా ఆ నిధులపై పూర్తి అధికారాలను కేంద్రమే కలిగి ఉన్నట్లు అవుతుందని రాష్ట్ర అధికారులు అభిప్రాయపడుతున్నారు.

మాస్కో వైపు వస్తున్న రెండు డ్రోన్‌ల కూల్చివేత

మాస్కో : రష్యా రాజధాని మాస్కో నగరం దిశగా వెళుతున్న రెండు యుద్ధ డ్రోన్‌లను రష్యా బలగాలు కూల్చివేశాయని మాస్కో మేయర్ బుధవారం తెలిపారు. నగరంలోకి రావడానికి రెండు యుద్ధ డ్రోన్‌లు ప్రయత్నం చేశాయి. వెంటనే వాటిని కూల్చివేసామని మేయర్ సెర్గి సోబియానిన్ చెప్పారు. దాడికి పాల్పడాలనుకున్న వారి పేర్లను వెల్లడించలేదు. నగరం దక్షిణ, పశ్చిమ ప్రాంతాల్లో డ్రోన్‌లను కూల్చివేశారు. ఈ డ్రోన్‌ల శిధిలాలు పడడం వల్ల బాధితులెవరైనా వున్నారా అనే సమాచారం ఇప్పటికైతే లేదని మేయర్ చెప్పారు. వారం రోజుల వ్యవధిలో మాస్కోపై ఇది మూడో దాడి. ఈ నెల 6, 7 తేదీల్లో వరుసగా ఉక్రెయిన్ డ్రోన్‌లను కూల్చివేసినట్లు రష్యా అధికారులు తెలిపారు. ఉక్రెయిన్‌తో యుద్ధం జరుగుతున్నా నేరుగా మాస్కోను లక్ష్యంగా చేసుకున్న సందర్భాలు చాలా అరుదుగా వున్నాయి. మాస్కోకు వాయవ్యంగా 200కిలోమీటర్ల పరిధిలో ఇప్పటివరకు ఏడు డ్రోన్‌లను కూల్చివేసినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

మీకోసం

కాకరకాయలను ఉడకబెట్టిన నీటిని తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

జీవన సౌరభం

విజయగాథల్లో సూక్తులు మాత్రమే ఉంటాయి. అపజయ గాథల్లో విజయానికి అనేక ఆలోచనలు ఉంటాయి.

కుందేలు సాయం

ఒక అడవిలో ఏనుగు ఆహారం కోసం వెళ్లింది. ఇంతలో ఒక కుందేలు ఏనుగుతో 'ఏనుగు మామా! త్వరగా పరిగెత్తు. నిన్ను నీవు కాపాడుకో! వెనుక నుండి ప్రమాదం వస్తున్నది' అని అంది. కుందేలు మాటలకు భయపడిపోయిన ఏనుగు పరిగెత్తుతూ పరిగెత్తుతూ.. అనుకోకుండా వేటగాళ్లు తవ్విన గోతిలో పడిపోయింది. ఇది ఒక నక్క గమనించింది .

వెంటనే అది సింహం వద్దకు వెళ్లి కుందేలుపై ఫిర్యాదు చేసింది. సింహం వెంటనే కుందేలును పిలిపించింది. సింహం వద్దకు వచ్చిన కుందేలుతో 'నీవు ఏనుగును భయపెట్టి ఆ గోతిలో పడేలా, వేటగాళ్లకు దొరికేలా చేశావని నక్క నీపై ఆరోపణ చేస్తున్నది. దీనికి నీ సమాధానం ఏమిటి?' అని అడిగింది. అప్పుడు కుందేలు 'మృగరాజా, నేను ఏనుగును భయపెట్టలేదు. పొరుగు అడవికి చెందిన సింహం ఈ అడవికి రావడం చూసిన నేను అది ఏనుగుపై దాడి చేస్తుందని దానిని హెచ్చరించాను. ఆ ఏనుగు పొరపాటున వేటగాళ్లు తవ్విన గోతిలో పడింది. ఆ సింహానికి భయపడి నేను కూడా అక్కడే ఆ చెట్ల గుబురులో దాక్కున్నాను. ఈ లోపు అటుగా మీరు రావడం చూసిన ఆ సింహం అక్కడి నుండి పారిపోయింది. ఇదంతా మీరు గమనించకుండా వెళ్లిపోయారు. ఆ తర్వాత నేను వెంటనే ఆ ఏనుగు బంధువులకు ఆపదలో ఉన్న ఏనుగు గురించి చెప్పాను. అవి వెంటనే వచ్చి ఆ ఏనుగును గోతి నుండి బయటకు లాగి కాపాడాయి. ఈ సంగతంతా తెలియని నక్క తొందరపాటుతో మీ దగ్గర నాపై ఫిర్యాదు చేసింది' అని చెప్పింది.

అప్పుడు సింహం ఆ ఏనుగును పిలిచి కుందేలు చెప్పిన సంగతి గురించి అడిగింది. 'కుందేలు నాకు అపాయం కలిగించలేదు. ఆపదలో ఉన్న నన్ను రక్షించింది. వేటగాళ్ల బారి నుంచి కాపాడిన కుందేలు సాయం నేను ఎప్పటికీ మర్చిపోలేను' అని ఏనుగు చెప్పింది. ఇదంతా విన్న సింహం, నక్కను మందలించి కుందేలును సత్కరించింది. అన్ని జంతువులు కుందేలుకు అభినందనలు తెలిపాయి. నిజం తెలుసుకోకుండా తొందరపడి ఇతరులను అపార్థం చేసుకోరాదని నక్కకు కూడా బుద్ధి వచ్చింది.

- సంగనభట్ల చిన్న రామకిష్టయ్య, ధర్మపురి
99085 54535



దారి చూపండి

పిల్లలూ, ఇక్కడ ఉన్న పిల్లి, తన ఆహారం దగ్గరకు చేరుకునేలా దారి చూపండి.

నేను గీసిన బొమ్మ

టి.ముని భరత్,
3వ తరగతి,
దిగువ సాంబయ్య పాలెం ప్రాథమిక పాఠశాల,
తిరుపతి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆమె ఆర్థిక స్వావలంబన కోసం ...

ఎంబివికె ఆధ్వర్యంలో ఇప్పటివరకు 8 బ్యాచ్‌లలో మహిళలు శిక్షణ పొందారు. సాధారణ మహిళలుగా వచ్చిన వారు కోర్సు పూర్తయిన తర్వాత వారిలో సృజనాత్మకత పెంపొందించుకుని సొంతంగా ఎదగగలమనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాల్లో తమ వంతు బాధ్యతను పోషిస్తామనీ, శిక్షణా కార్యక్రమం తమ జీవితాలకు ఓ దారి చూపించిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల 100 రోజులుగా నిర్వహించిన 8వ బ్యాచ్ కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. ఆ రోజే మిషన్ ఎంబ్రాయిడరీ శిక్షణా కార్యక్రమం కూడా ప్రారంభించింది. ఈ సందర్భంగా జీవన అక్కడ శిక్షణ తీసుకున్న మహిళలు, నిర్వాహకులతో ముచ్చటించింది.

రెక్కాడితే కాని, డొక్కాడని కుటుంబాలు వారివి. హమాలీ, రోజుకూలీ, తాపీ పనుల్లో భర్తలు రెక్కలు ముక్కలు చేసుకున్నా చాలీచాలని ఆదాయంతో కుటుంబాన్ని సాకలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే వారు కొందరు.. ఒంటరి తల్లిగా పిల్లల ఆలనాపాలన మోస్తున్న మహిళలు ఇంకొందరు... అరకొర చదువుతో ఉపాధికి దూరంగా ఉన్న ఆ మహిళలకు ఆసరాగా నిలబడి, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) కృషి చేస్తోంది. మహిళలు స్వయం ఉపాధి సాధించటానికి అవసరమైన బ్యూటీషియన్ కుట్టు, ఎంబ్రాయిడరీ, పెయింటింగ్ వంటి శిక్షణలను రెండేళ్లుగా కేవలం రిజిస్ట్రేషన్ ఫీజుతో అందిస్తోంది. నగరవ్యాప్తంగా ఆర్థిక ఇబ్బందులతో పెద్దగా చదువుకోని, ఒంటరి మహిళలు, గృహిణులు, విద్యార్థినులు, యువతులు ఆయా కోర్సుల్లో శిక్షణ తీసుకుని ఉపాధిమార్గంలోకి అడుగులు వేస్తున్నారు.

అప్పుడు శిక్షణ.. ఇప్పుడు బోధన

ఎంబివికెలో శిక్షణ ఇస్తున్నారని తెలిసి మా నాన్న ఇక్కడికి తీసుకొచ్చారు. మొదట్లో భయపడుతూ వచ్చా. నాకు టైలరింగ్ పెద్దగా రాదు. ఇక్కడకు వచ్చాక మెళకువలు నేర్చుకున్నా. స్వల్ప కాలంలోనే నిపుణత సాధించాను. సాధారణ మోడళ్ల నుంచి నేటి ఆధునిక మోడల్స్ వరకు ఏదైనా అవలీలగా కుట్టే స్థాయికి చేరుకున్నాను. నా నైపుణ్యం చూసిన సంస్థ నిర్వాహకులు ఉపాధిమార్గంగా ట్రైనర్‌గా అవకాశం ఇచ్చారు. ఇప్పటివరకు నాలుగు బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చాను. వందల మందికి నేర్పించాను. నగర చుట్టుపక్కల నుండి గృహిణులు, యువతులు వస్తున్నారు. ప్రిన్స్ కట్ బ్లౌజ్, బోట్‌నిక్స్ లెహంగాలు, లాంగ్ ఫ్రాక్ మోడళ్లు, జంట్స్ కుర్తా, కోటు వంటివి కూడా కుట్టడం నేర్పించాను. చిన్నపిల్లలకు లంగా, జాకెట్టు, కాటన్ ఫ్రాక్స్, ఆటో కలర్ నెక్స్, యూనిఫాం దుస్తులు, హ్యాండ్స్ మోడళ్లు వంటివి బాగా నేర్చుకున్నారు. శిక్షణ ఇవ్వటానికి నాకు అవకాశం కల్పించిన ఎంబివికె యాజమాన్య కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు' అంటూ సంస్థ కల్పించిన అవకాశం గురించి సంతోషంగా చెబుతున్నారు టీచర్ గాయత్రి.

పేద కుటుంబం నుంచి వచ్చాను

మాది చాలా పేద కుటుంబం. అమ్మ సంపాదనే మాకు ఆధారం. ఆమెకు భారం కాకూడనే ఉద్దేశంతో ఎంబివికె శిక్షణలో చేరాను. చాలా చక్కటి శిక్షణ ఇచ్చారు. ఫుల్ బ్లౌజ్, కుచ్చు

బ్లౌజ్, బుట్ట హ్యాండ్స్, వింగ్స్ బ్లౌజ్, షార్ట్ హ్యాండ్స్, ఎరోప్లెయిన్ వింగ్స్, ఫుల్ లంగా విత్ డాట్స్, ఎల్‌బ్లో, హ్యాండ్స్, లాంగ్ ఫ్రాక్, అంబరిల్లా ఫ్రాక్, ప్యారట్ హ్యాండ్స్, బాహుబలి హ్యాండ్స్ తదితర లేటెస్ట్ మోడళ్లకు కూడా నేర్చుకున్నారు. రోటరీ వారు మోటార్ కుట్టు మిషన్ కూడా ఇస్తుండటంతో నేను కూడా సంపాదించగలననే నమ్మకం కల్గింది.

- ఒంగోలు ప్రిన్సి, పెజ్జోనిపేట, విజయవాడ

ఆర్థికంగా బలోపేతానికి దోహదం

నేటి రోజుల్లో దుస్తులు కుట్టించుకోవటం సామాన్యులకు చాలా ఖరీదైంది. ఇక్కడికి రాకముందు నాకు టైలరింగ్ పెద్దగా రాదు. శిక్షణలో దాదాపుగా అన్ని అంశాలు నేర్పించారు. ఇప్పుడు నేను అన్ని మోడళ్ల దుస్తులు కుట్టగలను. న్యూ మోడల్ డ్రెస్‌లు కుట్టే విధానాన్ని సైతం నేర్పించారు. చాలా చక్కగా శిక్షణ ఇచ్చారు. కుట్టుమిషన్‌తో పాటుగా ఎంబ్రాయిడరీ, మిషన్ ఎంబ్రాయిడరీ, పెయింటింగ్ వంటివి నేర్పిస్తుండటం మహిళలకు ఎంతో ఉపయోగకరం.

- కె.ఇందిర, రాణీ గారి తోట, కృష్ణలంక

నర్సింగ్ చేసి మిషను నేర్చుకున్నాను

నేను నర్సింగ్ కోర్సు పూర్తి చేశాను. కుట్టుశిక్షణపై నాకు ఉన్న ఆసక్తితో ఎంబివికె ద్వారా ఇస్తున్న శిక్షణలో చేరాను. ఈ 100 రోజుల శిక్షణలో ఎలాంటి మోడల్ డ్రెస్సులైనా కుట్టగలననే నమ్మకం వచ్చింది. ప్రస్తుతం మార్కెట్లోకి వచ్చిన పెప్లమ్ టాప్స్, కొత్త మోడళ్లయిన శరార గెరార, బెల్ హ్యాండ్స్, లాంగ్ ఫ్రాక్స్, ప్రిన్స్ కట్ బ్లౌజ్ వంటివి చాలా వేగంగా కుట్టగలను. ఇలాంటి దుస్తులు బయట కుట్టించుకోవాలంటే రూ.500 నుంచి రూ.1500 ధరల్లో ఉంటాయి. నా దుస్తులను నేనే తయారుచేసుకుని ధరిస్తున్నా. ఆదాయం మార్గంగా ఈ నైపుణ్యం ఉపయోగపడుతుంది.

- పసుపులేటి సాయిదుర్గ, కృష్ణలంక

మహిళల స్వయం ఉపాధికి ప్రాధాన్యం

- పిన్నమనేని విజయ, శిక్షణా కేంద్రం బాధ్యులు, ఎంబివికె మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు

గత రెండేళ్లుగా మహిళలకు స్వయం ఉపాధి నిమిత్తం పలు కోర్సుల్లో శిక్షణా తరగతులు ఇస్తున్నాం. నామమాత్రపు రిజిస్ట్రేషన్ ఫీజుతో ఉచితంగా శిక్షణ ఇస్తున్నాం. ఏడాది పొడవునా ఈ కార్యక్రమం నిర్వహించేలా కృషిచేస్తున్నాం. ఇప్పటివరకు 8 బ్యాచ్‌లలో శిక్షణ ఇచ్చాం. బ్యూటీషియన్, కుట్టుశిక్షణ; ఎంబ్రాయిటరీ, పెయింటింగ్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నాం. శిక్షణ తీసుకున్న మహిళలు స్వయం ఉపాధి పొందుతామనే ధీమాను వ్యక్తం చేస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది.

- యడవల్లి శ్రీనివాసరావు

నక్షత్రానికి మహేశ్‌బాబు పేరు



మహేష్‌బాబు పుట్టినరోజును పురస్కరించుకుని అభిమానులు ఆయనకు ఎప్పటికీ గుర్తుండిపోయే బహుమతి ఇచ్చారు. ఒక నక్షత్రానికి ఆయన పేరును రిజిస్టర్ చేయించారు. ఈ విషయాన్ని స్టార్ రిజిస్ట్రేషన్ సంస్థ అధికారికంగా తెలిపింది. ఈ మేరకు ఆర్ఎ : 12హెచ్33ఎం29ఎస్ నక్షత్రానికి మహేష్‌బాబు పేరు పెట్టారు. గెలాక్సీలో అత్యంత ప్రేమగా ఇష్టపడే నక్షత్రం ఇదేనంటూ వారు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి స్కాట్‌లాండ్ టూర్‌కు వెళ్లారు. బుధవారం ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. మహేష్‌కి పుట్టిన్రోజు శుభాకాంక్షలు చెబుతూ, చిరంజీవి, ఎన్టీఆర్, హరీశ్ శంకర్, తమన్, విజయ్ దేవరకొండ తదితరులు పోస్టులు పెట్టారు.

ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా 'భోళా శంకర్'



మాస్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా, అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని చాలా హృద్యంగా 'భోళా శంకర్'లో తెలియజేశామని సినీ నిర్మాత అనిల్ సుంకర అన్నారు. మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో తమన్నా, కీర్తి సురేష్, సుశాంత్ కీలక పాత్రలు పోషించారు. అనిల్ తండ్రి రామబ్రహ్మం సుంకర నిర్మాత. ఈ నెల 11న విడుదల కానున్న నేపథ్యంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. "కన్నడ చిత్రం వేదాళం కు రీ మేక్‌గా 'భోళాశంకర్' సినిమా తీశాం. కన్నడలో ఓ స్టార్ హీరోతో సినిమా చేద్దామని సన్నాహాలు చేస్తుండగా, ఈలోగా చిరంజీవి డేట్స్ ఇవ్వడంతో ఆ ప్రాజెక్టు పోస్ట్‌పోన్ చేసి భోళా శంకర్ చేశాం. రెండేళ్ళ క్రితమే ఈ సబ్జెక్ట్ చిరంజీవికి చెప్పాం. ఆయనకు చాలా బాగా నచ్చింది. వర్కింగ్ డేస్ తక్కువే కానీ, కోవిడ్ కారణంగా చాలా కాలం పట్టింది. కీర్తిని తప్పితే మరొకరిని ఆ పాత్రలో ఊహించలేం. మ్యూజిక్ మహతి సాగర్ చాలా చక్కగా ఇచ్చారు." అని వివరించారు.

నీలాంబరి పాత్ర నా జీవితానికి మలుపు : రమ్యకృష్ణ

రజినీకాంత్ నటించిన నరసింహ సినిమాలోని నీలాంబరి పాత్ర తన సినీ జీవితంలో కీలకమలుపు తిప్పిందని సినీనటి రమ్యకృష్ణ చెప్పారు. రజనీకాంత్, రమ్యకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'జైలర్'. ఈ సినిమా ప్రచారంలో పాల్గొన్న రమ్యకృష్ణ 'నరసింహ' రోజులను గుర్తు చేసుకున్నారు. 1999లో వచ్చిన 'నరసింహ' సినిమా తరువాత ఇప్పుడు మళ్లీ 24 ఏళ్ల తర్వాత 'జైలర్'లో కనిపించనున్నారు. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా గురువారం విడుదల కానుంది. ఈ మూవీ ప్రచారంలో రమ్యకృష్ణ మాట్లాడుతూ 'నరసింహ' సినిమాలో నీలాంబరి పాత్ర తన కెరీర్‌ను మలుపు తిప్పింది. "నరసింహ'లో అవకాశం వచ్చినప్పుడు మొదటి హీరోయిన్‌నా.. రెండో హీరోయిన్‌నా.. ఇలా ఏం ఆలోచించలేదు. రజనీకాంత్ సినిమాలో భాగం కావాలనుకున్నాను. అందుకే వెంటనే ఓకే చెప్పాను. నా జీవితంలో నేను తీసుకున్న అత్యుత్తమ నిర్ణయం ఇదే!" అన్నారు. చిరంజీవి, రజనీకాంత్ గురించి మాట్లాడుతూ కొద్ది మంది మాత్రమే అలాంటి స్టార్‌డమ్‌ను సొంతం చేసుకోగలరని అన్నారు.

'స్కంద' పూర్తి చేశారు..

బోయపాటి శ్రీను, రామ్ కాంబినేషనల్లో తెరకెక్కుతోన్న 'స్కంద' చిత్ర షూటింగ్ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. శ్రీలీల హీరోయిన్‌గా చేస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో శ్రీనివాస చిట్టూరి ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంతోష్ డిటాకే కెమెరామెన్‌గా పని చేస్తున్నారు. ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్ సౌత్, పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం విడుదల కానుంది.

జవాన్లతో సరదాగా కియారా

నటి కియారా అడ్వాణీ వాఘా సరిహద్దులో జవాన్లను కలిశారు. ఆమె నటిస్తోన్న తాజా చిత్రం షూటింగ్ అమృత్‌సర్‌లో జరుగుతోంది. దగ్గర్లోని వాఘా బోర్డర్‌కు వెళ్లిన ఆమె త్రివర్ణ పతాకాన్ని చేతబట్టి జవాన్లతో గడిపారు. జవాన్లతో సరదాగా ముచ్చటించి, ఫొటోలు దిగారు. ఆ ప్రాంతంలో మొక్కను కూడా నాటారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి.

పెద్దకాపు-1 చివరిపాట చిత్రీకరణ

డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో విరాట్ కర్ణ హీరోగా ద్వారకా క్రియేషన్స్ మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మిస్తున్న 'పెద్ద కాపు-1' చిత్రంలోని చివరి పాట చిత్రీకరణ పొల్లాచ్చిలో జరుగుతోంది. ఈ పాటకు రాజు సుందరం కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ పాటతో సినిమా షూటింగ్ పూర్తవుతుంది. అణచివేత, ఘర్షణల నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని చిత్రబృందం ప్రకటించింది. మిక్కీ జె మేయర్ 'చనువుగా చూసిన' పాట పాడారు. ఛోటా కె నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈ చిత్రానికి మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్. ప్రముఖ యాక్షన్ దర్శకుడు పీటర్ హెయిన్స్ యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. మిర్యాల సత్యనారాయణ రెడ్డి సమర్పిస్తున్నారు.

భారత్ × పాక్ సహా

వన్డే ప్రపంచకప్ షెడ్యూల్‌లో మార్పులు

మార్పులు చేసిన మ్యాచ్‌ల వివరాలు వెల్లడి: ఐసిసి

లండన్: ఐసిసి వన్డే ప్రపంచకప్ తాజా షెడ్యూల్‌ను ప్రకటించింది. భారత్ వేదికగా ఈ ఏడాది అక్టోబర్‌నుంచి జరిగే వన్డే వరల్డ్‌కప్ షెడ్యూల్‌లో ఐసిసి ఇప్పటికే ప్రకటించగా.. తాజాగా కొన్ని మ్యాచ్‌ల తేదీల్లో మార్పులు చోటు చేసుకోవడంతో ఐసిసి బుధవారం అధికారికంగా షెడ్యూల్‌ను ప్రకటించింది. అహ్మదాబాద్ వేదికగా అక్టోబర్ 15న జరగాల్సిన భారత్-పాక్ మ్యాచ్ సహా మొత్తం తొమ్మిది మ్యాచ్‌ల తేదీల్లో మార్పులు జరిగాయి. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 15న జరగాల్సిన ఈ మ్యాచ్ జరగాల్సి ఉండగా.. ఒక రోజు ముందుకు (అక్టోబర్ 14) మారింది. కాగా, భారత్ వేదికగా ఐసిసి వన్డే ప్రపంచకప్ అక్టోబర్ 5న ప్రారంభమై.. నవంబర్ 19న ముగుస్తుంది. టోర్నీ ప్రారంభ, ఫైనల్ మ్యాచ్‌లతోపాటు భారత్-పాక్ మ్యాచ్‌లు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరగనున్నాయి. టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇంగ్లండ్.. రన్నరప్ న్యూజిలాండ్‌తో తలపడుతుంది.

మార్పులు జరిగిన మ్యాచ్‌ల వివరాలు..

- అక్టోబర్ 12న హైదరాబాద్‌లో జరగాల్సిన పాకిస్తాన్-శ్రీలంక మ్యాచ్ అక్టోబర్ 10న జరగనుంది.
- అక్టోబర్ 13న లక్నోలో జరగాల్సిన ఆస్ట్రేలియా-సౌతాఫ్రికా మ్యాచ్ అక్టోబర్ 12న జరగనుంది.
- అక్టోబర్ 14న ఢిల్లీ వేదికగా జరగాల్సిన ఆఫ్ఘనిస్తాన్-ఇంగ్లండ్ మ్యాచ్ అక్టోబర్ 15న జరగనుంది.
- అక్టోబర్ 14న చెన్నై వేదికగా న్యూజిలాండ్-బంగ్లాదేశ్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ అక్టోబర్ 13న,
- అక్టోబర్ 15న అహ్మదాబాద్‌లో భారత్-పాక్ జట్ల మధ్య జరిగే మ్యాచ్ అక్టోబర్ 14కు,
- నవంబర్ 11న బెంగళూరు వేదికగా భారత్-నెదర్లాండ్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ నవంబర్ 12న జరగనుంది.
- నవంబర్ 11న ధర్మశాల వేదికగా ఇంగ్లండ్-బంగ్లాదేశ్ మధ్య జరిగే డే అండ్ నైట్ మ్యాచ్ ఉదయం 10.30కు,
- నవంబర్ 12 పూణే వేదికగా ఆస్ట్రేలియా-బంగ్లాదేశ్ మధ్య జరగాల్సిన మ్యాచ్ నవంబర్ 11కు,
- నవంబర్ 12న కోల్‌కతా వేదికగా ఇంగ్లండ్-పాకిస్తాన్ జరిగే మ్యాచ్ నవంబర్ 11న జరగనుంది.

25నుంచి టికెట్ల అమ్మకాలు

ఐసిసి వన్డే ప్రపంచప్ టికెట్ల అమ్మకాలు ఆగస్టు 25నుంచి ప్రారంభమవుతాయని బిసిసిఐ, ఐసిసి బుధవారం ఓ సంయుక్త ప్రకటనలో వెల్లడించాయి. టికెట్లు కావాలనుకునేవారు ఆగస్టు 15నుంచి https://www. cricketworldcup.com/register పేజీలో రిజిస్టర్ చేసుకోవచ్చు. రిజిస్టర్ చేసుకుంటే అందరికంటే ముందే టికెట్లకు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. e-tiket ఆప్షన్ లేదని, అభిమానులు బాక్స్ ఆఫీస్ కౌంటర్ల నుంచి టికెట్లను పొందాల్సి ఉంటుందని ఆ ప్రకటనలో పేర్కొన్నాయి.

విజయంతో ముగించిన హర్మన్‌ప్రీత్ సేన

చివరి లీగ్‌లో పాకిస్తాన్‌పై 4-0తో గెలుపు

ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ 11న సెమీస్‌లో జపాన్‌తో ఢీ

చెన్నై: ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీలో భారతజట్టు చివరి మ్యాచ్‌లోనూ విజయంతో ముగించింది. మేయర్ రాధాకృష్ణ స్టేడియంలో బుధవారం జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో భారత్ 4-0గోల్స్ తేడాతో పాకిస్తాన్‌ను చిత్తుచేసింది. తొలి క్వార్టర్ చివరి సెకన్లలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను హర్మన్‌ప్రీత్ గోల్ చేయడంతో భారత్ 1-0 ఆధిక్యతలో నిలిచింది. ఆ తర్వాత 23వ ని.లో హర్మన్ మరో గోల్ చేయడంతో భారత్ 2-0తో నిలిచింది. దీంతో తొలి రెండు క్వార్టర్లు ముగిసే సరికి భారత్ 2-0 ఆధిక్యతలో నిలిచింది. ఆ తర్వాత 36వ ని.లో గుర్జాజ్ సింగ్, 55వ ని.లో ఆకాశ్‌దీప్ సింగ్ ఒక్కో గోల్ కొట్టారు. దీంతో భారత్ తిరుగులేని 4-0గోల్స్ తేడాతో గెలిచి గ్రూప్ టాపర్‌గా నిలిచింది. నేడు జరిగిన ఇతర పోటీల్లో మలేషియా జట్టు 1-0తో కొరియాను, జపాన్ జట్టు 2-1తో చైనాను ఓడించాయి.

సెమీఫైనల్స్(బుధవారం-11 న)
మలేషియా × కొరియా(రాత్రి. 6.00గం॥లకు)
ఇండియా × జపాన్(రాత్రి 8.30గం॥లకు)
5వ స్థానంకోసం ప్లే-ఆఫ్: పాకిస్తాన్ × చైనా(మ.3.30గం॥లకు)

పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	గె	ఓ	డ్రా	చే.గో.	ఇ.గో.	గో.వ్య.	పా
ఇండియా	5	4	0	1	20	5	15	13
మలేషియా	5	4	1	0	12	8	4	12
కొరియా	5	1	2	2	6	7	-1	5
జపాన్	5	1	2	2	8	10	-2	5
పాకిస్తాన్	5	1	2	2	7	12	-5	5
చైనా	5	0	4	1	6	17	-11	1

పృథ్వీ షా డబుల్ సెంచరీ..



లండన్: టీమిండియా యువ ఓపెనర్ పృథ్వీ షా వరుస వైఫల్యాలకు ఫుల్‌స్టాప్ పెట్టాడు. ఇంగ్లండ్‌లోని దేశవాళీ క్రికెట్‌లో డబుల్ సెంచరీతో కదం తొక్కాడు. బుధవారం సోమర్‌సెట్‌తో జరిగిన మ్యాచ్‌లో 153 బంతుల్లో 244 పరుగులు చేశాడు 81 బంతుల్లో సెంచరీ అందుకున్న పృథ్వీ షా.. ఆ తర్వాతి 48 బంతుల్లోనే ద్విశతకం పూర్తి చేసుకున్నాడు. ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో ఔటైన పృథ్వీ షా మొత్తం 28 ఫోర్లతో పాటు 11 సిక్స్‌లు బాదాడు. దాంతో నార్తాంప్టన్ షైర్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 415 పరుగులు చేయగా.. ఛేదనలో సోమర్‌సెట్ జట్టు 45.1ఓవర్లలో 328పరుగులకు ఆలౌటైంది. దీంతో నార్తాంప్టన్ షైర్ జట్టు 87పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో పృథ్వీ షా ఓలీ రాబిన్సన్ పేరిట ఉన్న అత్యధిక వ్యక్తిగత స్కోర్ 206 పరుగులను పృథ్వీ షా అధిగమించాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68